VOLUME THREE

# THE VOICE OF TRUTH

# సత్యవాణి

## INTERNATIONAL


దేవుడు ఎక్కడ నుండి వచ్చాడు?
పేజీ - 19

బైబిలు ఇట్లు చెప్పుచున్నది.
పేజీ - 26

ఇప్పుడే చేరండి!
పేజీ - 37

రండి ఆరాధించుదము
పేజీ - 60

మలాకీ నుండి పాఠములు
పేజీ - 79



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టు బాక్సు నెం. 80, కాకినాడ-533 001. తూ॥గో॥జిల్లా, ఆం.ప్ర.

# THE VOICE OF TRUTH INTERNATIONAL


## A Word...

Have you ever heard anyone remark, "It's so hard to live the Christian life..."? It is true that God has not promised to shield His children from challenges and temptations. He knows that we develop spiritual muscles only as we face the realities of life and exercise that determination to do right. Admittedly, Christians who were deeply involved in the ways of the world are likely to have difficulty as they form a new life-pattern.

But if we want to see Christianity in its true perspective - if we want to realize just what an easy life it is - we need to look at our peers who are living by the morals, values, and concepts of the world. What hardships do the majority face? Broken homes and broken children, immorality and the resulting diseases, drug and alcohol addiction, compulsive gambling, lying, guilt and too often life ends in premature death, brought on by sin.

God has given the guidance of His word to help us live safely in an alien environment. Compared to a worldly life, the Christian life is easy!


Sister magazines for which THE VOICE OF TRUTH INTERNATIONAL Serves as a feeder :

**The Bible Teacher,** English, New Delhi, India.

**The Word of Truth,** Telugu Kakinada, India.

**The Way of Truth,** Tamil, Bangalore, India.

**The Voice of Truth,** Tami, Erode, India.

**The Bible Truth,** Malayalam, Trivendrum, India.

**The Voice of Truth,** Angami Naga, Nagaland, India.

**The Voice of Truth,** English, Colombo, Srilanka

**The Voice of Truth,** B. Indonesia, Jakarta, Indonesia

**The Evangelist,** English, Singapore for Sarwak.

Copies printed in bulk for the Philippines and Russia.



**STAFF :**

**Editor-in-Chief** : J.C. Choate

**Managing Editor** : Byron Nichols

**Layout Editors** : Betty Burton Choate
Barbara A. Oliver

**Art Consultant** : Steven B. Choate

**Computer Consultant** : Bradley S. Choate

**WRITTERS :**

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roy Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Brayant
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Glenn Colley
Willard Collins
Owen Cosgrove
Sunny David
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Bobby G. Dockery
Earl Edwards
Delmar Elam
Garell L. forehand
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
W. Douglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Connie Lee Krute
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Fariland
Don McWhorter
Jane McWhorter
Hollis miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Francis Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G. F. Raines
John Stacy
Betty Tucker
Ken Tyler
Don L. Walker
Tex Williams
William Woodson



The Voice of Truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation. U.S.A.

వాయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

*Telugu Edition*

**Managing Editor : Joshua Gootam**

**P.O. Box - 80, Kakinada.**

**A.P. - 533 001, India**


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. Our goal is to strive for excellence.

# విషయ సూచిక

**దేవుడు**

క్రైస్తవ్యము యొక్క సిసలైన కేంద్రము — 7
క్రీస్తును గూర్చి నెపోలియన్ అభిప్రాయము — 10
ఆఖరి ప్రవక్తా? — 12
క్రీస్తు యొక్క రెండవ రాకడ — 14

**ఋజువులు**

ఆత్మయొక్క ఆరంభము, తత్వము — 16
దేవుడు ఎక్కడనుండి వచ్చాడు? — 19
మనము శాంతించకుందుము గాక — 20

**దేవుని వాక్యము**

బైబిలు స్టడీ ప్రాముఖ్యమైనది — 21
దేవుని ప్రేమించుటనగా...! — 24
బైబిలు ఇట్లు చెప్పుచున్నది. — 26

**క్రైస్తవ జీవన సిద్ధాంతములు**

దేవుని కృప — 29
మారు మనస్సు మనకెట్లు తెలియును? — 32
నీవు క్రైస్తవునిగా యుండగలవు — 34
ఒక మతాన్ని ఎంచుకొనుట — 36
ఇప్పుడే చేరండి. — 37
ఆత్మల పరీక్ష — 39
ఆరాధనలో వాద్య సంగీతము — 41
అపాయకరమైన కాలములు — 44

**సంఘము**

యేసు ఒక వాగ్దానము చేసెను — 48
మన సహోదరులెవరు? — 50
అన్ని సంఘములు మంచివేనా? — 53
సంఘము యొక్క వైపరీత్యము — 54
దేవుని మహిమాన్విత సంఘము — 57
రండి, ఆరాధించుదము! — 60

**క్రైస్తవ జీవన విధానము**

రక్షించబడితిమి! — 64

కొన్ని విపుల వాస్తవాలు — 65

పాపముతో బంధుత్వము — 69

శోధనను జయించుట — 72

మన బలులు ఎప్పుడు లక్ష్యపెట్టబడును? — 73

ప్రత్యేకతలు అవసరం — 75

**క్రైస్తవకృషి**

మీరు సర్వలోకమునకు వెళ్లుడి — 76

అతి బలహీనమైన లింకు — 77

నేను ఋణస్థుడను — 78

మలాకీ నుండి పాఠములు — 79

**లేఖన ధ్యానము**

బాప్తిస్మమును ఎట్లు గ్రహించుకొనుచున్నావు? — 81

ఏ అధికారము వలన ఈ కార్యములు? — 83

సంకెళ్ళను సమాధిలో పాతిపెట్టుడి — 86

పరిశుద్ధాత్ముని వ్యక్తిత్వము — 88

నీవు ఎంచుకొనవలసి వస్తే... — 93

## Poems & Features

His — 11

New Sounds — 13

How long has it been? — 20

I Have Found — 23

Can God have a son? — 31

Jesus, friend of sinners — 38

Bible Word Power — 46

God of Grace — 49

Who Am I? — 52

Verse Search — 56

Father, Lead me! — 68

Highway of life — 94



# TRUTH IS THE TRUTH

J.C.CHOATE
EDITOR -IN- CHIEF

What is truth? There are those who would ask this question to suggest that there is no such thing as truth, that there is no absolute, that the answer depends on the values of the one who is giving it, and that "Truth" varies from culture to culture and from country to country. *Is it really left up to each individual to decide what the truth is, what is right and what is wrong, what he will accept and what he will reject, what is good for him and what is bad for him?*

Surely if we believe there is a God in heaven, that there is a Creator, that he is all-powerful, knows all, sees all, and loves all, then we would have to conclude that He knows the facts. He knows our needs, and He knows what to tell us so that we may be saved and have the hope of eternal life. He would, therefore, not lie to us, deceive us, or mislead us. He would not have one message for one culture and another message for another culture. He created all of us, and He knows we are all in sin. Because of that, He sent His son, Jesus, to die for the sins of the whole world. Jesus Himself said, "I am the way, the truth, and the life: no man cometh unto the Father, but by me" (John 14:6).

There is one God, one Lord, one Spirit, one faith, one baptism, one church, and one hope (Ephesians 4:4-6). We are also told that there is one way, one door, one gospel, one foundation, one name. One worship, one day of worship, one heaven, and one hell. In all these things and other which could be added, there is ONLY ONE and all these things, and others which could, not TWO or THREE or MORE. Someone can explain truth away, misinterpret it, or reject it, but it remains, in spite of all, ONLY ONE. Fact is fact and truth is truth, and it does not change.

The Lord revealed His will to us through the pages of the Bible. It is inspired of God (2 Timothy 3:16,17) and is therefore from God and is God's word. It should not be added to, subtracted from, or changed, but left as it is (Revelation 22:18,19). God knew man's needs and, in response to those needs, He told man what he must do. With all people having the same disease - the disease of sin - God prescribed the same remedy for all (Mark 16:15,16).


The Lord knows what He wants us to do. He has told all of us to do the same thing, and when we do that, He saves all of us the same way, and adds all of us to His one church (Act 2.38,47). God has spoken (Hebrews 1:1,2). He has spoken the truth (John 8:32). We are then to live by it, preach it, and take it to every creature under heaven.

Christ tells us that God is Spirit and they that worship Him must worship Him in Spirit and in truth (John 4:24). As the Lord's people, we are to direct our worship to God, in all sincerity and humility, and to worship Him as he has directed or commanded. Anything less than that, or more than that, will not be accepted.

The Lord's word, the truth, is said to be the perfect law of liberty (James 1:25). We are exhorted to be doers of the word, not hearers only, deceiving ourselves (James 1:22). Christ says, "Blessed are they that do His commandments, that they may have right to the tree of life, and may enter in through the gates into the city" (Revelation 22:14). His word will never pass away (Matthew 24:35) and in the last day all will be judged by His word (John 12:48).

God does not lie; He cannot lie (Titus 1:2 Hebrews 6:18). He has always spoken the truth and will always speak the truth through His word. The gospel preached by the apostles in the first century is the same gospel that is to be preached today. It saved sinners then, and it saves sinner now. It is just as modern and up-to-date as the times. Why should man change it? Woe be to those who would attempt to do so. We can see in the inspired record what has happened with those of the past who have departed from God's truth. To change truth turns it into a lie, and a lie will damn all who follow it.

The truth, then, is the truth, consisting of facts, true information, and commands directly from the mind of God. Whether we like it or we don't like it, whether we accept it or we reject it, it remains the same. May God help ut to believe the truth, to obey it, to live by it, to preach it, and never to depart from it or to be ashamed of it, so that in the last day we will be judged by the word to be faithful to God, and to be worthy of eternal life. ✝



# MAKING A DIFFERENCE

*Byron Nichols*
*Managing Editor*

Christians are different. Those of us who are in the church and belong to God, who have been purchased by the blood of Christ (Acts 20:28), are different. We are not the same as people who do not have that relationship with God - we are "His own special people" (1 Peter 2:9); we are different. God and His son both expect and intend for us to be different from the world.

Because we are different, we ought also to make a difference. If that is true, it becomes important that we know what kind of difference the Lord expects us to make.

We should make a difference in the quality of the world in which we live by the way that we live. Because of us, there should be more love displayed. I John 4:8 says that "God is Love". As His children, we are to be like Him: thus, we also must exhibit live.

We must be serious about making a difference in the morality of the world. The Bible it the Christian's standard, our guide through life. The standard of morality found in the Bible will make a tremendous difference in our world if it is ever practiced by a very significant part of the world. But for that to ever come about, Christians are going to have to first live by that standard, and then teach others to do the same. The church, as God's special people, can and must show that we are different because of our high standard of honesty and integrity. The world can be influenced by our being known for always being truthful and reliable in all our transactions and activities. We will make a difference for some if we will demonstrate to them that purity of life is not an impossibility, and that it must definitely has its rewards, even in this life.

You and I, as Christians, must set the example the world needs in showing compassion for our fellow man. Jesus taught us and showed us the need for

and the blessings of compassion; now He expects us to do the same for the rest of mankind.

Then there is the matter of hope. Christians are the only people in the whole world who can reveal the one realistic hope for eternity. With that capability comes responsibility - the responsibility to make a difference in the world by proclaiming our hope, Jesus Christ, to the lost. Multitudes all around us are struggling along with hardly any hope in this life, and certainly with on reason for any hope beyond a difference by giving them reason to hope now, but more importantly, reason to hope in the prospect of eternity.


In order for us to really make a difference, we Christians must be people of conviction. We must be people of conviction. We must be willing to study the Bible diligently in order to know and understand what the will of God is. After learning God's will through His Word. We then must commit ourselves to living according to those instructions and principles. Those who are outside the church, even when they disagree with us, should be made to respect us because of the kind of people we are and the fact that we stand for what is good and right, to the best of our knowledge.

As an individual Christian, I can make a difference, not only in the world, but I can do the same in the church. I can encourage my fellow Christians to live more faithfully and zealously for Christ, I can very specifically encourage them by my words of admonition and praise, I can also strengthen their commitment to the Lord by the way that I live. But I have to be consistent in how I live: they don't always let me know when they are watching me.

It is very true that we Christians do not all have the same abilities. We cannot serve the Lord in exactly the same ways. But, if we are going to change the world or the church for the better, we will not succeed in doing it passively. We can and will make a difference only through actively serving the Lord with whatever abilities we have, and not through living the philosophy of "Live, and let live." We certainly cannot force people to change their way of life or their convictions, but that does not mean that we should not be active, even aggressive, and even militant at times. The church can make a difference by actively, aggressively, and militantly promoting what is right and opposing what is wrong. Please remember, though, that all of our words and actions must be motivated by love and compassion, and must be accompanied by the same.

If my life comes to a close without having influenced other, for good, without having improved the world, and without having helped the church to be stronger, then I will not have made a difference. If I have not make a difference, my life will have been lived in vain.

May God help both you and me to truly make a difference.



# వోయిస్ఆఫ్‌ట్రూత్(సత్యవాణి)ఇంటర్నేషనల్

## జాషువా గూటం

**అసోసియేట్ ఎడిటర్**

అనుదినం దైవాన్ని, దైవత్వాన్ని కోల్పోయే లోకంలో మనం జీవిస్తు యున్నావు. దేవుడున్నాడా? వుంటే ఆయన్ను మనం ఎందుకు సేవించాలి? సేవించకపోతే ఏమౌతాది? అనే లోకంలో మనం వున్నాం. అందువలన మనం దేవుణ్ణి ఎందుకు సేవించాలో తెలిసికొనుట అత్యవసరం.

దేవుడు ఆత్మయై యున్నాడు. ఆయన అన్న చోట్లా యున్నాడు. "ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో వున్నాడు."

దేవుడు పరిశుద్ధుడు, పాపము నుండి దూరముగా యున్నవాడు. నిత్యుడు, యదార్థవంతుడు, కృపగలవాడు, ప్రేమమూర్తి అందువలన ఆయన పూజార్హుడు, మనం ఆయనను సేవింపబద్ధులం. ఆయన కీర్తనీయుడు. ఆయన తత్వాన్ని బట్టి ఆయన పూజ్యనీయుడు, గంభీరుడు.

దేవుడు స్వార్థ పరుడైనందువలన మనం ఆయనను ఆరాధించాలని కోరుటలేదు. మనం ఆరాధించకపోతే ఆయన ఘనత యేమీ తక్కువ కాదు. మనం ఆయనను సేవించకపోతే ఆయనకు కలిగే నష్టము యేమీ వుండదు. దేవుడు మహిమాన్వితుడు. ఆయన మహిమ నిత్యం వుండునది.

దేవుడు ప్రేమయై యున్నాడు. మనం ప్రేమకు పాత్రులం కాకపోయినను ఆయన మనలను ప్రేమించు చున్నాడు. అందువలన మనం ఆయన యందు భయభక్తులు కలిగి యుండి ఆయన కట్టడల ననుసరించి నడుచు చుండవలెను. మానవ కోటికి ఇదియే విధి. దేవునికి లోబడకుండా, విధేయత చూపకుండా మనం సంతోషంగా

యుండుట అసంభవం.

దేవుడు మన సృష్టికర్త, అందువలన ఆయనను మనం సేవించాలి. ఆయన తన ఆత్మీయ స్వరూపాన్ని యిచ్చి మనలను చేసారు. ఆయన భౌతిక కాయుడు కాదు. గనుక ఆయనను ఎవనితోను పోల్చరాదు. ఏ రూపమును ఆయనకు ఆపాదించరాదు. "యెహోవాయే దేవుడని తెలిసికొనుడి, ఆయనే మనలను పుట్టించెను. మనము ఆయన వారము, ఆయన మేపెడి గొఱ్ఱెలము". గనుక మనపై ఆయనకు సమస్తాధికారమున్నది. తాను చేయు కుండలపై కుమ్మరికెట్టి అధికారమున్నదో అట్టి దాన్ని ఆయన మనపై కలిగియున్నారు. " మట్టి కుండ పెంకులలో ఒక పెంకై యుండి తన్ను సృజించిన వానితో వాదించుకవానికి శ్రమ" (యెషయా 45:9).

మానవుని పాపస్థితిని బట్టి అతడు దేవుని ఆరాధించాలి. విచక్షణ జ్ఞానం కలిగిన ప్రతివాడు పాపము చేసినవాడే. మనలో పాపం లేదను కొంటే అబద్ధికులమే. మనం పాపముతో పుట్టుటలేదు గాని పాపము చేయు ప్రతివాడు పాపమునకు బానిసయే. పరిశుద్ధుడైన దేవుడొక్కడు మాత్రమే పాపము నుండి మనలను విడిపించగలడు.

ఈ లోకంలో సంతోషంగా యుండాలంటే నిజ దేవుని సేవించాలి. క్రైస్తవ జీవితం ఆనందదాయకం నిజమే ఒక్కోసారి శ్రమలు కలుగవచ్చును. "క్రీస్తు యేసు నందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించువారందరు హింస పొందుదురు." గాని ఆ హింసలు క్షణమాత్రముండునవియే. వాటిని చులకన గానే ఎంచాలి. నిజమైన ఆనందం దేవుని సేవించుటలో లభ్యమౌతాది. భక్తిహీనుల మార్గము అంధకారమయం.

దేవున్ని ఎందుకు సేవించాలి? ఆయన యదార్థవంతుడు గనుక సేవించాలి. ఆయన సర్వలోకమునకు తీర్పు తీర్చు దేవుడు, గనుక న్యాయమునే జరిపించును. భక్తిహీనులకు తగిన కాలమందు శిక్ష తప్పక విధించును (కీర్తన 73: 3-19). ఒకడు ఈ లోకమునంతటినీ సంపాదించుకొని తన ఆత్మను పోగొట్టుకుంటే అతనికి యేమి ప్రయోజనము? మనం యేసు క్రీస్తు మాటలను విని వాటిని గైకొంటే, మరణములో నుండి జీవములోనికి దాటగలము. ✝

# క్రైస్తవ్యము యొక్క సిసలైన కేంద్రము

## (The Heart, Soul and Essence of Christianity)


*David W. Chadwell*

సువార్త వ్యాప్తి చేయడానికి క్రైస్తవులు ఎక్కువ ఆపేక్షిస్తారు. మంచి చెడుగులను ప్రతివారు ఎరిగే యున్నారనుకోవడం సులువే. వారు ప్రాధమిక సంగతులను ఎరిగినవారే యనుకోవడం సులువే. అయితే అట్టి ఊహలు క్రైస్తవ బోధకుని బయటపెడ్తాయి.

దిగువ ప్రశ్నలకు క్రైస్తవుని జవాబు ఊహించినట్టిదే. 1) క్రైస్తవ్యము యొక్క సత్య కేంద్రము యేమిటి? 2) క్రైస్తవ్యము యొక్క మూలము యేది? "యేసుక్రీస్తు దేవుని కుమారుడుగా నుండుటకు మృతులలో నుండి తిరిగి లేచెను" అని ఒకడు జవాబిచ్చును. (అపో.కా. 2:36).

యేసుక్రీస్తే క్రైస్తవ్యమునకు మూలము (I కొరింథీ 3:11). యివి క్రైస్తవ్యమునకు మూల సత్యములు.

ఈ జవాబులనుండి క్రైస్తవులు ప్రమాదకరమైన ముగింపుకు రావచ్చును. పై వాస్తవముల నంగీకరించువాడు వాటి భావమును గూర్చి కూడా ఎరిగినవాడై యుంటాడు. పై వాస్తవములనంగీకరించుట తోడనే యేసును ఎరిగియున్నామని పలువురు ఊహిస్తారు.



ఇవ్విధమైన ఊహలను బట్టి క్రైస్తవులు యితరులను క్రీస్తులోనికి మార్చుటలో మూడు పొరబాట్లు చేయుదురు. 1) వారు యితరులను క్రీస్తులోనికి మార్చుటకు బదులు ఒక మతములోనికి మార్చుటకు ప్రయత్నిస్తారు. 2) క్రొత్తవారికి క్రైస్తవ్యాన్ని గూర్చిగాక సంఘ నిర్మాణ పద్ధతిని గూర్చి బోధిస్తారు. 3) క్రొత్తవ్యక్తి మతం మార్చుకోవాలని చెప్పుటలో

కష్టపడతారు గాని క్రీస్తును గూర్చి వారికి స్వల్పముగా బోధిస్తారు.

క్రైస్తవ్యమంతయును యేసు అను మానవునిపై ఆధారపడియున్నది. ఆయన సామాన్య మానవుడు కాదు. ఆయన పసిబాలునిగా ఈ లోకమందు జన్మించక ముందు ఆయన దేవుడైయుండెను. పరిపూర్ణ దైవత్వము గలిగి తండ్రియైన దేవునితో యుండెను (యోహా 1:1-4, ఫిలిప్పీ 2:1-11). ఈ దేవుడు సమస్తాన్ని సృజించినను ఆయన పరిపూర్ణ మానవునిగ అవతరించెను. ఆయన ఆకలిగొనెను. దప్పిగొనెను, శ్రమనొందెను మరియు మానవుని సాధక బాధకములన్నిటిని అనుభవించెను. శోధింపబడెను (హెబ్రీ 4:14-16). అపవాదియొక్క ఘోర తంత్రము లనాయన సవినయముతో నెదుర్కొనెను. అన్యాయము, అక్రమము, మోసము, నామోషి, ఎరుగననడం, అమ్మివేయబడుట, చివరకు ఘోరసిలువ మరణం ఆయన సహించెను.

యేసు యొక్క ఓటమి అపవాదియొక్క సంపూర్ణ విజయంవలే కనబడు సంఘటనలోనే దేవుడు అపవాదిని వాని దుష్ట సమూహమును బంధించెను. యేసు యొక్క నిరపరాధ రక్తము తన మరణములో చిందింప బడినను, గతంలో చేయబడిన ప్రతి పాపముకు, భవిష్యత్తులో చేయబడే ప్రతి పాపముకు దేవుడు పరిహారము చేసెను (రోమా 3:21-26). పాపములేని యేసు యొక్క రక్తముతో దేవుడు పాపమునకంతటికీ మూల్యముచెల్లించెను. తద్వారా యేసునందలి విశ్వాసులందరికీ క్షమాపణ నందించే సంపూర్ణ హక్కును ఆయన పొందెను. నిరపరాధియైన యేసు మరణం దేవుని కృపను విడుదల చేసెను. సిలువ వేయబడిన యేసునందు విశ్వాసముంచు ప్రతివానికి దేవుడు తన కృపను విస్తరింపజేయ గలవాడు యేసు.

యేసు మరణము వలన పాపము ఓడించబడెను. యేసు పునరుత్థానము వలన నిత్యజీవము యదార్థమాయెను. యేసును మృతులలోనుండి లేపిన దేవుని శక్తి తన వాగ్దానములన్నిటినీ నెరవేర్చగలవాడనే నిర్ధారణ నొసంగెను. దేవుడు విమోచించును, నీతిమంతులుగా తీర్చును, పరిశుద్ధపరచునని పునరుత్థాన శక్తి బలమును ప్రకటించెను.

యేసు మనవలె శరీరధారుడై జీవించెను, మరణించెను. సాతాను శక్తిని, పాపపు బానిసత్వమును ఆయన నాశన మొనర్చగల్గునట్లు ఆయన అట్లు చేసెను (హెబ్రీ 2:14-18). ఆయన పరిపూర్ణ మానవత్వాన్ని అనుభవించుటచేత మనకు తగిన ప్రధాన యాజకుడాయెను (హెబ్రీ 8:1-2). శోధింపబడతగిన మానవుడై నందున ఆయన మనలను పరిపూర్ణముగా ఎరిగియున్నారు. మనలను పరిపూర్ణముగా

ఎరిగియున్నందున కృపగల దేవుని యెదుట ఆయన మనకు పరిపూర్ణ ప్రాతినిధ్యము వహించుచున్నారు. మన బలహీనతలలో మనకు కృప అనుగ్రహింపబడు నిమిత్తము ఆయన కృపాసింహాసనము నొద్దకు మనము రావచ్చును. ఆ నిర్ధారణ మన అర్హతలో గాక ప్రధాన యాజకుని వలన మనకు కలిగియున్నది.

" మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక. మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడ బారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపచేసెను. కడవరి కాలమందు బయలుపరచుటకు సిద్ధముగానున్న రక్షణ మీకు కలుగునట్లు విశ్వాసముద్వారా దేవుని శక్తిచేత కాపాడబడు మీ కొరకు ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది" (I పేతురు 1:3-5). యేసు యొక్క పునరుత్థానము ఆ నిరీక్షణను యదార్థము చేయుచున్నది.

క్రైస్తవ్యము సంఘము మీద గాని, గొప్ప నియమ నిబంధనల మీద గాని, మానవ కల్పిత పారంపర్యము మీదగాని నిర్మించ బడలేదు. అది మన పాపముల నిమిత్తము సిలువ వేయబడి మృతి నొంది తిరిగి లేచిన యేసుపై నిర్మించబడినది. యేసును గూర్చిన జ్ఞానము, అవగాహన మాత్రము సంఘమునకు ఆజ్ఞలు, పోషించబడుటకు తగిన ఆహారము వగయిరా అనుగ్రహించును.

యేసు సంఘమును నిర్మించెను. గాని ఆయనే దాని రక్షకుడు. రక్షింపబడిన వారిని ఆయనే తన సంఘముతో చేర్చుకొనును. అయితే సంఘము రక్షకుడు కాదు. మనం వెంబడించాలని ఆయన అనేక సూత్రముల నిచ్చారు. గాని ఆయనే రక్షకుడు. ప్రేమతోను, విశ్వాసముతోను రక్షింపబడిన వారు ఈ బోధనననుసరిస్తారు. గాని అవిధేయత రక్షింపనేరదు. యేసుద్వారా దేవుడు సత్యమును బయలుపరచును గాని యేసే రక్షకుడు. రక్షింపబడిన వారు నిత్య జీవార్థం ఆయన సత్య వాక్యమును పరిశోధించుచునే యుందురు.

యేసును ఎరుగకుండా ఎవడును క్రైస్తవుడు కానేరడు. క్రైస్తవుడు యేసును ఎరగాలి. ఆయన మాటలు వినాలి. ఆయనచే మార్పు చేయబడాలి. యేసు యొక్క గుణగణాలను, బోధలను, మరణ, పునరుత్థానములను అవగాహన చేసికొనుటతో విశ్వాసము ఆరంభమగును. అట్లు కానిది క్రైస్తవ విశ్వాసము కాదు. అట్టిది ఒకని క్రైస్తవునిగా చేయదు.

**-డేవిడ్ చాడ్వెల్.**

# క్రీస్తును గూర్చి నెపోలియన్ యొక్క అభిప్రాయము

## (Napoleon's view of Christ)

*Joe Malone*

నెపోలియన్ బోనపార్టె (1769-1821) ఫ్రాన్స్ దేశపు చక్రవర్తిగా కొంత కాలముండెను. అతని ఏలుబడి కాలములో సంపూర్ణ మత స్వాతంత్ర్యము, క్రమబద్ధమైన పాఠశాలల పద్ధతి, కోడ్ ఆఫ్ నెపోలియన్ అను చట్టములు పేరుగాంచెను.

నెపోలియన్ తన సైన్యముతో కలిసి పలు యుద్ధములు చేసెను. సాధారణంగా వాటన్నిటిలో జయించెను. 1815 జూన్ 18వ తేదీ నాడు అ తడు బ్రిటీషు సైన్యముపై దండెత్తెను. వాటర్లూ అనే ప్రాంతములో ఫ్రెంచి సైన్యములు పూర్తిగా ఓడిపోయెను. నెపోలియన్ తన సింహాసనమును విడనాడి దాన్ని తన కుమారునికిచ్చి ఫ్రాన్స్ నుండి పారిపోదలచెను. అది వీలుకానందున తన్ను తాను బ్రిటీషు సైన్యమున కప్పగించుకొనెను. అతడు సెయింట్ హెలెన్ అను ద్వీపము మీదికి బందీగా కొనిపోబడి తన మరణ పర్యంతము అక్కడనే యుండెను.

తన వద్దనున్న జనరల్ బెర్ట్రాండ్ అనునతడు నిత్యత్వ సంగతులపై సంశయమును వ్యక్తపరచినప్పుడు నెపోలియన్ అతని గద్దించి దిగువ సంగతులనతనికి తెలియచెప్పెను.

"నేను మనుష్యుల నెరుగుదును, గాని యేసు క్రీస్తు మానవుడు కాదు. క్రీస్తుకును ఆయా రాజ్య స్థాపకులకును మత స్థాపకులకును పోలికలున్నట్లు కొందరు తలుస్తారు. అయితే అట్టిపోలిక యేమీ లేదు. క్రైస్త వ్యమునకును మిగతా మతములకును ఆకాశమునకు భూమికి యున్నంత తేడా యున్నది. ఆయా మతములను స్థాపించిన వారికి, "మీరు దేవుడు కారు; దేవుని ప్రతినిధులు కూడ కారని చెప్పవచ్చును, మీరు అబద్ధమునకు అసత్యమునకు మిషనరీలు, అందరి వలె మంటిమూసలో నుంచి చేయబడిన వారే. మీరు వివిధ కోరికలతో అలముకొని వాటి నుండి భిన్నముగా యున్నవారు కారు. మీ ఆరంభాన్ని మీ గుడులు, మీ యాచకులు ప్రకటిస్తారు. దేవతార్చన చేయువారి గుడులను పరిశోధించుప్రతివాడు అతని మనస్సాక్షి నుండి యిదే తీర్పునిచ్చును."

"క్రీస్తు విషయంలో ఇట్లు కాదు. ఆయనలో యున్న సమస్తము నన్ను ఆశ్చర్యపరచుచున్నది. ఆయన ఆత్మనన్నావరించుకొని యున్నది. ఆయన చిత్తం నన్ను సంభ్రపర్చుచున్నది. ఆయనకు ఈ లోకంలో యున్నమరెవనికి పోలికేలేదు. నిజముగా ఆయన తనకుగా తానున్నవాడు. ఆయన భావాలు, తలంపులు ఆయన ప్రకటించు

సత్యములు, వాటిని బోధించే విధానము మానవ సంస్థల వలన గాని, పద్ధతులను బట్టి గాని వివరింపజాలనివి.

"రోమా చక్రవర్తియైన కైసరు తన రాజభవనము నుండి నిత్యము రోమా సామ్రాజ్యాన్ని ఏలగలవాడని తలంచగలడా? అయితే క్రైస్తవ్యము లోకాన్నంతా జయించేసింది. వారి దేవుని యొక్క శక్తి అట్టిది. వారి విశ్వాసము యొక్క పురోభివృద్ధి అట్టిది. సంఘపాలన పద్ధతి అట్టిది. సంఘమును కూలగొట్టుటకు బయలుదేరిన తుఫానులన్నిటిని గత 18 శతాబ్దాలుగా సంరక్షించుచున్న హస్తము అట్టిది.

అలెగ్జాండరు, కైసరు, చార్లమేన్, నేను సామ్రాజ్యములను స్థాపించాము. అయితే మా జ్ఞానాన్నంతా దేనిపై ఆధారం చేసికొన్నాము? అంతా సైనిక బలం మీదనే! యేసు క్రీస్తు ఒక్కడే తన సామ్రాజ్యాన్ని ప్రేమపై నెలకొల్పారు. ఈ క్షణంలో కూడా లక్షలాది ప్రజలు ఆయనకు తమ ప్రాణాలర్పిస్తారు. క్రీస్తే దేవుడనుటకు ఎంత గొప్ప ఋజువో! అంత ఖచ్చితమైన సామ్రాజ్యమును కలిగి ఆయనకున్న ధ్యేయం సూక్ష్మమైనదే. ప్రజల ఆత్మీయ క్షేమము, వారి అంతరాత్మ యొక్క పవిత్రత. ఈ రెంటి యొక్క మిశ్రమము ఆత్మీయ పరిశుద్ధత".

ప్రజలందరూ యేసును గూర్చి ఆయన సంఘమును గూర్చి నెపోలియన్ వంటి అభిప్రాయములు కలిగియుంటే ఎంత బావుండును!!

-జో మెలోన్.

## HIS

*He* grew up before him like a tender shoot, and like a root out of dry ground.

*He* had no beauty or majesty to attract us to him, nothing in his appearance that we should desire him.

*He* was despised and rejected by men, a man of sorrows, and familiar with suffering. Like one from whom men hide their faces he was despised, and we esteemed him not.

*Surely* he took up our infirmities and carried our sorrows, yet we considered him stricken by God, smitten by him, and afflicted.

*But* he was pierced for our transgressions, he was crushed for our iniquities; the punishment that brought us peace was upon him, and by his wounds we are healed.

*We* all, like sheep, have gone astray, each of us has turned to his way; and the Lord has laid on him the iniquity of us all.

*He* was oppressed and afflicted, yet he did not open his mouth....

- Isaiah 53:2-7

# ఆఖరి ప్రవక్తా ?

## (The Last Prophet ?)

Bill Keele

మార్కు 12:1-12లో యేసు చెప్పిన ఒక ఉపమానం వున్నది. దాని అంశము? దేవుడు ప్రజల యొద్దకు ప్రవక్తల వెంబడి ప్రవక్తలను పంపెను. వారందరూ దూషింప బడిరి. చంపబడిరి. చివరిగా దేవుడు తన కుమారుని పంపెను. ఆయన కుమారుని గూర్చి వారేమి చేసిరి? ఆయనను చంపుటకు కూడా వారు సంకల్పించిరి! అయితే మార్కు 12:6లో యేసు ఒక ఆసక్తికరమైన సంగతి చెప్పెను. ''ఇంకను అతనికి ప్రియ కుమారుడు ఒకడు ఉండెను గనుక వారతని సన్మానించెదరనుకొని తుదకు వారి యొద్దకు అతని పంపెను."

యేసే పంపబడిన వారిలో ఆఖరి వాడైతే, యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళిన తరువాత పరిశుద్ధాత్మావేశము వలన లేఖనములను వ్రాయు మనుష్యులెట్లుండిరి? యేసు ఆరోహణమైన తరువాత ఫిలిప్పుకు ప్రవచించు నలుగురు కుమార్తెలెట్లుండిరి? (అపొ. కా. 21:9). కొరింథీయులు ప్రవచించుటకు ఆసక్తితో ఆపేక్షించవలెనని పౌలు ఎట్లు చెప్పగలిగెను? (1 కొరింథీ 14:39).

దీనికి జవాబు యోహాను 17:7లో యేసు చెప్పిన దానిలో యున్నది. "నీవు నాకను గ్రహించిన మాటలు నేను వారికిచ్చి యున్నాను." (యోహాను 17:7). మరల మత్తయి 28:20, "నేను మీకాజ్ఞాపించిన వన్నియు వారు గైకొనవలెనని వారికి బోధించుడి"యని చెప్పెను. పరిశుద్ధాత్మ ద్వారా అపోస్తలులు యేసు యొక్క వర్తమానమునే కొనసాగించిరి. వారి బోధలు, అద్భుతములు సూచక క్రియల ద్వారా అవి ధృఢపరచబడడం మార్కు 16:20లో చెప్పబడింది. తరువాత ఆ గొప్ప రక్షణ మొదట ప్రభువు బోధించుట చేత ఆరంభమై పరిశుద్ధాత్మ సహాయమున అద్భుతములు సూచకక్రియల ద్వారా వినిన వారి చేత ధృఢపరచబడెనని చెప్పబడెను.

(హెబ్రీ 2:3-4). 2 పేతురు 1:3:4లో ఆయన మన జీవముకు భక్తికి కావలసినవన్నియు అనుగ్రహించెనని చెప్పబడినది. ఆ విశ్వాసము పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడెనని యూదా : 3లో తెలియజేయబడెను. ఈయబడిన సువార్త గాక వేరొక సువార్తను ప్రకటింపరాదని పౌలు మనలను హెచ్చరించెను (గలతీ 1:3). మొదటి శతాబ్దములో ఈయబడిన అద్భుత వరములు తాత్కాలిక వరములు (1 కొరింథీ 13).

ఆధునిక ప్రవక్తలు ఎవరు లేరు. క్రొత్త బయల్పాటు యేమీ లేదు. క్రొత్త ప్రవచనం యేమీ లేదు. యేసు ప్రభువు తెచ్చిన వర్తమానవే ఆఖరిది. యేసు పరమున కారోహణుడైన తరువాత యున్న ఆత్మావేశపరులు వర్తమానము యేసుదే.

హెబ్రీ పత్రిక లేఖకుడు ఇట్లనుచు న్నాడు. "పూర్వకాల మందు నానా సమయములలోను నానా విధములు గాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచము లను నిర్మించెను" (హెబ్రీ 1:1-2)

-బిల్ కీల్

# *NEW SOUNDS*

The air
- Suspended in the
stillness
and the hush -
Seems stifled in this waiting.


My heart seems stifled too,
in this waiting,
in this house
grown strangely large.
with its new emptiness.

My ears are hearing sounds
They've never heard before :
The heartbeat of
a lonely house,
and sighing,
(Is it from possessions
left behind?)
The whisper of the
spider's loom
Weaving gossamer and lace
where children played,
Entrapping soul
and house
and time
in Memory's web.

- **Betty Burton Choate**
from Sun and Shadows

# క్రీస్తు యొక్క రెండవ రాకడ
## (The second Coming of Christ)

*William Woodson*



ప్రభువు వచ్చే వరకు ఆయన మరణమును ప్రచురించేలాగున ప్రభురాత్రి భోజనము ఆచరించబడ్తాది (1కొరింధీ 11:26). ప్రభువు యొక్క శరీరాన్ని, రక్తాన్ని గుర్తుకు తెచ్చుకొంటూ మనం వెనుకకు చూచినను, ఆయన (మరల) రాక కొరకుఎదురు చూచుచుందుము.

క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి గందరగోళం, అనిశ్చితి మనుష్యులలో యున్నది. అది ఆశ్చర్యము. ఈ అంశమును గూర్చి బోధించువారి మాటలను వింటే చాలా గందరగోళం ఏర్పడతాది. వారు తెలియజెప్పే భావాలు అట్టివి. దిగువనొక ఉదాహరణను గమనించుము. ఎత్తబడుట, శ్రమ కాలము,

రెండు పునరుత్థానములు, ప్రభువు యొక్క గడియారము మొదలగునవి. ఎత్తబడుట, ప్రభువు యొక్క గడియారము రెండు పునరుత్థానములు మొదలగు మాటలు బైబిలులో కనబడవు. ఈ మాటలకు భావం చెప్పే సిద్ధాంతము బైబిలులో లేదు. గనుక యిట్టి భావములు గందరగోళమునకు తావిచ్చుటలో ఆశ్చర్యము లేదు.

అయితే ప్రభువు రాకడను గూర్చి బైబిలు యేమీ గందరగోళమును సృష్టించుట లేదు. ఈ ప్రాముఖ్యాంశమును గూర్చి దిగువ సంగతులు గమనించుము.

1. యేసు మరల వత్తునని వాగ్దానము చేసెను (యోహాను 14:3). ప్రభువు ఆకాశములో ఆరోహణుడగు సమయమున ఈ మాటలు మరల ప్రతిధ్వనించెను. (అపొ. కా. 1:11). ఆయన మరల వచ్చునపుడు "ప్రతీ నేత్రము ఆయనను చూచును" (ప్రక 1:7).

2. రెండవ రాకడ సమయం బయలు పర్చబడలేదు. దాని తేదీని సమయాన్ని మనం గుర్తించునట్లు ఏ విధమైన సూచన ఇయ్యబడలేదు. ఆయన ఇప్పుడే వచ్చునో, తరువాత వచ్చునో ఎవరికీ తెలియదని ఆయన పదే పదే చెప్పెను (మత్త 24:42, 44; 25 : 13). ఆయన తప్పక వచ్చునను నిర్ధారణ కలిగి ఆయన వాగ్దానము నెరవేర్పు కొరకు మనం నిరీక్షణ కలిగి కనిపెట్టు చున్నాము.

3. ప్రభువు వచ్చినప్పుడే మృతుల పునరుత్థానము జరగును. అతి అంత్య దినమని చెప్పబడింది. అంత్యదిన మందు ఆయన మృతులను లేపుదునని చెప్పెను (యోహాను 6:40). యిది కడవరి బూర మ్రోగు సమయమని పౌలు చెప్పాడు. (1 కొరింథీ 15:52). తీర్పు దినవే అంత్యదినమని కూడా ప్రభువు చెప్పారు (యోహా 12:48).

4. ప్రభువు తిరిగి వచ్చినప్పుడు తీర్పు కొరకే అందరు ఆయన యెదుట నిలుతురు (మత్త 25:31). అప్పుడు అంతము వచ్చునని పౌలు చెప్పాడు (1 కొరింథీ 15:24). మృతులలో నుండి లేపబడిన వారు ఈ లోకంలో యుండగా వారు నీతిమంతులో, అనీతిమంతులో యను దానిని బట్టి వారి నిత్య గమ్యము నిర్దేశించబడును. దీనినే "ఒక కాలము వచ్చుచున్నది" యని ప్రభువు చెప్పారు. (యోహాను 5:28-29).

క్రీస్తురాకడ, అంత్యదినము, పునరుత్థాన గడియ మొదలగు మాటలు విపులంగానే యున్నాయి. అందువలన మానవ కల్పిత భావాలకు తావు లేదు.

**- విలియం వుడ్సన్**

# ఆత్మ యొక్క ఆరంభము, తత్వము

## (The Origin and Nature of the Soul)

*Wayne Jackson*



మానవునికొక ఆత్మవున్నదా? నిర్దేవులైతే లేదని వాదిస్తారు. మరికొందరయితే మానవునికి ఆత్మ వున్నది గాని అది అతని శరీరానికి వేరై ప్రత్యేకముగా లేదని చెబుతారు. ఇంకా కొందరు మానవునికి ఆత్మ వున్నదంటారు గాని అది నిత్యము ఉండునని నిరాకరిస్తారు. దుర్మార్గుల ఆత్మలన్నియు సర్వనాశనం చేయబడ్తాయని వారు నమ్ముదురు. ఈ భావాలలో యేదీ సత్యం కాదు.

**ఆత్మ యొక్క వునికి :**

ఆత్మ అనుమాట లేఖనాల్లో పలు విధాలుగా వినియోగింపబడింది. అది ఒక వ్యక్తి యొక్క సంపూర్ణ తత్వాన్ని తెలియజేయ వచ్చును (1 పేతురు 3:20). లేదా ఒక ప్రాణిలో యున్న ప్రాణమును సూచించ వచ్చును (ఆది. కా. 1:30). లేదా విజ్ఞత వివేక విశిష్టత కలిగి ఒక మానవునిలో యుండు దానిని అది సూచించును. ప్రతి మానవునిలో దేవుని నుండి కలిగి దేవుని స్వరూపమందు సృజింపబడినది కొంతయున్నదని బైబిలు బోధించుచున్నది (ఆది. కా. 1:25-27). ఒకనిలో యున్న ఆ వ్యక్తిత్వము ఆత్మయని పిలువబడినది (మత్త 10:28; యాకోబు

2:26). మానవునిలో యున్న ఈ భాగము జ్ఞానయుక్తమైనది. (1కొరింథీ 2:11). భావపూరితమైనది (దానియే 7:15).

**ఆత్మ యొక్క ఆరంభము :**

మానవుని ఆత్మ యొక్క ఆరంభము నెట్లు వివరించగలము? ఈ ప్రశ్నకు వివిధ జవాబు లీయబడినవి.

మొదటిగా పూర్వకాలపు యూదులు రబ్బీలు (బోధకులు) ఆత్మ యొక్క పూర్వపుఉనికి యందు విశ్వాసము కలిగి యున్నట్లగుపడుచున్నది. మరి కొంత మంది శరీరము ఏర్పడకముందే ఆత్మ ఉనికి కలిగి యున్నదని, శరీరము ఏర్పడినప్పుడు దేవుడు దానిలోనికి ఆత్మను పంపేవాడని నమ్మేవారు.

పుట్టు గ్రుడ్డివానిని గూర్చి యేసు శిష్యు లాయననొక ప్రశ్న అడిగారు :"వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా, వీనిని కన్నవారా?" అని ఆయన నడిగిరి (యోహాను 9:2). దీనిని బట్టి ఆత్మ వలన పోవునని కేల్విన్ అనునతడుప్రకటించినను, అట్టి భావము అనవసరం. యూదుల రబ్బీలలో కొందరు గర్భములోనే పసివారు పాపము చేస్తారని వాదించేవారు. ఏలయనగా జననము నకు ముందే యాకోబును ఏశావు చంప జూచాడు! అట్టి భావము నిర్హేతుకమైనది. శరీరమునకు ముందే ఆత్మలు ఉనికి కలిగి యుండునని దానికి బైబిలు ఏ విధంగాను చేయూత నిచ్చుటలేదు.

రెండవదిగా, శరీరము వలె ఆత్మ కూడా తల్లిదండ్రుల నుండి వారసత్వముగా సంక్ర మించునని కొందరు చెబుతారు. అందువలన ఆదాము యొక్క పాపము వారసత్వముగా అందరికీ సంక్రమించిందని వారంటారు. ఈ యభిప్రాయమును నిర్ధారించుటకు బైబిలులో ఏ విధమైన రుజువు లేదు. సరిగదా ఈ సిద్ధాంతములో అనేక కష్టాలున్నాయి. ఉదా: మరియ నుండి యేసు కలుషితమైన ఆత్మను వారసత్వముగా పొందెనా? మరల ఆత్మ పాపమును వారసత్వంగా పొందితే ఒకని ప్రవర్తన విషయం అతన్ని బాధ్యునిగా ఎట్లు ఎంచగలము?

ఆత్మలకు కర్త దేవుడని, ఒకని శరీరంలో దేవుడు దానినుంచుతాడని బైబిలు బోధించుచున్నది. గర్భములో శరీరము ఉద్భవించునపుడది జరుగునని యనుకొనుట సమంజసము. దిగువ నీయబడిన రుజువును గమనించుము :

యెహోవా సమస్త శరీరాత్మలకు దేవుడని చెప్పబడింది (సంఖ్యా 16:22). మానవునికి ఆత్మను దయచేయువాడు దేవుడని సొలొమోను ప్రకటించాడు (ప్రసంగి 12:7). మనుష్యుల అంతరంగములో జీవాత్మను సృజించువాడు యెహోవాయని జెకర్యా ప్రకటించాడు (జెకర్యా 12:1). దేవుడు మన ఆత్మలకు తండ్రియని దైవావేశ లేఖకుడు పలికాడు (హెబ్రీ 12:7). ఆత్మ మానవుని నుండి కాదు గాని దేవుని నుండి కలిగినదను సంగతి విధితము.

ప్రాణము లేని శరీరము మృతమని యాకోబు ప్రకటించాడు (యాకో 2:26). అంటే ప్రాణముతో ఏకీభవించిన శరీరము సజీవమైనదని దాని యర్థము. గర్భములో పడిన శరీరము ఎంత సూక్ష్మమైనదయినను అది సజీవమైనదే గనుక, గర్భములో పడినప్పుడే మానవాత్మా శరీరముతో మిళిత మవునని గ్రహింపగుచున్నది. ఆయాత్మ మరణంలో శరీరమును విడనాడును.

**ఆత్మ యొక్క తత్వము :**

అక్షయమైన నిరంతర ఉనికి గల ఆత్మను మానవుడు కలిగి యున్నాడా? అవును. నీతి మంతులు, అనీతిమంతులు కూడ శారీరక మరణానంతరం ఉనికి గల ఆత్మను కలిగి యున్నారు (ప్రక 6:9; మత్త 10:28).

అవిధేయులు నిత్య శిక్షకు పాత్రులగుదురు (మత్త 25:46), హింసపాలగుదురు (2 థెస్స 1:9). అయితే స్మృతి లేకుండా శిక్ష వుండదు. అయితే స్మృతి (జ్ఞానము, ఎరుక) ఆత్మ యొక్క లక్షణము (1 కొరి 2:11). అందువలన మానవుని యొక్క ఆత్మ నిత్యము ఎరుక గల స్థితిలో జీవిస్తు యుండునని గ్రాహ్యమగుచున్నది.

ద్రోహియైన ఇస్కరియోతు యూదాను గూర్చి చెబుతూ, "ఆ మనుష్యుడు పుట్టి యుండని యెడల వానికి మేలని" యేసు చెప్పెను (మార్కు 14:21). యూదా భూమి మీద తన జీవితము నారంభించక ముందుం డనియెడల, చివరకు అతడు సమూలముగా నాశనం చేయబడిన యెడల యేసు మాటలు ఎట్లు గ్రాహ్యమగును? ఆత్మ ప్రశస్తమైనది. ఈ లోకమంతటి కంటే అది అమూల్యమైనది (మత్తయి 16:26). అందువలన అక్షయమైన వస్త్రములతో తగిన రీతిగా ఆత్మను అలంకరించుకొందము (1 పేతురు 3:4).

-వేయిన్ జేక్సన్

# దేవుడు ఎక్కడ నుండి వచ్చాడు?

## (Where did God come from?)

*Bert Thompson*

పై ప్రశ్నను సహృదయం కలిగిన వారు తరచు అడుగుదురు. అది యువకుల మనస్సులో తరచు ఉద్భవిస్తుయుంటాది. కొన్ని సందర్భాల్లో నాస్థికులు తమ వాగ్వాదాల్లో ఈ ప్రశ్నను అడుగుతారు. అయితే ఈ విశ్వము, పదార్థము ఎక్కడ నుండి ఉద్భవించిందని వారిని ప్రశ్నిస్తే దానికి వారు జవాబీయక మౌనులై యుంటారు. "దేవుడెక్కడి నుండి వచ్చాడో చెబితే, పదార్థము, శక్తి ఎక్కడి నుండి వచ్చాయో మేమును ఖచ్చింతా చెప్పుదుమని వారంటారు. "క్రైస్తవులు దేవుని ఆరంభాన్ని గూర్చి చెప్పలేరు. అందువలన పదార్థము యొక్క ఆరంభాన్ని గూర్చి చెప్పలేరు అందు వలన పదార్థము యొక్క ఆరంభాన్ని గూర్చి నేను జవాబీయనక్కర్లేదని" నాస్తికుడు తలస్తాడు. అయితే అట్టి ఆలోచన సరికాదు.

మొదటిగా, నిర్దేవుడు పదార్థమును శక్తిని దేవునితో పోల్చుచున్నాడు. పదార్థము, శక్తి యొక్క ఆరంభము నిరూపించబడినవి. దేవుడైతే ఆరంభము లేనివాడు. అందువలన అనిత్యాన్ని నిత్యత్వంతో అతడు పోల్చుచున్నాడు. అది అసాధ్యం, అవివేకం. ఆరంభాన్ని గూర్చి అట్లు పోల్చడం అర్థరహితం. రెండవదిగా, నిర్దేవుడు తన పొరపాటు ఫలితంగా వేదాంత పరంగా భావరహిత ప్రశ్నను లేవనెత్తాడు. అంటే అర్థం లేని ప్రశ్నకు జవాబీయలేము ఏలయనగా అతని ప్రశ్నలో అర్థం లేదు.

దేవుడు ఎక్కడ నుండి వచ్చాడు? అని నిర్దేవుడు అడిగాడు. అంటే దేవుడు ఏదో ఒక చోట నుండి వచ్చాడు. గనుక ఆయనకు ఆరంభం వున్నదని అతని ఉద్దేశ్యం. కాని నిర్వచ నాత్మకంగా దేవుడు నిత్యుడు. ఆయనకు ఆది లేదు. నిత్యునికి ఆరంభం లేదు. గనుకనే ఆయన నిత్యుడు. నిర్దేవుడు ఆమోదయోగ్యము కాని తారతమ్యాన్ని (నిత్యం Vs అనిత్యం) అతడు లేవనెత్తినందున పొరబడ్డాడు. అంతేకాదు. నిత్యత్వం గల వ్యక్తికి (దేవునికి) ఆరంభం వున్నదని తలచుటలో కూడ పొరబడ్డాడు. దేవుడు ఎక్కడ నుండీ రాలేదు. ఎక్కడికీ వెళ్లుట లేదు. ఏలయనగా ఆయన ఆద్యంతము లేనివాడు.

**-బెర్ట్ తామ్సన్**

# మనము శాంతించకుందుము గాక

## (May We never be at Peace!)

ఈ లోకంలో యున్న ప్రతివాడు ఒక్క మార్రైనా సువార్త విను వరకు శాంతించ కుందుము గాక.

క్రీస్తు సంఘంలోని ప్రతి సభ్యుడు, సభ్యురాలు నిజముగా పాపముపై దండెత్తే వరకు శాంతించకుందుము గాక.

క్రీస్తు శరీరములోనే యుంటూ క్రొత్త నిబంధన క్రైస్తవ సూత్రములు విడనాడిన వారెవర్రైనా యుండని సమయం వచ్చు వరకు శాంతించకుందుము గాక.

క్రీస్తు శరీరంలో సమర్పణా జీవితం లేని వారుంటే వారి కొరకు శాంతించ కుందుము గాక.

మనపూర్ణాత్మతోను, పూర్ణ మనస్సు తోను, పూర్ణ హృదయముతోను దేవుని ప్రేమించు వరకు శాతించకుందము గాక.,

క్రీస్తు మనలను ప్రేమించిన రీతిగానే ఒండొరులను ప్రేమించుచు ఇతరులను మనం ప్రోత్సహించి బలపరచే వరకు శాంతించ కుందుము గాక.

క్రీస్తును గాక ఇతరులను, ఇతర సంగతులను ముందు ఉంచే వారు సంఘములో యున్నంత వరకు శాంతించ కుందుము గాక!


## *How Long Has It Been Since You...*

Took the time to go see someone who lives alone?
Wrote a letter to someone who crossed your mind?
Read the Bible to someone too ill to read for themselves?
Encouraged someone who was having a hard time being a christian?
Prayed earnestly for someone who was faltering?
Tried to have a Bible study with someone you knew was lost?
Told a teen that you are proud of their efforts to live for christ>
Spent more time on your knees praying than on the phone talking?
Informed your family of your love and appreciation of them?

**EVERY CHRISTIAN CAN DO SOMETHING TO ENCOURAGE SOMEONE ELSE!!!**

# బైబిల్ స్టడీ ప్రాముఖ్యమైనది
## (Bible Study is Important)

*H. Joe Spangler*



బైబిలును బట్టి మనకు తీర్పు జరుగును:

ఈ లోకంలో జీవించిన ప్రతివాడు తీర్పునాడు యేసు ప్రభువు యెదుట నిలబడ వలసియుండును. యిది ఖచ్చితం. ఎవడు దాని నుండి తప్పించుకొనలేడు (అపొ. కా. 17:30, 31; రోమా 2:1–16; 14:11,12). క్రీస్తు వాక్యమును బట్టియు (యోహా 12:48)

సువార్తను బట్టియు (రోమా 2:16) తీర్పు జరుగును. అందువలన బైబిలు పఠనము ప్రాముఖ్యమైనది. అది లేకపోతే తెలియకయే ఒకడు శిక్షకు గురి అయ్యే పద్ధతి నవలంభించును. "దేవుని యెదుట యోగ్యుని గాను సిగ్గుపడనక్కరలేని పనివానిగాను సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము" (2తిమో. 2:15).

## రక్షణ దానిపై ఆధారపడి యున్నది:

సువార్తను ఎరుగకపోతే ఒకడు పాపములో నశించిన స్థితిలో యుండును. క్షమాపణ కొరకు నిత్యజీవితం కొరకు మనం దేవుని చిత్తము నెరుగవలెను. "లేఖనముల యందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు. అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి" యని క్రీస్తు చెప్పెను (యోహాను 5:39). "నమ్ము ప్రతి వానిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది" (రోమా 1:16). రక్షణ క్రీస్తులో యున్నది (2 తిమో2:10). అయితే ఆయనను గూర్చి తెలుసుకొనిన వాడే ఆయన యొద్దకు, ఆయన యిచ్చు రక్షణ లోనికి రాగలడు (యోహాను 6:44-45).

## విశ్వాసము దాని వలనకలుగును

విశ్వాసము యొక్క ప్రాముఖ్యతలో బైబిలు పఠనము యొక్క ప్రాముఖ్యత గమనించగలము. "విశ్వాసము లేకుండా దేవుని కిష్టుడై యుండుట అసాధ్యము" (హెబ్రీ 11:6). "కాగా వినుట వలన విశ్వాసము కలుగును (రోమా 10:17). విశ్వాసము లేకుండా రక్షణ కలుగునని మనం ఎట్లను కొనగలము? అట్లే రక్షించు విశ్వాసమును గూర్చిన జ్ఞానము లేనిదే రక్షణ లేదు!

## అభివృద్ధి దాని వలన కలుగును :

ఆత్మీయ విషయాల్లో అభివృద్ధి బైబిలు పఠనము వలన కలుగును. ఎఫెసీ. 4:15ను బట్టి చూస్తే దేవుని కుమారుని గూర్చిన అనుభవ జ్ఞానము వలన ఆత్మీయాభివృద్ధి సంభవించునని గ్రాహ్యమవుచున్నది. దేవుని పిల్లలు అభివృద్ధి చెందునట్లు తన వాక్యమును బయలుపరుచుటకు దేవుడు ప్రవక్తలను ఉపదేశకులను అనుగ్రహించెను. ఈ 21వ శతాబ్ధములో ఆత్మావేశపు లేఖనముల వలన మనం లబ్ధిపొందుచున్నాము. అవి మొదటి శతాబ్దములోనే వ్రాయబడెను. (2 తిమో 3:16,17, 2పేతురు 3:15,16). దేవుని వాక్యమనే పాలను, బలమైన ఆహారమును ఆపేక్షించుట వలననే నిజమైన అభివృద్ధి కనబడును (హెబ్రి 5:13-14). "క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాల వలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము ఆపాలను ఆపేక్షించుడి" (1 పేతురు 2:2).

## ఆనందమే

### దాని ఫలితం :

ఆత్మ యొక్క ఫలములలో సంతోషము, సమాధానములున్నవి (గలతీ 5:22). యిది గొప్ప సమాధానము (ఫిలిప్పీ 4:7). దాన్ని మరి యేదియు సమకూర్చలేదు. దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గము వలన యిది ప్రసాదించబడును (ఎఫెసీ 6:17). నిజానికి ఏ మానవుడు శాశ్వత శాంతినను గ్రహించలేడు. సర్వసృష్టికర్తయైన దేవుడు మాత్రమే దానిని ప్రసాదించగలడు. "యెహోవా తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తన యందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును" (యిర్మీయా 10:23). "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది" (కీర్త 119:105). "యెహోవా ధర్మశాస్త్రమునందానిందించుచు దివారాత్రులు దానిని ధ్యానించువాడు ధన్యుడు" (కీర్తన 1:1-2).

బైబిలు పఠనము యొక్క ప్రాముఖ్యత గమనించిన తర్వాత, అనుదినము బైబిలును చదువుటకును ధ్యానించుటకును ఉపకరించెదవా? "వేలకొలది వెండి, బంగారు నాణెముల కంటె నీవిచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు" (కీర్తన 119:72).

-హెచ్. జోస్పేంగ్లర్.

## I Have Found Today

I've shut the door on yesterday.
Its sorrows and mistakes:
I've locked within its gloomy walls
past failures and heart aches.
And now I throw the key away
To seek another room.
And furnish it with hope and smiles
And every springtime bloom.
No thought shall enter this abode
That has a hint of pain,
And worry, malice and distrust
Shall never herein reign.
I've shut the door on yesterday
And thrown the key away -
Tomorrow holds no doubt for me Since I have found today!

- Unknown

# దేవుని ప్రేమించుటనగా ఆయన వాక్యమును ప్రేమించుట
## (Loving God means Loving His Word)

*Kenneth McCain*

దేవుని వాక్యమును ప్రేమించుట కంటే దేవునిని, ఆయన కుమారుని ప్రేమించు చున్నట్లు ఇంకో విధంగా చూపించలేము. 2యోహాను 1:6 ఇట్లు చెప్పుచున్నది : మనమాయన ఆజ్ఞల ప్రకారము నడుచుటయే ప్రేమ. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురని" యేసు చెప్పెను (యోహాను 14:15). దేవునికి ప్రీతి కరమైన జీవితాన్ని జీవించుటకు మానవుని కవుసరమైన సమస్తము దేవుని వాక్యములో యున్నది. దేవునితోను, రక్షింపబడిన వారితోను నిత్యము జీవించుటకవుసరమైన సంగతులన్నీ దానిలో యున్నవి. మనమాయన వాక్యమును ప్రేమించుచు న్నామని ఎట్లు చూపించగలము?

మానవుల మాటలను గాక దేవుని మాటలను అంగీకరించిన యెడల దేవుని ప్రేమించుచున్నామని చెప్పగలము. ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగినదని పౌలు చెప్పుచున్నాడు (2 తిమో 3:16). అందు వలన లేఖనముల దైవావేశమును నిరాకరించి నప్పుడు, వాటి యెడల మనం అగౌరవమును కనబరచుటయే గాక, దేవుని మనం అబద్ధికునిగా చేయుదుము. ఏలయనగా దేవుని వాక్యము పరిశుద్ధాత్మావేశముతో లిఖించబడినది.

దేవుని వాక్యం యేమి చెబుతున్నదో దానికి విధేయత చూపుట ద్వారా దాని యెడల మన ప్రేమను కనబరచుదాము. "దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది"యని హెబ్రీ 4:12 చెప్పుచున్నది. క్రీస్తుతనకు విధేయులైన వారందరికీ నిత్య రక్షణకు కారకుడాయెనని హెబ్రీ 5:8-10 చెప్పుచున్నది.

క్రీస్తు సంఘారాధనలకు హాజరగుట వలన దేవుని వాక్యమును ప్రేమించుచున్నా

మని కనబరచగలము. మనము పరిశుద్ధులతో సమాజముగా కూడుట మానరాదని దేవుని వాక్యము చెప్పుచున్నది (హెబ్రీ 10:25). మనం సమాజముగా కూడుకొనుట మానివేస్తే ఈ యాజ్ఞను ఉల్లంఘించుదుము. గనుక దేవుని దృష్టిలో మనలను సరిచేసుకొనవలెను. దేవుని వాక్యమును మనం గౌరవిస్తే ఆరాధనకు హాజరగుట యేమీ కష్టము కాదు. సరిగదా అది గొప్ప దీవెన. ప్రతి కూటము దేవునికి మనం గొప్ప కార్యములను చేయునట్లు ప్రోత్సహించును. గనుక తదుపరి ఆరాధన కూటమునకు ఎదురుచూచు చుందుము.

దేవుని వాక్యాన్ని గూర్చి యితరులకు చెబితే వాక్యము యెడల మన ప్రేమను కనబరచుదుము. దేవుని ప్రేమను గూర్చి మనం ఇతరులకు చెప్పనప్పుడు పాపుల యెడల యేసుకున్న ప్రేమను గూర్చి వారికి చెబుతాం. వాక్యమునకు విధేయత చూపుట ద్వారా మనం పాపము నుండి విమోచింప బడ్డాం. క్రైస్తవుల వలె దేవుని కుమారుని యందు నూతన జీవితాన్ని అనుభవిస్తాం. ఒకనికి లోకరక్షకుని కి పరిచయం చేయడం కన్నా ఈ లోకంలో గొప్ప సంగతి యేదీలేదు. మరియు క్రీస్తు అనుగ్రహించు రక్షణను ఆపాపి గ్రహించుకోగలడు.

లేఖనముల యెడల సరియైన గౌరవ భావములు మన పిల్లలు కలిగియుండునట్లు వారికి బోధిస్తే దేవుని యెడల మన ప్రేమను కనబరుచుదుము. తల్లిదండ్రులు తమ పిల్లలను దేవుని మార్గములో పెంచే గొప్ప బాధ్యతను దేవుడు వారికిచ్చాడు. (ఎఫెసీ 6:4). మన పిల్లలు సరియైన పునాదిపై తమ జీవితమును నిర్మించుకునే లాగున చేయాలి. వారు పెద్దవారైనప్పుడు దేవుని యెడల, ఆయన సంఘము యెడల, వాక్యము యెడల సరియైన అవగాహన కలిగి యుందురు.


మనం దేవుని వాక్యానికి నమ్మకముగా యున్నప్పుడు దాని యెడల మన ప్రేమను వ్యక్తపరుస్తాము. దేవుడిచ్చిన ప్రతి ఆజ్ఞకు నీవు నమ్మకముగా లోబడితివా? "నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగు నై యున్నదని" దావీదు చెప్పాడు (కీర్తన 119:105). దేవుని వాక్యమును నీ పాదములకు దీపము గాను నీ త్రోవకు వెలుగుగాను ఉండనిచ్చెదవా? పైన చెప్పిన సంగతులలో నీవు నమ్మకముగా లేని యెడల దేవునికి ఆయన వాక్యానికి నీ ప్రేమను చూపుటకు ఎందుకు ఆరంభించకూడదు?

-కెన్నెత్ మెక్ కెయిన్.

# బైబిలు ఇట్లు చెప్పుచున్నది

## ("The Bible Says")

*Joe Goodspeed*




క్రీస్తులో యుండుటను గూర్చి కొత్త నిబంధన తరచు బోధించుచున్నది

"అయినను మునుపు దూరస్థులైన, మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులై యున్నారు (ఎఫెసీ 2:13).

"యేసు క్రీస్తు నందు మీరందరు ఏకముగా యున్నారు" (గలతీ : 3:28).

**పాపములో** : బైబిలు పాపములో యున్నవారిని గూర్చి చెప్పుచున్నది. "అలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా?" (రోమా 6:1). శరీరాశలలో జీవించు వారిని గూర్చి బైబిలు చెప్పుచున్నది (ఎఫెసీ 2:3). పాపము నభ్యసించువారు పాపములో జీవించుచు దాని వలన నడిపింపబడుదురు, దాని పలుకు

బడిలో యుండురు. అందువలన వారు అట్టిపాపములో యున్నారని బైబిలు చెప్పుచున్నది.

అపొ. కా. 3:17లో మరొక మాట మనకు దొరుకును. క్రీస్తును సిలువ వేసిన అపరాధులతో మాట్లాడుచు పేతురు మీరు (అజ్ఞానములో) తెలియక చేసితిరని నాకు తెలియునని చెప్పాడు.

## క్రీస్తులో :

అందువలన క్రీస్తులో యుండుటను గూర్చి చెప్పే అనేక వచనములు చదువునప్పుడు అవి మనకు భావిగర్భితమై యుండును. తద్వారా లభించే అనేక దీవెనలు అనుభవించవీలగును. ఆయనలో ఆయన రక్తము వలన మనకు విమోచన అనగా మన పాపములకు క్షమాపణ కలిగియున్నదని ఎఫెసీ 1:7 చెప్పుచున్నది. మరియు ఆత్మీయాశీర్వాదములన్నీ క్రీస్తులో యున్నాయని ఎఫెసీ 1:3 చెప్పుచున్నది. మనకు క్రీస్తులో రక్షణ యున్నదని 2 తిమో 2:10 చెప్పుచున్నది. "ఎవడైనను క్రీస్తునందున్న యెడల అతడు నూతన సృష్టియని" పౌలు 2 కొరింధీ 5:17లో చెప్పెను.

క్రీస్తులో యుండుట వలన కలిగే ఆశీర్వాదములను గూర్చి చెప్పే అనేక వచనములున్నాయి. "కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షా విధియులేదు" అనునది ఒక గంభీరవచనము (రోమా 8:1). శరీరమునను సరింపక ఆత్మననుసరించియే నడుచుకొను వారిని గూర్చి తాను అట్లు చెప్పెనని 4వ వచనములో మనము గమనించగలము. శరీరానుసారులు శరీర విషయముల మీద మనస్సునుంతురు. ఆత్మానుసారులు ఆత్మ విషయముల మీద మనస్సునుంతురు. అయితే క్షమాపణ వాక్యము రోమా 8:1లో యున్నది!

ఏదైనా ఒక దానిలో యున్నదంటే దాని యర్థమేమిటి? ఒక వ్యక్తి కుటుంబములో యుండుటంటే యేమిటో మనకు తెలుసు. ఒకడు ఒక యింటిలో యుండుటంటే యేమిటో మనకు తెలుసు. మనం క్రీస్తులో యున్నప్పుడు, ఆయనకు విధేయత చూపుటతో నమ్మకమైన సంబంధము కలిగియుందుము. ఒకే కుటుంబములో యున్నవారి సంబంధమును కలిగియుందుము. ఒక యింటిలో నున్నవాడు ఎండ, గా లి, వానల నుండి ఎట్లు సంరక్షింపబడతాడో, అట్లే ఆయన కుటుంబములో యుంటే మనకు ఆయన సంరక్షణ లభిస్తాది.

## ఒకడు క్రీస్తులో ఎట్లుంటాడు?

పౌలు ఎఫెసీయులకు వ్రాస్తు వారు ఒక "కాలమందు ఇశ్రాయేలుతో సహ పౌరులు కాక పరదేశులును వాగ్దాన నిబంధనలేని పరజనులును నిరీక్షణ లేని వారును లోకమందు దేవుడు లేని వారునై యుండిరని" తెలియజేసెను (ఎఫెసీ 2:12). అయినను మునుపు దూరస్థులైనవారు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులై యున్నారని అతడు చెప్పెను.

## క్రీస్తులోనికి ప్రవేశించుట ఎట్లు?

మనము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందియున్నామని రోమా 6:3 చెప్పుచున్నది. గలతీ 3:27 కూడ అదే మాటను వాడుచున్నది. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారని" అక్కడ చెప్పబడినది.


లేఖనార్థమైన బాప్తిస్మమునకు ముందు ఒకడు యేసు ప్రభువు దేవుని కుమారుడని విశ్వసించాలి, తన పాపములు విషయం మారుమనస్సు పొందాలి. యేసే దేవుని కుమారుడనే విశ్వాసాన్ని తన నోటితో ఒప్పుకోవాలి. ఇవేమీ లేకుండా వట్టి బాప్తిస్మము ఒక్కటే ప్రయోజన శూన్యమగును. రోమా 6:3, గలతీ 3:27 ప్రకారము బాప్తిస్మము ఒకని క్రీస్తులో ప్రవేశింపజేయును గనుక బాప్తిస్మము ప్రాముఖ్యము.

అవును క్రీస్తులోనే అన్ని ఆత్మీయాశీర్వాదములున్నాయి (ఎఫెసీ 1:3). క్రీస్తులో ఆయన రక్తము దరికి చేరుకొందుము. (ఎఫెసీ 1:7). క్రీస్తులో రక్షణ యున్నది (2 తిమో 2:10). క్రీస్తులో మనం నూతన సృష్టి (2 కొరింథీ 5:17).

పాపపు లోకములో నుండి క్రీస్తులోనికి ప్రవేశించాలంటే మనం వినయ విధేయతలతో ఆయన ఆజ్ఞలకు లోబడాలి. అననీయసౌలుకు యిచ్చిన ఆజ్ఞే మనకు వర్తిస్తాది : "నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనుము" (అపొ. కా. 22:16).

మన యెడల దేవుని చిత్తాన్ని సంపూర్తిగా నెరవేర్చుటకు సర్వ ప్రయత్నం మనం చేయబద్ధులం

*-జో గుడ్ స్పీడ్.*



# దేవుని కృప
## (The Grace of God)
*Leon Barnes*

దేవుని కృప ఎంతో గొప్పది. ఆయన అందరి యెడల కృప కలిగి యున్నాడు. నాకు తప్ప నా కంటే ఎంతో తక్కువ చేయుచున్న వారి యెడల ఆయన కృప ఎక్కువగా యున్నదని తలంచుట సహజము. ఒక్కోసారి మన బలహీనతలు అత్యధికంగా కనబడ్తాయి. దేవుడు వాటిని క్షమించడని తలస్తాం.

అందువలననే కృపావర్తమానమును తరచు మనము వినవలెను. అనేకులు నిరాశతో జీవించుచున్న లోకంలో మనం వున్నాం. రక్షించబడి, క్షమించబడి తమ జీవితాన్ని నూతనంగా ఆరంభించుకోవచ్చునే తలంపు వారికి వింతగా అగుపడును.

### కృప అందరికీ :

"సమస్త మనుష్యులకు రక్షణ కరమైన దేవుని కృప ప్రత్యక్షమాయెను" (తీతు 2:11). గాని అందరు రక్షింపబడరు. "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది, దాని ద్వారా ప్రవేశించు వారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే" (మత్త 7:13 - 14). కృప అందరికీ ప్రత్యక్షమయ్యింది. అది రక్షణను అందరికీ సాధ్యపరచింది. అయితే దేవుడను గ్రహించు ఈ గొప్ప వరమును అందరు ఉపయోగించుకొనరు.

దేవుని మహోచిత కృప వలన క్రీస్తు అందరి కొరకు మరణించెను గనుక కృప అందరికీ లభించును (హెబ్రీ 2:9). పౌలు తిమోతికి వ్రాయుచు తాను పాపులలో ప్రధానుడనని చెప్పుకొనెను. అతడు పూర్వము దూషకుడు, హింసకుడు క్రీస్తు నామమునకు కీడు తలపెట్టినవాడు. అయితే తన అపారమైన కృపను చూపుచు దేవుడు పౌలును రక్షించెను. మనుష్యులు తమ విపరీతమైన పాపములకు క్షమాపణ క్రీస్తు కృప వలన పొందగలరని దీని వలన వ్యక్తమగుచున్నది.

### రక్షింపబడినప్పుడు మనం మారాలి.

కృపవలన రక్షింపబడడం అంటే ఏదో చవకబారు కృపయని బేషరతుగా లభించేదని తలంచవద్దు. పాపులందరు రక్షింపబడ వచ్చును. అయితే వారు తమ జీవితాలను మార్చుకొనలేకపోతే రక్షింపబడజాలరు.

మనము భక్తిహీనతను ఇహలోక సంబంధమగు దురాశలను విసర్జించాలని కృప మనకు బోధించుచున్నది. కృప ద్వారా రక్షింపబడుట అంటే అర్థరహితమగు దురాశలను విసర్జించి జీవించాలి. దేవుని సహాయము వలన మనం మారగలము. మనం మారాలని ఆయన కోరుచున్నారు.

మనం తప్పుచేయడం మానివేయుట మాత్రవే కాదు గాని మార్పు చెందిన జీవితాన్ని జీవించాలని కృప కోరుచున్నది. మనము స్వస్థ బుద్ధితోను, నీతితోను భక్తితోను బ్రుతుకుచుండవలెనని కృప కోరుచున్నది.

## ఎదురు చూడడానికి కృప వీలు కలిగించును :

క్రీస్తు యొక్క రాక కొరకు మనము భయముతో గాక సంతోషముతో ఎదురు చూడాలని దేవుడు కోరుచున్నాడు.

క్రీస్తు రాకడ శుభప్రదమైన నిరీక్షణయని, మహాదేవుడును మన రక్షకుడునైన క్రీస్తు యొక్క ప్రత్యక్షత కొరకు మనము ఎదురుచూచుచుండవలెనని పౌలు చెప్పాడు.

కృప యొక్క వీక్షణతో మన జీవితాలను మనమే చూచుకొనుట కష్టతరంగా యున్నది. ఆయన వచ్చినప్పుడు తీర్పు దృక్కోణంతో మనలను చూచి పరలోకమునకు అనర్హులమని ప్రకటిస్తాడేమోనని భయంతో వున్నాం. అయితే మనం పది లక్షల సంవత్సరాలు బ్రతికినా పరలోకానికి అర్హులం కాలేము. మనం ఎంత చేసినా మన నీతి క్రియలన్నీ మురికిగుడ్డలే. అయితే ఆయన మరల వచ్చినప్పుడు పవిత్రపరచు యేసు రక్తమును బట్టి, దేవుని కృపవలననే మనం రక్షింపబడుదుము, పరలోకం చేరుకొందుము.

అనుదినం ఆయనకు సన్నిహితంగా మనం జీవించుట ఆశ్చర్యం కాదా? ఆయన రాకకొరకు వీక్షిస్తు యోహాను వలె "ప్రభువైన యేసూ రమ్ము" అన్ని పలుకగలిగితే మంచిది కాదా? ఆయన రాకను మనం సంతోషంతో ఎదురుచూడాలని ఆయన కోరుచున్నారు.

## మనం ప్రత్యేకులమని కృప యొక్క అర్థం :

మనలను కొనడానికే క్రీస్తు తన్నుతాను అప్పగించుకొన్నారు. ఆయన మనలను విమోచించారు. అంటే ఘోరమైన పాప బానినత్వం నుండి ఆయన మనల్ని విడిపించారు. ఇప్పుడు ఆయన కొరకు స్వతంత్రులుగా మనం జీవించనెంచుకోవాలి. లేదా సాతాను సంకెళ్ళను మరల

తగిలించుకొని స్వేచ్ఛాయుతంగా దాని దాసత్వము చేయాలి.

క్రీస్తు మనలను తన కోసరము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మన కొరకు అర్పించుకొనెను.

ఈ లోకమంతా దేవునికి చెందినదే. గాని ఒక ప్రత్యేకరీతిగా క్రైస్తవులు దేవునికి చెందినవారు. మనం ఆయన ప్రత్యేకమైన సొత్తు. అయితే మనలను ప్రత్యేకపరచున దేదో గమనించు : మనము సత్ క్రియల యందాసక్తి గలవారమై యుంటే ప్రత్యేకంగా యున్నవారగుదుము. దేవుని యొక్క ప్రత్యేక ప్రజలం అనే తలంపు ఎంత గొప్పదో!

కృపయొక్క వర్తమానమును మించిన మనోహర వర్తమానం ఇంకోటి యుండదు. దాని ద్వారానే మనందరం రక్షింపబడుదుము. అయితే రక్షింపబడిన వారి నుండి యేమీ కోరనిదని కృపామార్గమును గూర్చి పొరబడ వద్దు. ఒక్కోసారి మన రక్షణలో కృపయొక్క పాత్రను అపార్థం చేసికొంటాము. అట్లు కారాదు.

-లియోన్ బార్న్స్

# Can God Have a Son?

Sometimes people try to bring God down to the human level. They say, "God was not married; therefore He could not have a son." But we must remember that the Creator of the universe in not limited in any way. In fact, the Scriptures say. "...With God all things are possible."

So. Yes... if God chooses to certainly it is possible. In luke 1:35, the virgin Mary was told, "The Holy Spirit will come upon you, and the power of the highest will overshadow you: therefore, also, that Holy One who is to be born will be called the Son of God."

Why was this Holy One born as the Son of God? ...when the fullness of the time had come, God sent forth His Son, born of a woman... to redeem those who were under the law, that we might receive the adoption as sons." (Galatians 4:4,5)

How marvelous that through the sonship of Christ, we are sons!

**Next : Are all good people childred of God?**

# మారు మనస్సు పొందినట్లు మనకేలాగు తెలియును?

## (How can we know we have Repented?)

O.P. BAIRD

మానవులందరు పాపము చేసినందున అందరు మారు మనస్సు పొందవలెనని దేవుడు కోరుచున్నాడు (రోమా 3:23). పాపము చేసిన వారు మారు మనస్సు పొందకపోతే అందరు నశించెదరు. దీనిని దేవుని వాక్యము మనకు 2 పేతురు 3:9లో తెలియజేయుచున్నది.

"కొందరు ఆలస్యమని యెంచుకొను నట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచూ మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు".

మారు మనస్సు అనగా పాపము విషయమై దుఃఖించుట కాదు. గాని సరియైన దుఃఖము ఒకని మారుమనస్సు పొందుటకు నడిపించును. "దైవ చిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమై మారుమనస్సును కలుగ జేయును. ఈ మారు మనస్సు దుఃఖము పుట్టించదు. అయితే లోక సంబంధమైన దుఃఖము మరణము కలుగ జేయును" (2 కొరింథీ 7:10).



తాను చేసిన పాపమును గూర్చి బాధననుభవిస్తున్న ఒకడు దుఃఖాన్ని కలిగి యుంటే అది లోక సంబంధమైన దుఃఖము. గాని అతనికి దైవ చిత్తానుసారమైన దుఃఖము వుంటే అతడు పాపాన్నే ద్వేషిస్తాడు. దేవుని ప్రేమిస్తాడు.

ప్రవర్తనలో మార్పు మారు మనస్సు కాదు. గాని మారు మనస్సు ప్రవర్తనలో పరివర్తన కలిగించును. యేసు ఇట్లు చెప్పెను. "మీకేమితోచుచున్నది? ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. అతడు మొదటి వాని యొద్దకు వచ్చి కుమారుడా, నేడు పోయి

ద్రాక్ష తోటలో పనిచేయమని చెప్పగా వాడు పోను అని యుత్తరమిచ్చెను గాని పిమ్మట మనస్సు మార్చుకొని పోయెను. అతడు రెండవ వాని యొద్దకు వచ్చి ఆప్రకారమే చెప్పగా వాడు, అయ్యా పోదుననెను గాని పోలేదు" (మత్త 21:28-29). వీరిలో మొదటివాడు మొదట మారు మనస్సు పొంది పిమ్మట పనికి వెళ్లెను.

అందువలన దేవుని సంబంధమైన దుఃఖము వలన కలుగు హృదయ పరివర్తన మారు మనస్సు అని మనం గ్రహించుకో గలం. హృదయం ప్రవర్తనను నిర్దేశిస్తుంది. అందువలన హృదయ మార్పు పరివర్తనలో మార్పుకు దోహదం చేస్తుంది.

**మారు మనస్సుకు కొన్ని పరీక్షలు :**

మారు మనస్సుకు లేఖనార్థమైన భావము నెరిగిన తరువాత, మనం దేవుని యెడల మారుమనస్సు పొందామో లేదో యని తెలిసికొనుటకు కొన్ని విధాలుగా పరీక్షించుకోవచ్చును.

మనం మారు మనస్సు పొందితే, పాపమును ద్వేషిస్తాము. పాపమునంతటినీ ద్వేషిస్తాము. అది దేవుని దృష్టిలో హేయమైనది కనుక దాన్ని మనం అసహ్యించుకొంటాము. దేవుడు అసహ్యించుకొనే దాన్ని మనం అసహ్యించుకొంటాము.

మనం మారు మనస్సు పొందితే నీతిని ప్రేమిస్తాము ఏలయనగా అది దేవుని సంతోషపరచును. దేవుడు ప్రేమించే దాన్ని మనం ప్రేమిస్తాము.

మనం మారు మనస్సు పొందితే, దేవుని చిత్తానికి భిన్నంగా మనం ప్రవర్తించిన వెంటనే బహుగా దుఃఖిస్తాము.

మనం మారు మనస్సు పొందితే మనలను ప్రేమించిన దేవుని చిత్తానికి భిన్నముగా యున్న దానిని దేనినైనను చేయక నిరాకరించెదము.


మనం మారు మనస్సు పొందితే, దేవుని చిత్తాన్ని జరిగించుటకు అవసరమైన దానినంతటినీ జరిగిస్తాము.

మనం మారుమనస్సు పొందితే "నీతి కొరకు ఆకలి దప్పులు" కలిగియుందుము (మత్తయి 5:6). మనం దేవుని సత్యాన్ని ప్రేమిస్తాము. దేవుని వాక్యమే సత్యము. యేసు తన శిష్యులను గూర్చి ప్రార్థించుచు, "సత్యము నందు వారిని ప్రతిష్ఠ చేయుము, నీ వాక్యమే సత్యము" అని చెప్పారు (యోహాను 17:17). సత్యమును కనుగొనే స్థలం ఒకే ఒకటున్నది, దేవుని వాక్యంలోనే, అది బైబిలులోనే గనుక దానిని వెదకండి, వెంబడించండి.

-ఒ.పి. బెయిర్డ్

# నీవు క్రైస్తవునిగా మాత్రమే యుండవచ్చును
## (You can be Just a Christian)

Woodrow Yates



నీవు క్రైస్తవునిగా మాత్రమే యుండ
వచ్చునని
ఎన్నడైనా
తలంచావా?
అంతకు ఎక్కువ కాదు, తక్కువ
కాదు, నీవు కేవలం క్రైసవునిగా
యుండవచ్చును. ఈ లోకం అంతా
మత సంబంధముగా గందరగోళంలో
యున్నది. వివిధ డినామినేషన్ల వలె
విభజింపబడి యున్నది. అయినాసరే
నీవు క్రైస్తవునిగా మాత్రమే
యుండవచ్చును.

క్రైస్తవునిగా మాత్రమే
యుండుట అంటే పౌలు, పేతురు,
ఫిలిప్పు మొదలగువారి వలె
యేసునందు విశ్వాస ముంచడం,
ఆయనకు లోబడడం. మొదటి
శతాబ్దములో యున్న
ఆదిమక్రైస్తవుల
మాదిరి
ననుసరించడం.

అంటే నేడు ప్రబలియున్న కేథలిక్కు, ప్రొటెస్టాంటుల బోధలకు, ఉపదేశములకంటే ముందునుండి యున్న క్రీస్తు బోధ దగ్గరకు వెళ్ళుట అవసరం. దేవుడు తన సంఘానికి ఆత్మావేశముచే లిఖించబడిన క్రొత్త నిబంధన గ్రంథములో బయలు పరచిన ఆయన చిత్తము యొద్దకు మరలి వెళ్ళాలి.

క్రైస్తవ్యము ఆరంభములో వివిధ డినామినేషన్లు లేవు. ఆదిమ శిష్యులందరు ఒకే శరీరములో యుండిరి. వారు కేవలం క్రైస్తవులని మాత్రమే పిలువబడిరి (అపొ.కా 11:26). వారు వివిధ విశ్వాస ప్రమాణముల ననుసరించలేదు గాని పరిశుద్ధులకు ఒక్కసారి అప్పగింపబడిన బోధను అనుసరించారు (యూదా : 3). మొదట్లో నోటిమాట ద్వారాను, తదుపరి పరిశుద్ధాత్మచే నడిపింపబడిన దైవజనులు ద్వారా లిఖిత పూర్వకముగాను యున్న క్రొత్త నిబంధన ఒక్కటి మాత్రమే వారి విశ్వాసమునకు కార్యాచరణకు మూలమాయెను (2 పేతురు 1:21). నేడు మనకును అదే క్రొత్త నిబంధన యున్నది. గనుక మొదటి శతాబ్ధములో యుండిన క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని నేడు మనమును పునరుద్ధరించగలము.

యేసు ఒకే ఒక్క సంఘమును నిర్మించెను. సువార్తకు ఎవరులోబడినా వారిని దేవుడు ఏశాఖకు చెందని ఈ సంఘముతో చేర్చుచుండెను (మత్తయి 16:18 అపొ.కా.2:47). నేడు నీవు యేసు ప్రభువు నందు విశ్వాసముంచి (యోహాను 8:24) నీ పాపముల విషయమై మారు మనస్సు పొంది (లూకా 13:3), యేసే దేవుని కుమారుడని మనుష్యుల ఎదుట ఒప్పుకొని (మత్తయి 10:32; రోమా 10:9-10), పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిన యెడల నేడు నీవును అదే సంఘముతో చేర్చబడదువు (అపొ.కా. 2:38;మత్త 28:19; అపొ.కా. 22:16; రోమా 6:3-5).

క్రొత్త నిబంధన యిచ్చు ఈ సూత్రములను పాటించుచు నీవు సూక్ష్మముగా క్రైస్తవునిగా ఎందుకు వుండరాదు? క్రీస్తు సంఘములోనే యుంటూ ఏ డిమినేషన్ లోను లేకుండా నీవు మీ సమాజములో ఎందుకు సేవ చేయరాదు?

-వృద్రో యేట్స్.



# ఒక మతాన్ని ఎంచుకొనుట
## (Choosing a Religion)
G.F. Raines

ఒక గృహిణి కిరాణా సరుకులను ఎంచుకొనునట్లు తమకు కావలసిన సంఘాన్ని కూడా వారి అనుకూలతను బట్టి సంఘాలను ఎంచుకోవచ్చని మతశాఖల బోధలను బట్టి కొందరు తలంచుదురు. ఆయా సంఘాల సైజును బట్టి, ప్రాబల్యతను బట్టి లేదా వారి యింటికి ఫలానా సంఘము దగ్గరగా యుండు టను బట్టి తాము వాటిని ఎంచుకొన్నట్లు డినామినేషనుల సంఘస్థులు సాధారణంగా చెబుతారు.

వినోదము కొరకు అనేకులు చాలా దూరం ప్రయాణిస్తారు గాని దేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించుటకు ఒక్కమైలు దూరము కూడా వెళ్లరు. "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెనని" యేసు చెప్పెను(యోహాను 4:24).

ప్రజలు తమకిష్టమైన సంఘమును ఎంచుకొనునట్లు యేసు అనేక సంఘాలను కట్టలేదు. "నేను నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని" ఆయనే చెప్పెను (మత్తయి 16:18).

"సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు, ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యత కలుగు నిమిత్తము, ఆయన ఆదియై యుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" అని అపో.పౌలు చెప్పెను (కొలస్స 1:18). మరియు "అవయవములు అనేకములైనను శరీర మొక్కటే" యని అతడు చెప్పెను (1 కొరింథీ 12:20).

దేవుని వాక్యాన్ని మీరు శ్రద్ధగా చదువవలెనని మిమ్మును వేడుకొను చున్నాను. ముఖ్యముగా అపొస్తలుల కార్యముల గ్రంథము, పౌలు పేతురు, యోహాను, యాకోబు, యూదా వ్రాసిన పత్రికలు చదవాలని కోరుచున్నాను. వాటిని చదివి డినామినేషన్లుకు చెందని క్రీస్తు సంఘమును తప్పమరి దేనిని అంగీకరించ రాదని హెచ్చరించు చున్నాను. ఏలయనగా "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కారమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించు టకును, ఖండించు టకును తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయు టకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమో 3:16-17).

అంత్యదినమందు అందరికిని తీర్పు తీర్చు దేవుని గ్రంథము, "ఒకని యెదుట సరియైనగా కనబడు మార్గము కలదు అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును" అని చెప్పుచున్నది (సామె 14:12).

"పరలోక మందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్కయు పెల్లగింపబడును" అని మన ప్రభువైన యేసు క్రీస్తు చెప్పిన మాటను మనం ఎన్నడు మరచిపోరాదు (మత్త 15:13).

- జి.యఫ్, రెయిన్స్.

# ఇప్పుడే చేరండి!
## (Enlist Now!)
Gordon Hogan

స్త్రీ పురుషులు ఆత్మీయసైన్యములో చేరాలని దేవుడు పిలుచు చున్నారు. ఆ సైన్యమునకు ఆయన కుమారుడే సైన్యాధి పతి. దేవుని ఆత్మీయసైన్యమయిన క్రీస్తు సంఘము ఎవరినీ చంపదు. నాశనం చేయదు గాని ఇష్టపడిన నమ్మకమైన సైనికులకు సంతోషము, పరిపూర్ణ సంతృప్తి, ప్రయోజన కరమైన పరిచర్య మరియు నిత్య జీవితము అందించును.

గాని మొదట అందులో చేరాలి! ఏలయనగా విరోధియైన అపవాది ఎవని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. అందువలన ఆత్మీయసైన్యంలో చేరడం అత్యవసరం. ఆయన సైన్యములో చేరువాడు సైన్యాధిపతియగు యేసే దేవుని కుమారుడని నమ్మాలి, ఆయన యందు హృదయ పూర్వకముగా విశ్వాసముంచాలి (యోహాను 5:24;6:29;8:24). యేసును గూర్చి బహిరంగముగా అతడు ఒప్పుకొనాలి. (రోమా 10:9-10). మారు మనస్సు పొంది ఆయన తట్టు తిరగాలి (అపో.కా. 2:38; లూకా 13:3), మరియు అతడు బాప్తిస్మము పొందాలి (అపో.కా. 2:38; మార్కు 16:16; గలతీ 3:26-27).

క్రీస్తు సైనికులకు క్రూరుడైన, దుష్టుడైన విరోధి సాతాను వున్నాడు. అందువలన క్రీస్తు సైనికులు నీతిని పరిరక్షించుటకు గాను తగిన రీతిగా పూర్తిగా సిద్ధపడి యుండాలి. ఆ సిద్ధపడే విధానాన్ని అపొస్తలుడు దిగువ వర్ణించి యున్నాడు;

“తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయన యందు బలవంతులై యుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులుగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతోకాదు గాని ప్రధానులు తోను, అధికారులతోను ప్రస్తుత అంధకారసంబంధమగు లోకనాధులతోను, ఆకాశ మండల మందున్న దురాత్మల సమూహముతోను పోరాడు చున్నాము. అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తమును నెరవేర్చిన

వారై నిలువబడుటకు శక్తిమంతు లగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించు కొనుడి. ఏలాగననగా మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొని నీతియను మైమరువు తొడుగుకొని పాదములకు సమాధాన సువార్త వలనైన సిద్ధ మనస్సను జోడు తొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతు లగుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణ మును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించు కొనుడి. ఆత్మవలన ప్రతి సమయ మందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపనము చేయుచు మెలకువగా ఉండుడి" (ఎఫెసీ 6:10-18).

ప్రభువు సైన్యములో యున్న ప్రతిసైనికుడు ప్రతి రోజు ప్రతి ఘడియలోను అప్రమత్తుడై విధిని నిర్వర్తించువాడై యుండ వలెను!

- గోర్డన్ హోగన్



# Jesus, friend of sinners

Jesus, friend of sinners,
Be a friend to me:
I am weak and weary:
Let me lean on Thee.

Jesus, perfect teacher,
Help me learn Thy ways,
Guide my feeble footsteps
To Thy holy praise,

Jesus, loving shepherd,
Guard my wand'ring soul,
May I follow meekly
Under Thy control.

Jesus, foe of evil,
Help me win the fight:
May Thy weapons conquer
All that hates the right

Jesus, Lord of Glory,
Hear this earnest plea:
After Life's brief story.
Take me home to Thee.

- Norman Gipson

# ఆత్మల పరీక్ష

## (A Test of Spirits)

*-Ray Hawk*

మొదటి శతాబ్ధపు సంఘములో అద్భుత వరములున్నా సమయంలో కొందరు అబద్ధ బోధకులు వారికిని అట్టి వరము లున్నాయని చెప్పుకొనే వారు. ఈ రోజు కూడా ఆ వరములు కలిగి యున్నామని చెప్పుకొను వారునుయున్నారు. 1యోహాను 4:1లో దేవుడిట్లు చెప్పారు: "ప్రియులారా అనేకమైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళి యున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.''

అబద్ధ బోధకులను పరీక్షించుటకు పరిశుద్ధాత్ముడు అనుమతి నిచ్చిన యెడల, 21వ శతాబ్ధములో కూడా అద్భుత వరములు కలిగి యున్నామని చెప్పుకొను వారికి కూడా ఆ పరీక్షయే వర్తించును. ఆ పరీక్షను బట్టి ఆ బోధకుడు సత్యము చెప్పుచున్నాడో లేదో మనకు తెలియును.

పౌలు యొక్క అపొస్తలత్వమును కొందరు ప్రశ్నించినప్పుడు, "ప్రభువు నందు నా అపొస్తలత్వమునకు ముద్రగా ఉన్నవారు మీరే కాదా?'' యని అతడు కొరింధులోని సంఘమునకు తెలియజేసెను (1 కొరింధీ 9:12). క్రైస్తవుల తలమీద చేతులుంచి అద్భుతవరములు వారు పొందగల్గునట్లు చేయగల శక్తి అపొస్తలులకు మాత్రమే యుండెను (అపొ.కా.8.17,18). పౌలు కొరింధులో సువార్త ప్రకటించెను గనుక వారిలో కొందరు ఆవరములను అతనినుండి పొంది యుండిరి (అపొ.కా. 18:1). వారికి అట్టి వరము లుండినందున అతడు యేసుక్రీస్తు యొక్క అపొస్తలుడని వారికి నిరూపించబడెను.

తమకు లేకపోయినా సరే కొందరు అద్భుత వరము కలిగి యున్నామని చెప్పుకొను చున్నారని పౌలుకు తెలియును. యిట్టి వరములు కలిగి యున్నామని చెప్పుకొను వారు సత్యమును చెబుతున్నారో లేదో తెలిసికొనుటకు పరిశుద్ధాత్ముడు అతనికి ఒక పరీక్ష నిచ్చెను. గనుక అతడిట్లు చెప్పెను. "ప్రభువు చిత్తమైతే త్వరలోనే మీ యొద్దకు వచ్చి ఉప్పొంగుచున్న వారి మాటలను కాదు వారి శక్తినే తెలిసి కొందును. దేవుని రాజ్యము మాటలతో కాదు, శక్తితోనే యున్నది'' (1 కొరింధీ 4:19, 20).

ఒకడు తనకిష్టమొచ్చిన సంగతులు ఆరోపించుకొనవచ్చును. అయితే అట్టి ఆరోపణలు అద్భుతములు కావు. అద్భుత వరములు నేడు కలిగి యున్నామని చెప్పుకొను వారు పౌలు యొక్క పరీక్ష నెదుర్కొనుటకు నిరాకరింతురు. తాము అద్భుతము చేసి చూపించుటకు బదులు తమకు అద్భుత వరములున్న వని చెప్పుకొనుట తోనే వారు

తమసమయాన్ని వెల్ల బుచ్చుదురు.

ఒకనికి అట్టిశక్తి యుంటే దాన్ని నిరూపిస్తాడని పౌలు చెప్పాడు. అతడు అబద్ధికుడైతే యేమీ చేయలేడు. నేను వ్యక్తిగతంగా యిట్టి అనేక బోధకులను సవాలు చేసాను. అలా సవాలు చేసినందుకు నన్ను నిందించుట తప్పవారిలో ఎవడును పౌలు గారి పరీక్షకు తల వొగ్గలేదు. పరిశుద్ధాత్ముడే ఆ పరీక్షనిచ్చాడు, గాని వారిలో అందరు దానిలో ఫెయిల్ అయ్యారు. ఓడిపోయారు.

ఎవడైనా తాను పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందానని అద్భుత కార్యము చేయుగలనని చెప్పకొనుచున్న యెడల అట్టివాడు తన ఆరోపణలను సూచక క్రియ చేసి నిర్ధారించాలని మీరు తప్పక కోరండి. ఎట్టి సూచక క్రియలు? "నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు కనబడును; ఏమనగా నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్త భాషలు మాటలాడుదురు, పాములను ఎత్తిపట్టు కొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయుదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురు" అని యేసు వారితో చెప్పెను. "ఈలాగు ప్రభువైన యేసు వారితో మాటలాడిన తరువాత పరలోకము నకు చేర్చుకొనబడి దేవుని కుడి పార్శ్వ మున ఆశీనుడయ్యెను. వారు బయలుదేరి వాక్యమంతటా ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి వెనువెంట జరుగు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచు చుండెను. ఆమేన్" (మార్కు 16:17-20).

అద్భుత వరములున్నాయని చెప్పుకొనే వానిలో ఈ సూచనలు కనబడని యెడల దేవుడతనిలో లేడని యర్థము. అట్టి శక్తి లేని యెడల అతడు అబద్ధబోధకుడే. ఈ రకమైన బోధకులు ఎన్నడు ఒక త్రాచు పామును పట్టుకొనరు. వారిలో ఎవడు విషాన్ని యిచ్చినా త్రాగడు. అనేకులను పరీక్షించాను గాని వారిలోఎవడు వీటి జోలికి పోలేదు. సరిగదా నాతో కలిసి నిజంగా రోగియైన వానిని స్వస్థత పరచు నిమిత్తం ఆసుపత్రికి రమ్మంటే ఒక్కడు కూడా రాడు. వారిలో ఏ ఒక్కడు తాను నేర్చుకోలేని వేరొక భాషను మాట్లాడలేడు.

పరిశుద్ధాత్ముని పరీక్షను ఎదుర్కొనుటకు ఈ బోధకులు నిరాకరించినందున వారు అబద్ధ బోధకులని రుజువగుచున్నది. మార్కు 16:17-18లో యున్న సూచనలు వారిలో కనబడనందున దేవుడు వారితో లేడని రుజువగుచున్నది. ఏలయనగా తన నిజసేవకునితో దేవుడు ఎల్లప్పుడు యుంటారు. అద్భుత శక్తి, వరములు కలిగియున్నానని చెప్పుకొనువాడు, వాటిని కనబరచుట ద్వారా నిరూపించుకొనుటకు ప్రయత్నించును. ఇష్టపడును.

-రేహాక్


# ఆరాధనలో వాద్య సంగీతము దేవుని వలన కలిగెనా? లేక మానవుని వలన కలిగెనా?

## (Instrumental music in worship from God or Man ?)

*Ken Tyler*

ఈ ప్రశ్నకు జవాబును కనుగొను విధానము ఒకే ఒక్కటి యున్నది. క్రొత్త నింబంధన యొద్దకు వెళ్లి మొదటి శతాబ్దపు క్రీస్తు సంఘారాధనలో వాద్య సంగీతము ఉండెనో లేదో తెలిసికొంటే సరిపోతుంది. మన ప్రశ్నకు జవాబుగా క్రొత్త నిబంధనలో కనీసము పది లేఖన భాగములున్నవి.

ఈ లేఖన భాగములను ప్రతి దానిని జాగ్రత్తగా గమనించుదము.



1. ''అంతట వారు కీర్తన పాడి ఒలీవల కొండకు వెళ్లిరి'' (మత్తయి 26:30)

2. మార్కు 14 : 26లో కూడ యివే మాటలు వ్రాయబడినవి.

3. ''అయితే మధ్య రాత్రి వేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి, ఖయిదీలు వినుచుండిరి'' (అపొ. కా.16:25)

4. ''ఈ హేతువు చేతను అన్యజనులలో నిన్ను స్తుతింతును; నీ నామ సంకీర్తనము చేయుదును'' (రోమా 15:9)

5. ''కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును, ఆత్మతో పాడుదును మనస్సుతోను పాడుదును'' (1 కొరింథీ 14:15).

6. "ఒకని నొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుచు మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుడి" (ఎఫెసీ 5:19)

7. "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు బుద్ధి చెప్పుచు కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింప నియ్యుడి" (కొలస్స 3:16)

8. "ఈ హేతువు చేతను.....నీ నామమును నా సహోదరులకు ప్రచుర పరతును సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును" (హెబ్రీ 2:12)

9. "కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించు దము" (హెబ్రీ 13:15)

10. "మీలో ఎవనికైనను శ్రమ సంభ వించెనా? అతడు ప్రార్థన చేయవలెను; ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను" (యాకోబు 5:13).

ఈ వచనములను చదివిన తరువాత మంచి మనసు గల ప్రతివాడు క్రొత్త నిబంధనలో పాటలు పాడుటను (గాత్ర సంగీతమును) గూర్చి మాత్రమే మనం చదువ గలమని అంగీకరించును. సంఘారాధనలో పియానోగాని, డ్రమ్మ్, కంజరి మొదలగు వాద్యములను గూర్చిన లేఖన భాగములు గాని ఎక్కడా మనకు కనబడవు. దీనికి కారణం చాలా సూక్ష్మం: క్రీస్తు సంఘములు ఆరాధనలో ఎన్నడు వాద్యముల నుపయోగించలేదు! ఆదిమ క్రైస్తవులు కేవలం పాటలు పాడిరి, అందువలన క్రైస్తవారాధనలో వాద్యసంగీ తము దేవుని వలన గాక మానవుని వలన మాత్రమే కలిగెనని మనము గ్రహించుకొన గలము. నిజానికి క్రీస్తు సంఘము స్థాపించ బడిన కొన్ని వందల సంవత్సరముల తరువాతనే క్రైస్తవారాధనలోనికి వాద్యములు చేర్పించబడినవి. క్రీస్తు శకము 670వ సంవత్సరములో మొట్టమొదటి 'ఆర్గన్' అనువాద్యము ఆరాధనలో ప్రవేశపెట్ట బడెను. పోప్‌వైటాలియన్ అనుతడు దీనిని ప్రవేశపెట్టగా రోమన్ కేథలిక్ సంఘములో చీలిక లేర్పడెను. అందువలన వెంటనే అది నిర్మూలించబడెను. అయితే క్రీస్తు వచ్చిన 800 సంవత్సరముల తరు వాత 'ఆర్గన్'

అనువాద్యము రోమన్ కేథలి క్కుల గుడులలో కొంత ప్రతిఘటన తోనే మరల ప్రవేశపెట్టబడెను. తత్ఫలితముగా ఉద్భవించిన గ్రీక్ ఆర్థోడాక్స్ సంఘము నేటికిని వాద్యములు వినియోగించరు.


యేసు క్రీస్తు స్థాపించిన సంఘములో వాద్యములు ఎన్నడు వినియోగింపబడలేదని మనం ఇట్టే తెలిసిన కొనగలము. క్రొత్త నిబంధన దానికి అనుమతి నియ్యలేదు. క్రీస్తు వచ్చిన అనేక వందల సంవత్సరముల తరువాతనే వాద్యములు ప్రవేశపెట్టబడెనని ప్రపంచ చరిత్ర కూడా చెప్పుచున్నది.

ఆరాధనలో వాద్య సంగీతమును పోత్సహించువారు తరుచు ఒక వాదన చేస్తారు. ఈ వ్యాసాన్ని ముగించక ముందు దాన్ని పరిశీలించగోర్తాను. "పాత నిబంధన కాలంలో వాద్యములు వినియోగిం చారు కదా?" యని తరుచు వారు వాదిస్తారు. అవును తప్పక వారు వినియోగించారు అని జవాబిస్తాను. ఉదాహరణకు 150వ కీర్తనలో దేవుని స్తుతించుటకుగాను అనేక వాద్యములు అక్కడ చెప్పబడి యున్నవి. అయితే పాతనిబంధనలో చెప్పబడినంత మాత్రాన వాటిని క్రొత్త నిబంధన ఆరాధనలోకి తేవాలని ఎక్కడాలేదు. మీరు పశుబలులను, సాంబ్రాణి పొగలను ఎందుకు అర్పించరు? అని వారినడిగినప్పుడు "సాంబ్రాణి పొగలు, పశుబలులు పాత నిబంధన ఆరాధనలోనివి గదా?" యని వారు తిరిగి జవాబిస్తారు.

వారి జవాబు ఖచ్చితంగా కరెక్టే ఏలయనగా మనం మోషేధర్మ శాస్త్రకాలములో జీవించుట లేదు (రోమా 7:47; 2 కొరింథీ 3:7-11; కొలస్స 2:14). నేడు ఆరాధనలో మనం యేమి చేసినా అది క్రీస్తు చట్టమగు క్రొత్త నిబంధనలో కనబడాలి. క్రైస్తవారాధనలో పశుబలులకు, సాంబ్రాణి పొగలకు దేవుని గ్రంథములో ఎంత అనుమతి యున్నదో వాద్యములకు కూడా అంతే యున్నది.

మొదటి శాతాబ్దపు సంఘములో వాద్యములు కనబడవు. క్రైస్తవులు పాటలు పాడాలని ఆజ్ఞాపింపబడ్డారు. దేవుని మార్గముతోనే మనం సంతృప్తి జెందాలి. "దేవుడు ఆత్మగనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించ వలెనని" యేసు చెప్పెను (యోహాను 4:24).

-కెన్ టైలర్



# అపాయకరమైన కాలములు

## (Perilous Times)

*-Wayne Barrier*

"అంత్య దినములలో అపాయ కరమైన కాలములు వచ్చునని తెలిసి కొనుము" (2తిమోతి 3:1).

అపో.పౌలు ఈ లేఖను తిమోతికి వ్రాస్తూ రాబోవు దినములను గూర్చి హెచ్చరించుటకు ప్రయత్నించాడు. పరిశుద్ధాత్ముడు తన దీర్ఘ దృష్టితో నేడు మనలను కూడ హెచ్చరింప బూనుకొన్నారు. 2 తిమోతి 3:2-5లో ఆయన మనలను ఈ లాగు హెచ్చరించు చున్నారు. "ఏలాగనగా మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షులు, బింకములాడు వారు, అహంకారులు, దూషకులు తలిదండ్రులకు అవిధేయులు, కృతజ్ఞత లేనివారు అపవిత్రులు, అనురాగ రహితులు, అతి ద్వేషులు, అపవాదకులు అజితేంద్రియులు, క్రూరులు సజ్జన ద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు దేవుని కంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు, పైకి భక్తిగలవారివలె ఉండియు దానిశక్తిని ఆశ్రయించని వారునై యుందురు. ఇట్టి వారికి విముఖుడవై యుండుము."

ఈ వచనములలో వర్ణించబడిన ప్రజలను మనం ఎరుగుదుము. వారు ప్రతిచోట యుంటారు. బహుశా అన్ని కాలాల్లోను యుంటారు. గాని యిది వరకటి కంటే నేడు ఎక్కువ యున్నట్లగుపడు చున్నది. వారిని లోకంలోనే గాక సంఘం లోను కనుగొంటాము. లోకంలోను సంఘములోను యున్న సమస్యలకు వారే కారణం. వారు "ఎల్లప్పుడును నేర్చుకొనుచున్నను", సత్యవిషయమైన అనుభవజ్ఞానమును ఎప్పుడును పొందలేని వారని" 2 తిమోతి 3:7లో చెప్పబడి యున్నది.

"ఇట్టి వారికి విముఖడవై యుండుము" అని పౌలు తిమోతికి సలహానిచ్చాడు. మనం కూడా దాన్ని మన్నించాలి.

మొదటిగా, వీరి వలె మనం ఉచ్చులో పడిపోకుండా మన జీవితాలను గూర్చి జాగ్రత్తగా యుండాలి. ఈ జీవితం అంతటిలోను మనలను నడిపించుటకు మనం దేవుని వాక్యమును వినియోగించాలి. 2 తిమోతి 3:10-17లో పౌలు ఇట్లనుచున్నాడు.

"అయితే నీవు నాబోధను, నాప్రవర్తనను నా ఉద్దేశ్యమును నా విశ్వాసమును నా దీర్ఘశాంతమును నా ప్రేమను నా ఓర్పును, అంతియొకయ, ఈకొనియ లుస్త్ర అను పట్టణములలో నాకు కలిగినట్టి ఉపద్రవములను తెలిసికొనిన వాడవై నన్ను వెంబడించితివి. అట్టి హింసలను సహించితిని గాని వాటన్నిటిలో నుండి ప్రభువు

నన్ను తప్పించెను. క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రతుక నుద్దేశించువా రందరు హింస పొందుదురు. అయితే దుర్భలులును వంచకులును ఇతరులను మోసపరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు. క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తి గల పరిశుద్ధ లేఖనములను బాల్యము నుండి నీ వెరుగుదువు గనుక నీవు నేర్చుకొని రూఢియని తెలిసి కొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటియందు నిలకడగా యుండుము. దైవ జనుడు సన్నద్ధుడై ప్రతిసత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవా వేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును. తప్పు దిద్దుటకును నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది.''

రెండవదిగా, ఈ అపాయ కాలము లను బట్టి బోధకుల కొక బాధ్యత యున్నది. తన బాధ్యతను గుర్తింపక, తగిన రీతిగా పనిచేయక యుండిన బోధకులు నేటి కాలపు అపాయ కాలములకు కారణమై యున్నారు. అనేక సంఘాలలో బోధకులు బోధించుట లేదు. వారు తమ విధిని మాత్రమే నిర్వర్తించు చున్నారు. బోధకుని పనిని గూర్చి 2 తిమో 4:1-5లో పౌలు ఇట్లు చెప్పాడు.

"దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను ఆయన ప్రత్యక్షత తోడు, ఆయన రాజ్యము తోడు నేను ఆన బెట్టి చెప్పున దేమనగా వాక్యమును ప్రకటింపుము. సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘ శాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము, బుద్ధి చెప్పుము. ఎందుకనగా జనులు హిత బోధనుసహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి ఇయ్యక కల్పనా కథలవైపుకు తిరుగు కాలము వచ్చును. అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము; శ్రమపడుము, సువార్తికుని పనిచేయుము. నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము.''

అపాయ కాలములలో అనేక ఆత్మలు నాశనమగును, అనేక గుండెలు బద్దలగును, ఈ కాలములు హానికరమైనవి. గాని మనం వాటిని జయించ గలము, జీవించగలము. 2 తిమోతి 4:7-8లో పౌలు చెప్పిన మాటను బట్టి అందరు జయించ గలరని గ్రహించుకోగలము.


"మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని విశ్వాసము కాపాడు కొంటిని. ఇక మీదట నా కొరకొక నీతి కిరీట ముంచబడి యున్నది. ఆ దినమందు నీతి గల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండా తన ప్రత్యక్షతను అపేక్షించు వారందరికిని అనుగ్రహించును.''

- వేయిన్ బేరియర్.

*It Helps to Enrich Your*

# BIBLE WORD POWER

BY : FENTER NORTHERN




Are you sure you are understanding the richest meaning of the Bible? Test your comprehension of the following words used in the context of Romans 12:1-3. After making your choices, turn the page for the correct answers.

1. **Mercies** n. -A: benevolent gifts. B. Where compassion resides.
2. **Present** v. - A: to place in close view. B: A gift. C: military review. D: to answer a roll call.
3. **Living** v. A: breathing. B:conscious C: active; not passive. D: not dead.
4. **Sacrifice** n. - A: Slay illicit desires and offer a clean conscience to God. B: Kill an animal. C: to do without. D: Give a contribution to the church.
5. **Holy** adj.- A: complete: B: fellowship with God. C: Clean - being without a spot, D: truly.
6. **Acceptable** adj - A: expensive. B: excellent C:well pleasing D: approved.
7. **Reasonable** adj - A. Logical. B: spiritual devotion C: comprising. D: approval.
8. **Service** n. - A: a church worship. B: the armed forces. C: work performed for another, D: ministry performed according to the requirements of God.
9. **Conformed** v. - A: fashioned by a pattern. B: to be bent. C : to be aligned. D : molded
10. **Transformed** v. - A: to carry across a line. B: to cross over into a different state of mind. C: converted, D: become maimed.
11. **Renewing** v. - A : refinancing a note. B: refurbishing. C: change for the better. C : regret.
12. **Prove** v. - A : personally examine for gunuineness. B : offer evidence C : testify on the behalf of an innocent person. D : to place under stress.
13. **Good** adj. - A: pleasant to the taste. B : personal approval. C: the excellent nature of something as distinguished from others. D : pleasant.
14. **Perfect** adj. - A : mature, consummate virtue. B: exact. C: without sin D: adequate.
15. **Will** n - A : a document of testament B : decree. C: without dir D: adequate
16. **Grace** v. - A favor, holy influence on one's soul B : extension on a note or insurance policy. C : to narrowly escape danger D: a prayer before meals.
17. **Soberly** v. - A : not inebriated. B. Mentally alert. C. Somber. D: to be moderate in self thinking ; sound mind.

*Answers to*

# " It helps to Enrich your Bible word Power"

1. **Mercies** - (GK. Oik-tirmos) B: Where compassion resides (her, the tender mercies. Or the emotions of God; sometimes, or the emotions of God; sometimes "bowel" in the KJV)
2. **present** - (GK. Paristime) A : To place in close view. (As a life displayed on a sacrificial altar in view of God for his inspection)
3. **Living** - (Gk,zao) C: Active, not passive. (Valid faith is always active, not just resigned, such a person is living a godly life daily.)
4. **Sacrifice** - (GK. Thusia) A .Slay illicit desires and offer a clean conscious to God.
5. **Holy** - (Gk. Hagios; akin to hognos) C: Clean - being without a spot. (As Able who offered an excellent gift, and not as Cain who offered less than best and have his offering rejected).
6. **Acceptable** - (Gk. Luarestos) C: well pleasing (because the heart has demonstrated that it is concerned with more than meeting minimal standards).
7. **Reasonable** - (Gk. Logics) B.Spiritual devotion (rendered from the heart in the spirit always with a clean conscience).
8. **Service** - (GK. Latria) D: ministry performed according to the requirements of God. (As Noah, who received grace and did all things as God told him to do; or as Enoch who walked with God.
9. **Conformed** - (Gk.suschematizo) A : Fashioned by a pattern; (in this context, be not fashioned after the pattern of the world.)
10. **Transformed** - (Gk. Metamorphose) B. To cross over into a different state of mind. (The idea in context being to take on a new character after the example of Jesus.
11. **Renewing** - (Gk. Ankainosis) C: change for the better (a change from a selfish mind to a God pleasing mind.
12. **Prove** - (Gk. Dokimazo) A : Personally examine for genuineness.
13. **Good** - (GK. Agathos) C: The excellent nature of something as distinguished from other.
14. **Perfect** - (Gk, tilios) A : Mature; consummate virtue. (Not without any imperfection, but reaching a state of weighing all decisions by God's standards and striving to walk thereby)
15. **Will** - (GK.thelma) D: The pleasure of God; what God would do through one in any given circumstance.
16. **Grace** - (Gk. Charis) A : Favor holy influence on one's soul.
17. **Soberly** - (Gk. Sophroneo) D : to be moderate in self thinking sound mind.

(Greek source : Strong's Greek Lexi con; Kittel's TWDOT & NT)

*Vocabulary Scale*

7-10 correct................................Good
11-13..............................Bible student
14-15 correct......................Bible scholar

# యేసు ఒక వాగ్దానము చేసెను

## (Jesus Made a Promise)

*-Jerry Jenkins*



రెండు వేల సంవత్సరముల క్రితము యెరూషలేముకు 120 మైళ్ళు ఉత్తరముగా యున్న హెర్మోను కొండ దిగువ భాగములో యేసు ప్రభువు తన అనుచరులకు ఒక వాగ్దానము చేసెను. "మరియు నీవు పేతురువు, ఈ బండ మీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవు" అని ఆయన చెప్పెను (మత్త 16:18). అయిదు సంవత్సరముల లోపు గానే ఆయన వాగ్దానము చేసిన సంఘము లోకములో గొప్పపేరు ప్రఖ్యాతులు గావించిన, అభివృద్ధి సంస్థవలె ఆయెను. అది నేటికిని అట్లే యున్నది.

ప్రభువు దేనిని నిర్మించెను? అదొక భౌతిక భవనం కాదు. రాజకీయ సహవాసం కాదు, సాంఘిక క్లబ్బు కూడ కాదు. అది ఆనాడు ఈనాడు కూడ ఆయన శరీరము, కుటుంబము, ఆయన రాజ్యము. ఆయన అనుచరుల యొక్క ముఖ్యఉద్దేశ్యము రక్షకుని గూర్చి, ఆయన అనుచరుల యెడల ఆయనకున్న ప్రేమను

గూర్చి ఈ లోకానికి ప్రకటించుటయే.

ఈ సంఘ సభ్యత్వము ప్రపంచములో యున్న ప్రతి స్త్రీ పురుషులకు అందుబాటులో యున్నను, దానిలో ప్రవేశింపగోరువారు కొన్ని షరతులకు లోబడాలి. అవి:

1. యేసు నందలి విశ్వాసము (యోహాను 8:24).

2. గత పాపములన్నిటి విషయమైన మారు మనస్సు (అపొ.కా 17:30)

3. యేసు యొక్క ప్రశస్త నామమును ఒప్పుకొనుట.

4. మరియు క్రీస్తు అధికారము చొప్పున పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము (అపొ.కా 2:38).

దేవుని ఈ కుటుంబము ఆరాధనలో ప్రార్థన చేతురు (1 థెస్స 5:17), పాటలు పాడుదురు (ఎఫెసీ 5:19), ప్రభు రాత్రి భోజనం నాచరింతురు (అపొ.కా. 20:7), కానుకల నిత్తురు (1 కొరింథీ 16: 1,2) మరియు దేవుని వాక్యపఠన ముగావింతురు (2 తిమో 2:15). ఈ ఆరాధన అంతయు సింపుల్‌గానే యుండును, అది గొప్ప భవంతిలో గాని లేదా ఒక చెట్టు క్రింద గాని జరిగించబడవచ్చును.

ఈ కుటుంబము తండ్రియైన దేవుని ఇష్టపూర్వకముగా జీవించును. ఆయన నామమునకు ఘనత తెచ్చుటకు ప్రతిష్టించుకొని యుండును. క్రీస్తుకూడా తండ్రియైన దేవుని సంతోషపెట్టుటకే అభీష్టము కలిగి యుండెను. "ఆయన కిష్టమైన కార్యము నేల్లప్పుడు చేయుదునని" ఆయన చెప్పెను (యోహాను 8:29). క్రీస్తు ఆదిమ క్రైస్తవుల మాదిరియై యుండెను (1 కొరింథీ 11:1). ఆయన మనందరి జీవితంలో అన్ని విషయములలో మన మాదిరియై యుండాలి.

"క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి మీరు తన అడుగు జాడల యందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను." (1 పేతురు 2:21).

- జెర్రీ జెన్‌కిన్స్

---

# God of Grace

O grant us faith, dear God of grace,
That strengthens and sustains -
A faith that reigns triumphantly
Through all our earthly pains.

Grant comfort that reveals Thy love.
Console our hearts, we pray:
God, wipe our tears, and courage give
To walk in hope each day.

O grant us peace, dear God of grace,
Peace Thou alone canst give;
That we may rest our souls in Thee.
And in Thy sweetness live.

*- Beverly J. Anderson*

# మన సహోదరు లెవరు?

## (Who Composes the Brotherhood ?)

*Maxie B. Boren*

"సహోదరులను ప్రేమించుడి"యని అపొస్తలులు క్రైస్తవులను హెచ్చరించి యున్నారు (1 పేతురు 2:17). మనం సహోదరులను ప్రేమించిన యెడల దేవుని యెదుట మన జీవితం యదార్థముగా యున్నదనే గ్రహించుకొనవచ్చును. "మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము" (1 యోహాను 3:14). నిజముగా క్రీస్తులోనికి మారినవాడు దేవుని పూర్ణ మనస్సుతో ప్రేమించు హృదయమును (1 యోహాను 4:19; మత్త 22:37) సహోదరులను నిష్కపటముగా ప్రేమించు హృదయమును సహజముగా కలిగి యుండును (1 పేతురు 1:22, రోమా 12:10).



అయితే మన ఆత్మీయ సహోదరులెవరు? అనే ప్రశ్న మనకు ఉద్భవించును. ఎవరిని క్రీస్తునందు సహోదరులని భావించవచ్చును? మన ఆత్మీయ సోదర సోదరీలు ఎవరో క్రీస్తు వారి హెచ్చరికలను బట్టి మనం నిర్ణయించుకొనుట సమంజసమే గదా. దీన్ని బట్టి మనం ప్రతివారు ఆత్మీయ సహోదరులు కాజాలరనునది స్పష్టము. అవిశ్వాసులు ఖచ్చితంగా మన సహోదరులు కాజాలరు. నమ్మనొల్లని వారు శిక్షించ బడుదురని యేసు చెప్పెను. యోహాను 3:18;8:24: మార్కు 16:16 చదువుము. నిర్దేవులు, నాస్తికులు, క్రీస్తును దేవుని కుమారునిగా అంగీకరించని మతములు వారు మొదలగు

వారిని గూర్చి ఆలోచించాము. యూదులు, హిందువులు, బౌద్ధులు, ముస్లిములు మొదలగువారు యేసు నందు విశ్వాసముంచరు. అట్టివారు క్రీస్తు సంఘస్థులకు ఆత్మీయముగా సహోదరులని భావింపబడే అవకాశము లేనే లేదు.

అంతే కాకుండ వారి అజ్ఞానము వలన, అవివేకము వలన, తిరుగుబాటు స్వభావము వలన యేసు యొక్క అధికారమునకు లోబడని వారిని కూడ మనం ఆత్మీయ సహోదరులని ఎంచలేదు. యేసు ప్రభువు చెప్పిన మాటలను గమనించుము. " ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21).

మరల ఈ వ్యాసములో మనం ఆలోచించుచున్న అంశమును గూర్చియే ఆయన ఇట్లన్నారు. "పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నాతల్లియు'' అని ఆయన చెప్పెను. (మత్తయి 12:50). పరలోకమందున్న తండ్రి తన చిత్తాన్ని బయలు పరచి మనకు తెలియ జేసెను. ప్రతి లేఖనము దైవావేశమువలననే కలిగెను ( 2 తిమో 3:16). మరియు మనం తన కుమారుని మాటలను వినవలెనని తండ్రి చిత్తమై యున్నది (మత్తయి 17:5 మత్తయి 28:18: ఎఫెసీ 1:22, 23). ఆయన తనకు విధేయులైన వారందిరినీ రక్షించును (హెబ్రీ 5:9-10). మానవకల్పిత పద్ధతులను బట్టి ఆయన నారాధించువారు చేసేదంతా వ్యర్ధమేయని మత్తయి 15:9లో ఆయనే చెప్పెను. "నేను చెప్పుమాటల ప్రకారము మీరు చేయక ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు?'' అని ఆయన అడిగెను (లూకా 6:46).

చివరిగా, క్రీస్తులో నిజమైన సహోదరులెవరనగా యేసు ఒక్కడే అద్వితీయ దేవుని కుమారుడని విశ్వసించి, ఆయనే తమ రక్షకుడని ప్రేమించి ఆయన సువార్తకు లోబడి, ఆయనకు నమ్మకముగా జీవించు వారు. వారు ఆయన ఆత్మీయశరీరమైన సంఘ సభ్యులు, దేవుని పిల్లలు, పరలోక రాజ్య పౌరులు, వారు క్రైస్తవులు. వారు ప్రేమిస్తారు, దయ గలవారు, జాలిగలవారు, క్షమించువారు, పరిచర్య చేయువారు, అసత్యాన్ని ఎదుర్కొనుచు సత్యము కొరకు ధైర్యముగా నిలుచువారు. ఆయన వెలుగులో యున్న ప్రకారము వారును వెలుగులో నడుతురు (1 యోహాను 1:7), మరియు ఆయన వాక్య ప్రకారము అన్నీ జరిగించడానికి శాయశక్తులా కృషి చేయువారు. వారే మన సహోదరులు!

- మేక్సీ బోరెన్.

# Who Am I?

*Can you identify me ? Read each clue and think carefully. If you guess my name after the first clue, give yourself a score of 100 points. If you know who I am only after the fifty clue, your score is 60, etc. when you are sure of my identity, look up the passages of scripture following each clue to verify the facts form God's word. I am a good example to follow as a Christian.*

1. 100 I Persecuted the Church Jesus established. (Acts 22:4)
2. 90 I was blinded by a light and heard a voice speaking from Heaven. (Acts 22:6,7)
3. 80 The voice said, "I am Jesus of Nazareth, whom you are persecuting." (Acts 22:8)
4. 70 For three days 1 fasted and prayed, grieved that I had been fighting God. (Acts 9.9)
5. 60 A Christian named Ananias came and said, "And now why are you waiting? Arise and be baptized, and away wash your sins, calling on the name of the Lord." (Acts 22:16)
6. 50 I became a great preacher for Jesus Christ, even teaching governors and kings, (Acts 9:15)
7. 40 I was the "apostle born out of due season", that is, I was chosen after Jesus had already been crucified, (1 Cor. 15:8)
8. 30 I was the special apostle sent to the Gentiles, "...to open their eyes and to turn from darkness to light, and from the power of satan to God, that they may receive forgiveness of sins and an inheritance among those who are sanctified by faith in Me. "(Acts 26:16-18)
9. 20 I was saved from the mob by God's providence, In the form of a Roman commander, (Acts 23:11-2)
10. 10 I said, "I have fought the good fight, I have finished the race, I have Kept the faith," (2 Timothy 4:7)

*See answer on inside back cover..*



- My Score ____________

# అన్ని సంఘములు మంచివేనా?

## (Is one church as good as Another ?)

*David Tarbet*

దీన్ని గూర్చి నీవు ఆలోచించిన యెడల దిగువ సంగతులను నీవు అంగీకరిస్తావు:

1. అసత్యమును బోధించు సంఘము సత్యమును బోధించే సంఘమంత మంచిది కాదు. " సత్యము మిమ్ములను స్వతంత్రులునుగా చేయునని" యేసు చెప్పెను (యెహాను 8:32). యేసు క్రీస్తు, ఆయన అపొస్తలులు బోధించిన సత్యమునకు భిన్నముగా బోధించు వారిని మనం తిరస్కరించాలి (గలతీ 1:8-9).

2. కొంతమట్టుకే సత్యమును బోధించు సంఘము, సర్వసత్యాన్ని బోధించే సంఘమంత మంచిదికాదు. క్రైస్తవులు దేవుని సంకల్ప మంతటిని ఆలింగనము చేసుకోవాలి (అపో.కా. 20:27). దేవుని వాక్యముతో మానవ కల్పిత పారంపర్యములు మిళితం చేయబడినపుడు దేవుని సంకల్పానికి అవరోధము కలుగును (మార్కు 7:13).

3. దేవుని రక్షణ సంకల్పాన్ని మార్చే సంఘము, ఆ రక్షణ సంకల్పాన్ని ఉన్నది ఉన్నట్లుగా బోధించే సంఘమంత మంచిది కాదు. మనలను పాపము నుండి రక్షించాలని దేవుడు చేసిన సంకల్పమంతా క్రీస్తుపైనే కేంద్రీకృతమై యున్నది. పరిపూర్ణ యాగముగా ఆయన తన ప్రాణము మన కొరకు అర్పించారు (తీతు 2:14). ఆయన సిలువ మరణమునకు స్పందిస్తు మనం ఆయన యందు విశ్వాస ముంచాలి. (యోహాను 3:16). పాపముల విషయం మారు మనస్సు పొందాలి (అపో.కా. 17-30-31), యేసే దేవుని కుమారుడని నోటితో ఒప్పుకో వాలి (మత్తయి 10:32) మరియు పాపక్షమాపణ నిమిత్తం నీటిలో ముంచ బడాలి (రోమా 6:3-4).

ఇవన్నియు గమనించిన తరువాత అన్ని సంఘములు మంచివే అని నీవు చెప్పగలవా?


- డేవిడ్ టార్బెట్

# సంఘము యొక్క వైపరీత్యము

## (The Paradox of the Church)

*Hardeman Nichols*

క్రొత్త నిబంధనలో దైవిక యేర్పాటు చొప్పున ఒక స్థానిక క్రీస్తు సంఘము స్థాపించబడినప్పుడు దానిలో పరిపూర్ణత కలిగిన వారు, పరిపూర్ణత లేనివారు కూడా యుండుట కద్దు. అది దైవిక సంస్థ గనుక దానిని మనం గౌరవించాలి, అభినందించాలి. దైవానుమతిచే ఆ సంఘము చేయు ప్రతీది దైవికమే. దేవుని వలన నైనదేదయినను పరిపూర్ణమైనదే. ఆయన పరివూర్ణ రక్షణ సంకల్పమును, పరిపూర్ణ ఆరాధన క్రమమును ఏర్పరచారు (2 తిమో 3:16-17). బైబిలు మాత్రమే ఆ సంఘము యొక్క మార్గదర్శి. అది స్వాతంత్ర్యము నిచ్చు సంవూర్ణ నియమము (యాకోబు 1:25). సంఘమునకున్న రక్షకుడు వరివూర్ణుడు. ఆయన మన ఎదుట



పరిపూర్ణ జీవితము నుంచి "నన్ను వెంబడించుడి" యని చెబుతున్నారు (మత్తయి 16:24).

అయితే ఇక్కడొక వైపరీత్యం ఉన్నది! మానవుడు పరిపూర్ణుడు కాదు, పరిపూర్ణంగా అతడు ప్రభువునను సరింపడు. సంఘములో యున్న మానవత్వము మానవులంతా అసంపూర్ణం. సంఘము పరిపూర్ణ మానవుల కొరకు నిర్దేశించబడిన దైతే అది అసంపూర్ణమైనదై యుండును. ఏలయనగా దానిలో సభ్యులుగా ఎవరు ఉండకపోదురు. ఎందువలననగా, "పాపము చేయక మేలు చేయుచుండు నీతిమంతుడు భూమి మీద ఒకడైనను లేడు" (ప్రసంగి 7:20).

దానిలో యున్న అసంపూర్ణతను ఎదుర్కొను విధానమును బట్టి దాని పరిపూర్ణత నిర్వహించబడుచున్నది. అది పాపమును నిర్లక్ష్యము చేయదు గాని దాన్ని నివారించుటకు దేవుని కృప పరిపూర్ణమైన దని విశ్వసించును. మరియు అది ప్రతిఘటించువారికి పశ్చాత్తాపపడు వారికి మధ్య నున్న వారికి బేధమును తప్పక గుర్తించాలి. దీనమనస్సు గల వారికి, బుద్ధి పూర్వకముగా గర్విష్టులకు మధ్య తేడాను గుర్తించాలి. మనుష్యులందరు అన్నిచోట్ల మారు మనస్సు పొందాలని దేవుడిప్పుడు కోరుచున్నారు (అపొ. 17:30). అసంపూర్ణులైన మానవులు తమ పాపముల విషయమై దైవ చిత్తాను సారమైన దుఃఖముతో మారుమనస్సు నొంది ఆయనను క్షమాపణ వేడుకొనిన యెడల అట్టి వారి విధేయతను బట్టి క్రీస్తు వారికి క్షమాపణను గ్రహించునని సంఘము విశ్వసించును. పరిపూర్ణులు కాని మానవులను ఆయన ఆహ్వానించు చున్నారు. ఒకడుమారు మనస్సు పొంది బాప్తిస్మము పొందినపుడు యేసు అతని పాపములు క్షమించి తన సంఘముతో చేర్చుకొనును (అపొ. కా. 2:38, 47).

మన బలహీనతల యందు బలాన్ని, దుర్బలులమైనప్పుడు ధైర్యాన్ని, దుఃఖములో యున్నపుడు ఆదరణను, చెప్పనశక్యమును మహిమాయుక్తము నైన సంతోషముతో కూడిన ఆనందమును క్రీస్తు సంఘములో మనకను గ్రహించును (1 పేతురు 1:8). అందువలన మానవులందరు వచ్చి రక్షణ పొందవలెనని సంఘము అందరిని ఆహ్వానించును. దైవానుమతి బడసిన దాని బోధలు, పరిచర్యలు పడిపోయిన మానవులను దేవునిలో నిలబెట్టుటకు ఉపకరించును. పరిపూర్ణ క్రీస్తు సంఘము కొరకు అది అసంపూర్ణ మానవులకందించు మేలుల కొరకు దేవునికి వందనములు.

హార్డిమన్ నికల్స్.

# Verse Search

*Supply the missing information from the gospel of John, chapter three.*

1. Why did Nicodemus believe Jesus was form God? (V.2)
2. The prophets of God from old had prepared the jewish people for the coming of God's ______________ (Daniel 2:33: Isaiah 2:23: Joel 2:38)
3. Jesus said that no one can enter the kingdom unless he is born of ______________ and of the ______________ (V. 4,5)
4. Was this "new birth" a physical birth or a spititual birth? (V.3-8)
5. Jesus said that He, the Son of Man, had come from where? (V. 13)
6. "For ______________ so loved ______________ that he gave ______________, that whoever believes in Him ______________, but have ______________ (V. 16)
7. What statement did Jesus make, prophesying of His own death on the cross.? (V. 14)
8. Who is "condemned already"? (V.18)
9. Why was John the Baptist in the area called Salim ? (V. 23)
10. This statement indicated that baptism, the spititual cleansing, was

(1) sprinking of water on the person. (2) Pouring of water over the head.
(3) immersion of the person in the water.


11. Was John "the Christ" (Messiah)? (V.28)
12. " He must ______________, but, ______________ (V. 30)
13. John knew that Christ came from ______________ (V. 30)
14. Christ testified of what he had ______________ and ______________ (V.32)
15. How do we certify that God is indeed true? (V.33)
16. For ________ whom God ________ speaks the ________ of for God does not give ______________ by measure, (V.34) See also Luke.
17. What has God given into the hands of His son? (V.35)
18. He who belives the Son shall not see ______________. (V. 36)

**(See inside of back cover for answers)**

# దేవుని మహిమాన్విత సంఘము

## (God's Glorious Church)

*Mack Lyon*



క్రీస్తు సంఘమును అనేకులు అపార్థము చేసికొను చున్నారు. అది సత్యమును బోధించుటచే మతశాఖల వారు క్రీస్తు సంఘమును గూర్చి రక రకాలుగా అసత్యాన్ని ప్రచారము చేయుచున్నారు. తత్ఫలితముగా సహృదయులైన కొందరు ఏ సంఘమునకు చెందకుండగానే నమ్మకమైన క్రైస్తవులుగా యుండ వచ్చుననే భావన కలిగి యున్నారు.

రక్షింపబడినవారిని ప్రభువు తన సంఘముతో చేర్చునని లేఖనములు బోధించు చున్నవి (అపొ.కా. 2:47). ఆయన ఎవరిని విడువక రక్షింప బడిన వారు మానవ మాత్రులే, పాపములోని వారు కారు. గాని వారు రక్షింప బడిన పాపులు, మరియు ప్రభువు యొక్క వెలుగులో నడుచుకొనుచు యుండు వారు (1 యోహాను 1:7).

అయితే సంఘములో యున్న కొందరి సభ్యుల ప్రవర్తన మూలముగా సంఘము కొన్ని సందర్భములలో అవమానమును భరింపవలసి వచ్చును. ఉదాహరణకు అపొ. కార్యములు 5వ అధ్యాయములో అననీయసప్పీరా దంపతులు, మరియు 1 కొరింధీ 5వ

అధ్యాయములో తన తండ్రి భార్యనే ఉంచుకొనిన ఒకని ఉదంతము. అయితే దేవుని సంఘము యొక్క మహిమ మానవత్వములో లేదు. సంఘములో దేవుని పక్షము, మానవ పక్షము కూడ యున్నది. అందులోనే సంఘము యొక్క అందము, దాని మహిమ ఇమిడి యున్నవి.

## సంఘము యొక్క వైపరీత్యము

మానవ సంకల్ప ప్రకారము సంఘము ఆరంభము కాలేదు. కొందరు చెబుతున్నట్లు క్రీస్తు రాజ్యమును స్థాపించుటకు విఫలమయినందున సంఘ మును స్థాపించలేదుగాని ఆదినుండియు కూడ మానవుని విమోచన పథకములో అది ఒక భాగమై యుండెను (ఎఫెసీ 3:10).

## దేవుని సంఘము యొక్క మహిమ దాని నిర్మాణకునిలో యున్నది.

సంఘము మానవ కల్పిత సంస్థకాదు. అది మార్టిన్ లూథర్, జాన్‌వెస్లీ, అలెగ్జాండర్ కేంబెల్ ల వలన నిర్మించబడ లేదు. "నీవు సజీవుడగు దేవుని కుమారు డవైన క్రీస్తువు" అని పేతురు యేసును గూర్చి ఒప్పుకొని నప్పుడు (మత్తయి 16:16) యేసు అతనిని ఆశీర్వదించారు. "మరియు నీవు పేతురువు; ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళము లోకద్వారములు దాని యెదుట నిలువ నేరవని ఆయన చెప్పెను. ఆయన తన వాగ్దానమును నెరవేర్చెననుటలో ఎవరికైనా సంశయమున్నదా?

## దేవుని సంఘము యొక్క మహిమ దాని పునాదిలో యున్నది.

సాంఘికముగా గాని, రాజకీయ ముగా గాని, మతపరంగా గాని ఏ ఉద్యమ మైనను దాని అనుచరులు సత్యమని నమ్మ్మ కొన్ని సూత్రములపై ఆధారపడి యుంటుంది. క్రీస్తు తన సంఘమును పేతురు యొక్క ఔన్నత్యముపై నిర్మించ లేదు. సరిగదా పేతురే క్రీస్తును గూర్చి చేసిన ఒప్పుకోలు పై సంఘము నిర్మించబడెను. క్రీస్తే దేవుని కుమారుడనే గొప్ప పునాదిపై సంఘము నిర్మించబడెను. అందువలన దేవుని సంఘము ఒక బలమైన దుర్గము.

## దేవుని సంఘ శిరస్సే దాని మహిమ

బైబిలు ఇట్లు చెప్పుచున్నది : "ఆయన ఆ బలాతిశయము చేత క్రీస్తును మృతులలో నుండి లేపి సమస్తమైన ఆధిపత్యము కంటెను అధికారము కంటెను శక్తి కంటెను ప్రభుత్వము కంటెను ఈ యుగము నందు మాత్రమే గాక రాబోవు యుగము నందును పేరు పొందిన ప్రతి నామము కంటెను ఎంతో హెచ్చుగా పరలో కమునందు ఆయనను తన కుడి పార్శ్వ

మున కూర్చుండ బెట్టుకొని యున్నాడు. మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము. సమస్తము ను పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది.'' (ఎఫెసీ 1:21-23).

సంఘము ఒకపోపుకుగాని, కార్డి నల్స్ గుంపుకు గాని, మరియే సంస్థకు గాని లోబడి పని చేయునది కాదు. అది క్రీస్తుకు మాత్రమే లోబడునట్టిది (ఎఫెసీ 5:23-27).

## దైవిక కృషియే సంఘము యొక్క మహిమ

కొందరను కొనుచున్నట్లు సంఘము భౌతిక వ్యవహారాల్లో తలదూర్చదు. అందువలన కొందరు నిరుత్సాహ పడవచ్చును. అయితే సంఘమును గూర్చి ఆది నుండి దేవుని సంకల్పము ఏమనగా: "పరలోకములో ప్రధానులకును అధికారులకును సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియ బడవలెనని ఉద్దేశించి, శోధింప శక్యము కాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును సమస్తమును సృష్టించిన దేవుని యందు పూర్వకాలము నుండి మరుగైయున్న ఆ మర్మమును గూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరికిని తెలియ పర్చుటకును'' సంఘము స్థాపించ బడెను (ఎఫెసీ 3:8-11).


ఈ వచనము యొక్క భావం యేమంటే సంఘము ఉన్న యెడల దేవుని యొక్క నానా విధమైన జ్ఞానము తెలియ జేయ బడుతుంది, అయితే దేవుని యొక్క నానా విధమైన జ్ఞానము తెలియ జేయుటయే సంఘ కృషియై యున్నది (1 కొరింథీ 1:24, 30). సంఘము యొక్క ఉనికి ఎంత గొప్పదో.

## దాని యొక్క నిత్య గమ్యమే సంఘము యొక్క మహిమ

యేసు మరల వచ్చినప్పుడు ఆయనతో నిత్యము ఉండులాగున సంఘమును ఆయన నిత్య మహిమలోనికి తీసికొని వెళ్లును. (ఎఫెసీ 5:27; 1 కొరింథీ 15:22-24).

సంఘములో యున్న సభ్యుల బలహీనతల వలన క్రీస్తు సంఘమును నిరాకరించ కూడదు. సరిగదా దాని దైవిక యేర్పాటు సంకల్పము చొప్పున అంగీకరించబడాలి. మిత్రుడా, నీవు రక్షింపబడితే ప్రభువు నిన్ను తన సంఘముతో చేర్చు కొంటారు. అప్పుడు నీవు కూడా ఆయన మహిమలో పాలుపొందగలవు.


-మేక్ లేయన్.



# రండి, ఆరాధించుదము !

## (Oh Come, Let us Worship!)

*Betty Burton Choate*



''రండి నమస్కారము చేసి సాగిలపడుదము. మనలను సృజించిన యెహోవా సన్నిధిని మోకరించుదము. ఆయన మనదేవుడు'' (కీర్తన 95:6).

క్రొత్త నిబంధన యుగములో యేసు ఆరాధనను ఇట్లు వర్ణించారు: "అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించుకాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది.'' (యోహాను 4:23).

తరములబడి వారం వారం పారం పర్యాచారముగా మనం చేయు ఆరాధన గాక ఆరాధనను గూర్చి బైబిలు చెప్పు యదార్థ సంగతులను గమనించుటకు ప్రయత్నించుదాం.

"ఆ మనుష్యుడు తన తలవంచి యెహోవాకు మ్రొక్కెను'' ఆది. కా. 24:26

"అబ్రాము సాగిలపడియుండగా, దేవుడతనితో మాట్లాడెను...'' ఆది. కా. 17:3

"అందుకు మోషే త్వరపడి నేల వరకు తలవంచుకొని నమస్కారము చేసెను'' నిర్గమ 32:8

"సర్వజనులారా యెహోవాను సన్నుతించుడి'' "ఆయన బహుగా స్తుతి నొంద తగినవాడు. ఘనతా ప్రభావములు ఆయన సన్నిధిని ఉన్నవి!! "యెహోవా నామమునకు తగిన మహిమ ఆయనకు చెల్లించుడి.. ఆయన సన్నిధికి రండి... ఆయన యెదుట సాగిలపడుడి", "జనులందరు ఆమేన్ అని చెప్పి యెహోవాను స్తుతించిరి" (1 దినవృ 16:23, 26, 29, 36).

"సర్వలోకము నీకు నమస్కరించి నిన్ను కీర్తించును నీ నామమును బట్టి నిన్ను కీర్తించును'' (కీర్తన 66:4).

"మన దేవుడైన యెహోవాను ఘనపరుచుడి, ఆయన పాదపీఠము ఎదుట సాగిలపడుడి. ఆయన పరిశుద్ధుడు'' (కీర్తన 99:5)

"ఆయన నివాస స్థములకు పోదము

రండి. ఆయన పాద పీఠము ఎదుట సాగిలపడుదము రండి'' (కీర్తన 132:7).

"ఇందు వలన దేవుడు నిజముగా మీలో ఉన్నాడని ప్రచారము చేయుచు అతడు సాగిలపడి దేవునికి నమస్కారము చేయును'' (1కొరింథీ 14:25).

"ఆ నాలుగు జీవులు ఆమేన్ అని చెప్పగా ఆ పెద్దలు సాగిలపడి నమస్కారము చేసిరి'' (ప్రకటన 5:14).

సాతానుడు కూడ క్రీస్తును శోధించినప్పుడు, తన ఘనత కొరకు ఆయన యేమి చేయాలో ఎరిగినవాడమై యుండెను; "నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటన్నిటిని నీకిచ్చెద నని ఆయనతో చెప్పెను'' (మత్తయి 4:9).

"ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెనని'' యేసు ప్రభువు చెప్పెను (యోహాను 4:24). అందు వలన ఆరాధించువారు తమ్మును తాము పరీక్షించుకొని ఆరాధించుట యుక్తమని నేను భావిస్తాను.

ఆరాధనను గూర్చియున్న ఈ లేఖన భాగములను పునః పఠించుము. అవి సరదాగా, హాయిగా, కూర్చుని, గడియారాన్ని గమనిస్తూ యున్నట్లున్నవా? లేదా అవి మన శక్తి, సామర్థ్యాన్ని, భక్తిని, కోరుచూ దేవుని సన్నిధిలో మనం వుండవలసిన విధానాన్ని సూచించుచున్నవా? ఆత్మీయారాధనలో నిమగ్నులమై మనం గడియారాన్ని గమనిస్తు యుండవలసిన పనిలేదు. అట్టి పని దేవదూషణయే అగును.

దేవుడిచ్చిన మార్గదర్శక సూత్రములను పాటించుచు ఆయన కోరు రీతిగ ఆరాధించుటకు మనం యేమి చేయాలి? యేమేమి మార్పులు చేయాలి? దిగువ కొన్ని సహాయార్థకరమైన సలహాలనిచ్చు చున్నాను. వీటిని పాటించిన యెడల మన ఆరాధనలో ఆత్మీయంగా మేలు పొందగల మని నా విశ్వాసము.

## ఎల్లప్పుడు, ఎల్లప్పుడు ... ఎల్లప్పుడు

ఆరాధన క్రమమును జరిగించు పురుషులు ఎల్లప్పుడు, ఎల్లవేళలా తాము చేయునదంతా దేవుని ఘనతకు, మహిమ కొరకు మాత్రమే యని గుర్తుంచుకొనాలి. ఆరాధనలో పాల్గొనువారు బలపరచబడు దురు. అనేక రీతులుగ మేలు పొందుదురు. గాని ఈ సమయం మాత్రం స్వీయ ఘనత కొరకుగాక దేవుని కొనియాడుటకు ఉపయోగింపబడాలి. బైబిలు తరగతి సమయంలో కూడ యిట్టి విధమైన పఠనము జరిగించబడాలి.

1. ఎ) శనివారం రాత్రి నుంచి విశ్రాంతి నొంది ఆరాధనకు సిద్ధపడాలి. బి) ఆదివారం ఉదయాన్నే లేచి ఆరాధన కొరకు సిద్ధపడాలి. సి) ఆరాధన స్థలమునకు ముందుగానే చేరుకొని ఆరాధించుటకు మానసికంగా సిద్ధపడాలి. యిలా చేయడానికి మనం నిశ్చయించుకొని పనిచేయాలి.

2. ఆరాధన స్థలము దగ్గరకు వచ్చిన తరువాత సహోదరులను పలకరించడం, వారితో సంభాషించడం అంతా వెలుపల ఆవరణలో జరిగితే మంచిది. మనం లోపల హాలులో ప్రవేశించే సరికి ఆరాధించుటకు సిద్ధంగా యున్నామని అర్థం.

3. ఆరాధన ప్రారంభం కావడానికి ఇంకా సమయం వున్నట్లయితే బైబిలు చదువుటయో, ప్రార్ధనచేసికొనుటయో, ధ్యానించుటయో జరుగవలెను. ఈ సందర్భంలో దేవుని గూర్చి ధ్యానిస్తుయుంటే మంచిది.

**ఆరాధన :** ఆరాధన అంతటిలోను దేవత్వమే మన ముఖ్యాంశము. ప్రతి వారు తమ హృదయపూర్వకముగా పాడునట్టి పాటలను ఎంచుకోవాలి. దేవుని స్తుతించడానికి, ఘనపరచడానికి, కృతజ్ఞత చెల్లించడానికి, ప్రేమను ప్రకటించడానికి ఉపకరించే పాటలు పాడాలి.

బి) ప్రార్ధనలు కూడా స్తుతికి, కృతజ్ఞతకు సూచనగా యుండాలి గాని ప్రార్థించువాని వ్యక్తిత్వానికి కాదు. అంతే కాదు వ్యక్తిగత క్రైస్తవుల అవుసరాలను తెలిసికొని వాటి కొరకు ప్రార్థించుటలో జాగ్రత్త వహించాలి. ఏదైనా ఒక ప్రాంతము గాని, దేశము గాని ఇబ్బందిలోయుంటే దాన్ని గూర్చే ప్రార్థించాలి. మన పరలోకపు తండ్రి అందరికి ప్రభువై యున్నారు గనుక ఆయన సన్నిధికి మన విజ్ఞాపనములు తీసుకొని వెళ్ళాలి. ఆయన చిత్తమైతే ఆయా ఇబ్బందులను తొలగించమని ప్రార్థించాలి.

ప్రార్ధనలు క్లుప్తముగా యుండాలి, తరచు ప్రార్థించాలి. ప్రార్ధనలోని మాటలు నిష్కల్మషముగా యుండాలి. పదేపదే వల్లించకూడదు. ప్రతి తలంపు హృదయ పూర్వకమైనదై యుండాలి.

సి. ఆదిమ క్రైస్తవులు ప్రతి ఆదివారమున ప్రభు రాత్రి భోజనములో పాలు పొంది సహవాసము కలిగి యున్నట్లే నేడు కూడ మన ఆరాధనలో అట్లే యుండవలెను. ప్రభురాత్రి భోజనంలో మనం ఒండొరులతోను, దేవునితోను, సహవాసము కలిగియుందుము.

ప్రభురాత్రి భోజనంలో పాల్గొనక ముందు ప్రార్ధనలో గడిపి ప్రతివాడు తన్ను తాను పరీక్షించుకొనవలెను. సహోదరులలో ఏవైనా ఆరోపణలున్నట్లయితే ఈ సమయమందు అవి కరెక్ట్ చేయబడుటకు అవకాశము కల్గును.

ఈ రీతిగా అందరి హృదయాలు ఏకమై పరిశుద్ధ పరచబడినవై యుండగా లేఖన్న భాగము చదివి దాన్ని కొంత వివరించుట మంచిది.

డి. ఈ సందర్భంగా పురుషులు ప్రసంగాలు చేయడం కంటే క్రీస్తు శిలువ వైపు ప్రజల మనస్సులను కేంద్రీకరించేటట్లు చేసే మాటలు హెచ్చరికలు చేయుట మంచిది.

ఇ. కానుకలు వ్యక్తుల యొక్కయు

సంఘము యొక్కయు ప్రేమను ధారాళముగా ప్రతిబింబింపచేయునట్లుండాలి. దేవుని యొక్కయు ఆయన ప్రేమ యొక్కయు గొప్పతనాన్ని మనం గ్రహించినట్లయితే, అంధకారములో యున్నవారికి సువార్తనందించునట్లు ఇచ్చుటలో మనం ప్రోత్సహించబడాలి.

మనం ఆరాధన చేయునప్పుడు నిలబడాలా? కూర్చోవాలా? సాగిలపడాలా? లేఖనాల్లో ఇందు విషయమైన నియమం యేదీ ఇయ్యబడలేదు. అయితే మనం చదివిన లేఖన భాగాలు కొంత మాదిరిని మనకు చూపించుచున్నది. ఆరాధన కూర్చుని గాని, నిలబడి గాని చేయవచ్చును. కూర్చోగలిగితేనే ఆరాధన అంతటిలోను పాల్గొనగలము. లేఖనాల్లో ప్రజలు దేవుని సన్నిధిలో నిలబడినట్లు కూడ వ్రాయబడింది.

అన్నిటికంటే ముఖ్యముగా ఆరాధన దేవుని సన్నిధిలో వంగి నమస్కారము చేసినట్లు వ్రాయబడింది. వారి ముఖములు నేలవైపు వంగియుంచినట్లుగుపడును. మన ఆరాధనలలో యిట్టి విధేయత,దీనత్వము కనబడుట లేదు. హేబెలు, అబ్రాహాము, దావీదు మొదలగు వారు ఆరాధనలో అనుభవించిన అనుభూతిని మనం పొందలేక పోవుచున్నామని నాయభిప్రాయం.

ఆరాధనను లేఖనములు ఎట్లు వివరించుచున్నవి? దైవావేశలేఖకుడు సంఘారాధనను, ఇశ్రాయేలీయులు అనుభవించిన దేవుని ప్రత్యక్షతను దిగువ రీతిగా వర్ణించుచున్నాడు.

"ఇప్పుడైతే సీయోను కొండకును, జీవము గల దేవుని పట్టణమునకు అనగా పరలోకపు యెరూషలేముకును, వేవేల కొలది దేవ దూతల యొద్దకును, పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును సంపూర్ణ సిద్ధిపొందిన నీతి మంతుల ఆత్మ యొద్దకును, క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును హేబెలు కంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షక రక్తమునకును మీరు వచ్చియున్నారు'' (హెబ్రీ 12:22-24).

ఎంత ఆశ్చర్యకరమైన సమూహమో! మనం ఆరాధన చేయునప్పుడు ఎంత మహిమ గల ప్రదేశములో ప్రవేశించెదమో! అట్టి సమూహములో మనం ఆత్మలను పరీక్షించుకొనుచు, దీన హృదయంతో ప్రవేశించుట ఎంత అవుసరమో! ప్రభువు దినమందు మనందరికీ ఎంత ఆత్మ ఉద్రేకపూరిత అనుభవమో గదా!

అందువలననే బైబిలు పఠన కాలములో ప్రవేశించి దేవుని వాక్యమును ధ్యానించి ఆరాధనలో ప్రవేశించుట ఉత్తమము. ఒకరినొకరు హెచ్చరించుకొనుచు, పురికొల్పుచు ఆరాధనలో పాల్గొందుము గాక!

-బెట్టీ ఛోటా

# రక్షించబడితిమి :

## (Rescued)

*Garry Moore*

దావీదును దేవుడు తన శత్రువులందరి నుండి విమోచించినపుడు అతడు దేవుని స్తుతించుచు వ్రాసినది కీర్తనల గ్రంథ ములో 18వ కీర్తన. అతడిట్లు వ్రాసాడు.

"యెహోవా నా బలమా నేను నిన్ను ప్రేమించుచున్నాను. యెహోవా నా శైలము నా కోట నన్ను రక్షించువాడు. నా కేడెము నా రక్షణ శృంగము నా ఉన్నత దుర్గము, నా దేవుడు. నేను ఆశ్రయించియున్న దుర్గము. కీర్తనీయుడైన యెహోవాకు నేను మొర్రపెట్టగా ఆయన నా శత్రువుల చేతిలో నుండి నన్ను రక్షించును".

**1. శత్రువగు పాపము నుండి రక్షింప బడితిమి :** "మీరు అపరాధముల చేతను, పాపముల చేతను చచ్చినవారై ఉండగా ఆయన క్రీస్తుతో కూడా మిమ్మును బ్రతి కించెను... అయినను దేవుడు కరుణా సంప న్నుడై యుండి మనము మన అపరాధ ముల చేత చచ్చిన వారమై యుండినప్పుడు సయితము మన యెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడా బ్రతి కించెను. కృపచేత మీరు రక్షింపబడి యున్నారు" (ఎఫెసీ (2:1-5).

**2. శత్రువగు మరణము నుండి రక్షింపబడితిమి :** "ఈ క్షయమైనది అ క్షయ తను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమై నది ఆ మర్త్యతను ధరించుకొనినప్పుడు విజయమందు మరణము మ్రింగివేయ బడెను అని వ్రాయబడిన వాక్యము నెరవే రును. ఓ మరణమా ఓ విజయ మెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ?...

అయినను మన ప్రభువైన యేసు క్రీస్తుమూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక!" (1 కొరింధీ 15:54-57).

**3) శత్రువగు నిష్ప్రయోజనము నుండి రక్షించబడితిమి :** "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాని యందు మనము నడుచు కొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసు నందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియై యున్నాము." (ఎఫెసీ 2:8-10).

ఒక నిశీధ మధ్యాహ్నపు వేళ, రెండు వేల సంవత్సరముల క్రితము నజరేయుడైన యేసు క్రూరమైన సిలువ మీద వ్రేలాడుచూ "సమస్తమును సమాప్తమాయెను" అని అరచెను. "రక్షింపబడితిరి"యని వెంటనే పరలోకము స్పందించెను. అందువలననే నిత్యము దేవుని స్తుతించే గీతము నీకు నాకు లభించింది.

-గేరీ మూర్

# కొన్ని విపుల వాస్తవాలు

## (Some Plain Facts)

David Pharr



నేటి మన స్వేచ్ఛాయుగం బైబిలు నీతినెరుగని, లక్ష్యపెట్టని తరాన్ని తయారుచేసింది. వివాహము యొక్క పవిత్రత పరిశుద్ధతలను పూర్వయుగానికి చెందిన ప్రజలవై వున్నట్లుగా యున్నది. నైతిక విషయాల్లో తమకిష్టమొచ్చి నట్లు ప్రవర్తింవవచ్చునే భావముతో నేటి యువకులు పెరుగుచున్నారు. వయస్సు వచ్చిన వారును తమ భావాలలో తడబడు చున్నారు. గనుక యువకులకు వృద్ధులకు కొన్ని విపుల వాస్తవాలు దిగువనీయబడినవి:

**జారత్వము పాపము :** అంటే ప్రతి విధమైన అనైతిక లైంగిక సంపర్కము పాపము. బైబిలు విపులంగానే యున్నది.

జారత్వమును జరిగించువారు పరలోక మునకు వెళ్ళజాలరు (గలతీ 5:19-21).

**ఏకలింగ సంపర్కము దేవునికి హేయము :** అట్టి వారిని దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగిం చెను. వారి స్త్రీలు సయితము స్వాభావిక మైన ధర్మమును విడిచి అస్వాభావిక విరుద్ధ మైన ధర్మమును అనుసరించిరి అటువలె పురుషులు కూడా స్త్రీ యొక్క స్వాభావిక ధర్మమును విడిచి పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు తమ తప్పిదము నకు తప్పులైరి" (రోమా 1:26-28). ఏకలింగ సంపర్కులు నరకము పాలగుదురు.

**అశ్లీల సాహిత్యము పాపము:** యిది కామాతురతను, జారత్వమును ప్రోత్సహించే సాధనము. యిది చలన చిత్రములలో గాని, టెలివిజన్లలో గాని ముద్రించబడిన పుస్తకము లలో గాని కనబడు నగ్న చిత్రములు మొదలగునవి. యివి కామాన్ని, మోహాన్ని రేకెత్తించు చిత్రములు. యేసు యిట్లనెను: "నేను మీతో చెప్పునదేమనగా - ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభి చారము చేసినవాడగును" (మత్తయి 5:28).

**రహస్య క్రియలు ఎన్నడు దాగుకొన జాలవు :** రహస్యమందు జరిగించుకొన్ని క్రియలు చెప్పుకొనుటకు అవమాన కరముగా యుండును (ఎఫెసీ 5:12). రహ స్యముగా జరిగించు క్రియలు ఎవరికిని తెలి యవనుకొనుట బుద్ధిహీనతయే. "యెహోవా కన్నులు ప్రతి స్థలము మీద నుండును. చెడ్డ వారిని మంచి వారిని అవి చూచుచుండును (సామెతలు 15:3). ప్రతి రహస్యము బట్ట బయలు చేయబడును (ప్రసంగి 12:4).

**పాపము చేయడానికి ప్రేమ ఒక సాకు కాదు :** అనైతిక లైంగిక సంబంధము గలవారు, "మేమిద్దరము ప్రేమించుకొను చున్నామనే" సాకు చెబుతారు. అయితే ఇది ఆత్మవంచనే. ప్రేమలో గౌరవం యిమిడి యున్నది. అందువలన తాము ప్రేమించు వారిని తమ క్రియల వలన నరకపాత్రులు కాకుండునట్లు ప్రవర్తిస్తారు. వివాహమునకు ముందున్న లైంగిక సంబంధము ప్రేమ కాదు, కామము (రోమా 13:14).

## వివాహ బంధములో లైంగిక సంబంధమే దేవుని ఏర్పాటు :

'వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనది గాను ఉండవలెను. వేశ్యాసంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును" (హెబ్రీ 13:4). వివాహములో ఒండొరుల సంబంధము, బాధ్యతలు విపులముగానే యున్నవి (1 కొరింథీ 7:3-5). దేవుని చట్టప్రకారము భార్యాభర్తలిరువురు ఒండొ

రులను ప్రేమించాలి (ఎఫెసీ 5:25, 28), కొలస్స 3:18-19). ప్రేమను విసర్జించు దంపతులు దేవుని సంకల్పమును నెరవేర్చుట లేదు.

**వివాహ బంధము జీవితాంతము వరకు :**

ఈ విషయములో క్రీస్తు వారి బోధ చాలా విపులముగా యున్నది (మత్తయి 19:3-9). లాయర్లు, బంధువులు, న్యాయాధిపతులు మొదలగువారేమి చెప్పినను, వ్యభిచార కారణము వలన తప్ప ఏదేని వేరొక కారణము వలన వివాహ బంధమును త్రుంచు వారు దేవునికి వ్యతిరేకముగా పాపము చేయుచున్నారు. అట్టి సందర్భములో వేరొక వివాహము చేసికొనువారు వ్యభిరించువారగుదురు.

పై కారణము వలన గాక, అసూయ, అహంకారము, ద్వేషము మొదలగు కారణముల వలన దంపతులు కలిసి కాపురము చేయలేక వేర్వేరుగా జీవించుచున్నను వారు వివాహితులే, దేశ చట్ట రీత్యా ఒక వేళ వారు విడాకులు పొందినను అట్టి వారు ఇంకొకరిని వివాహమాడరాదు. "భార్య భర్తను ఎడబాయకూడదు. ఎడబాసిన యెడల పెండ్లి చేసికొనకుండవలెను. లేదా తన భర్తతో సమాధానపడవలెను'' (1 కొరింధీ 7:10-11).

**పాపము లేకుండా వివాహ బంధము ఎన్నడూ విడిపోదు :**

దంపతులలో యిద్దరు అపరాధులు కాకపోవచ్చును. గాని పాపము వలననే విడాకులు సంభవించును. కొందరు స్త్రీ పురుషులు ఎంత సులువుగా ఒండొరులను గాయపర్చుకొందురో, తమ గృహాలను విచ్ఛిన్నము చేసికొందరురో, హృదయాలను బ్రద్దలు చేయుదురో, పిల్లలకు హాని చేయుదురో చూస్తే దుఃఖకరము. అయితే అట్టి ప్రవర్తన వలన వారనుభవించు నిత్య పర్యవసానము కూడా మరింత దుఃఖకరము (హెబ్రీ 10:30-31).

**క్రీస్తు సూత్రములపై ఆధారపడు వివాహము ఆనందమయము :**

మానవుల మధ్య కొంత ఒడుదుడుకులు రావచ్చును గాని వివాహములో ఎఫెసీ 4:32, 5:22-23, 1 పేతురు 3:1-8, అపొ. కా. 20:35, మత్తయి 6:33, 7:12లు పాటించిన యెడల సమస్యలకు పరిష్కారము లభించును, సంతోషము సాధ్యమగును.


**-డేవిడ్ ఫార్.**

# Father, Lead Me!

Clyde M. Hartely

They were walking through A woodland,
A father and his son,
When the shades of night were falling,
After the boy so shyly listened
To the sounds the insects made,
Then he cret up close and whispered:
"Father, lead me, I'm afraid!"
Did the father not in kindness
lead the little fellow throgh?
Did he not speak words of comfort,
pat his arm, and cheer him, too?
Would he not his life have given
To protect his darling lad?
For they were the best of comrades
This smalll laddie and his dad.

We are walking through the shadows,
Storms of life on every side;
Our frail barks are often beaten
By A bleak and chilly tide.
When we face a world of trouble,
"Clouds of Gloom are o'er us laid,
Then we come to god confessing,
Father, Guide me, I'm afraid!"
Will The Father not in mercy
surely lend a helping hand?
will he not relieve our sorrows,
give us ground on which to stand?
will he not with all tempatation
make a way for our escape?
He's friend, if we will serve him,
one who never will forsake!



# పాపముతో బంధుత్వము

## (Affinity with sin)

Frank Chesser

"తనకు ఐశ్వర్యమును ఘనతయు అధికముగా కలిగిన తరువాత యెహోషాపాతు అహాబుతో వియ్యమంది కొన్ని సంవత్సరములు గతించిన మీదట షోమ్రోనులో నుండు అహాబునొద్దకు పోయెను" (2దినవృ 18:1). ఆహాబు ఇశ్రాయేలులో 7వ రాజు. ఇశ్రాయేలును పాలించిన అతి దుష్టపాలకుడు. యెజెబెలు వలన ప్రోత్సహింపబడినవాడై ఇశ్రాయేలీయులను పాప కూపములోనికి నడిపించెను. కర్మెలు పర్వతము దగ్గర సంభవించిన పోరాటము సయితము విగ్రహారాధన యొుక్క వ్రేళ్ళను పెకలించలేకపోయెను. "ఆహాబు తన పూర్వికులైన ఇశ్రాయేలు రాజులందరి కంటె ఎక్కువగా పాపము చేసి ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు కోపము పుట్టించెను" అని దైవ రికార్డు అతని గూర్చి చెప్పుచున్నది (1రాజులు 16:33).

యెహోషాపాతు యూదాను పాలించిన రాజులలో నాల్గవ వాడు. అతడు యూదా పాలకులలలో బహునీతిమంతుడు. అతడు దేవుని వెదకి ఆయన కట్టడల చొప్పున నడిచిన వాడు. అతడు పెద్దలను, అధిపతులను, యాజకులను ఏర్పరచి, యెహోవా ధర్మశాస్త్ర గ్రంథమును యూదా వారి మధ్యను ప్రకటన చేయుటకు వారిని పంపెను (2వ దినవృ 17:7-9). అయితే అతడు అహాబుతో వియ్యమంది గొప్ప పొరబాటు చేసెను. యెహోషువా తన కుమారుడైన యెహోరాముకు అహాబు యెజెబెలు కుమార్తె యగు అతల్యాకు యిచ్చి పెండ్లి చేసి ఆ బంధుత్వమునకు ముద్ర వేసెను. యిది మన ఊహకు విపరీతముగా యుండ వచ్చును గాని గొప్ప నీతిపరుడైన రాజు యొుక్క కుమారుడు మానవ జాతి అంతటిలోను దుర్మార్గులగు దంపతుల కుమార్తెను వివాహమాడెను. అహాబుతో వియ్యమందినందున యెహోషాపాతుకు కలిగిన విషాద పరిణామములను గమనించుము.

### యుద్ధమునకు ప్రతిజ్ఞ:

గొప్ప ఆడంబరముగా విందు

నారగించిన తరువాత అహాబుతోకలిసి సిరియా దేశముపై దండెత్తుటకు యెహోషాపాతు సందేహించనేలేదు. తత్ఫలితముగా ప్రాణము కోల్పోయేటంత ప్రమాదమతనికి సంభవించెను. శత్రువులతనిని చుట్టుముట్టినప్పుడు "యెహోషాపాతు మొఱ్ఱపెట్టినందున యెహోవా అతనికి సహాయము చేసెను, దేవుడు అతని యొద్ద నుండి వారు తొలగిపోవునట్లు చేసెను (2 దినవృ 18:31). దేవుడు కల్పించుకొనినందు వలననే యెహోషాపాతు అకాల మరణం నుండి తప్పించుకొనెను. సొదొమ యొక్క అగ్ని గంధకముల నుండి దేవుని కృప లోతును రక్షించెను. అదే రీతిగా దేవుని యొక్క కృప సిరియా దేశపు ఖడ్గము నుండి యెహోషాపాతును రక్షించెను.

పాపముతో బంధుత్వము ఎప్పుడు యుద్ధమునకే నడిపించును. అది హృదయములో యుద్ధమును రేకెత్తించును. "అతి నిమ్మళింపనేరదు. దాని జలములు బురదను మైలను పైకివేయును. దుష్టులకు నెమ్మది యుండదు" (యెషయా 57:20). అది గృహములో యుద్ధమును రేకెత్తించును. "యెహోవా యిల్లు కట్టని యెడల దాని కట్టించు వారి ప్రయాసము వ్యర్థమే" (కీర్తన 127:1). అది సంఘములో యుద్ధమును సిద్ధపరచును. ఏలయనగా వారిలో అసూయను, కలహమును, బేధములను కల్పించును (1కొరింధీ 3:3). అది జనాంగముల మధ్య యుద్ధమునకు మూలము. దావీదు యిట్లు ప్రార్థించాడు: "యెహోవా దుష్టుల చేతిలో నుండి నన్ను విడిపింపుము. బలాత్కారము చేయువారి చేతిలో పడకుండా నన్ను కాపాడుము. వారు తమ హృదయములలో అపాయకరమైన యోచనలు చేయుదురు. వారు నిత్యము యుద్ధము రేపజూచుచుందురు" (కీర్తన 140:1-2).

## దేవునిగాక అబద్ధ ప్రవక్తల నాలకించాడు:

యుద్ధమును గూర్చి పెద్దగా ఆలోచించకుండగానే యెహోషాపాతు అహాబుతో కలిసి యుద్ధము చేయుటకు అంగీకరించాడు. దీనిని గూర్చిన అతని భయాన్ని పోగొట్టుట కొరకు నాలుగు వందల అబద్ధ ప్రవక్తల ద్వారా అహాబు సిరియాపై యుద్ధమును ప్రోత్సహించాడు. వారితో అసంతృప్తి పొందినవాడై యెహోషాపాతు, "మనము అడిగి విచారణ చేయుటకై వీరు తప్ప యెహోవా ప్రవక్తలలో ఒకడైనను ఇచ్చట లేడా?"యని అడిగెను. (2 దినవృ 18:6). అందువలన అయిష్టతతోనే అహాబు మీకాయా అను

ప్రవక్తను పిలిపించెను. సిరియాపై యుద్ధము చేసిన యెడల అహాబు మరణించునని, ఇశ్రాయేలు అపజయం పాలగునని అతడు ప్రవచించెను. దేవుని వాక్యాన్ని నిరాకరిస్తూ యెహోషాపాతు అబద్ధ ఆత్మను నమ్మి, దేవుని యొక్క ఆగ్రహమునకు పాత్రుడాయెను.

## అతని కుటుంబము యూదావారు కూడా ఘోర బాధనొందిరి :

యెహోషాపాతు మరణానంతరం రాజదండము యెహోరాము చేతికి చేరెను. అతని భార్యయగు అతల్యా వలన అతని దుష్టత్వము పరాకాష్టమునకు చెందెనని ఆత్మావేశ లేఖకులు చెప్పుచున్నారు. అతడు తన ఆరుగురు సోదరులను, అనేక రాకుమారులను చంపుట ద్వారా తన యేలుబడిని ప్రారంభించెను. అతడు యూదారాజ్యము నంతటిని విగ్రహారాధనతో నింపెను. జారత్వము జరిగించుటకు ప్రజలను బలవంతపెట్టెను.

దేవుని తీర్పు యూదా దేశమునకు శ్రమలు కలుగజేసెను.

యెహోరాముకు అతని కుమారులలో అహజ్యా తప్ప అందరికి మరణము సంభవించెను. యెహోరాము మరణానంతరం అహజ్యా యేలుబడినారంభించి తన తండ్రి యొక్క దుష్టత్వమును కొనసాగించెను. అతడు చంపబడిన తరువాత అతల్యా సింహాసనము నాక్రమించుకొని దక్షిణ దేశమగు యూదాకు యెజెబెలాయెను. సింహాసనమునకు వారసులైన వారందరినీ తన మనుమలను కూడా చంపించి ఆమె తన యేలుబడిని ఆరంభించెను. బయలు దేవతను యూదా దేశపు 'దేవుడు'గా చేయుటకు ఆవిష్కరించెను.

యెహోషాపాతు అహాబుతో వియ్యమందుకొనినందువలన రాజరికము చేయు అతని కుమారుడు మిగతా కుమారులందరిని చంపించెను. అతని కోడలు హత్యగావించబడెను, అతని మనుమలు మునిమనుమలు హత్యనొందిరి. అతని కుమారులు, మనుమడు కూడా ఎంత అవినీతి పరులంటే దేవుని ఉగ్రతయే వారిని నాశనం చేసెను. పదిహేను సంవత్సరముల మట్టుకు యూదాదేశము తన కుమారుని వలన, మనువడి వలన, కోడలి వలన ఘోర శ్రమల నొందెను. మానవుడు పాపముతో బాంధవ్యము నందుకొన్నప్పుడు సంభవించు పర్యవసానము లిట్లుండును. అవి తప్పించలేనివి.

-ఫ్రేంక్ చెస్సర్

# శోధనను జయించుట
## (Overcoming Temptation)

T. Pierce Brown

క్రీస్తు యేసు యొక్క మనస్సును తెలియ జేయు మనోహర సంఘటన ఆయన అపవాదిని ఎదిరించి శోధనను జయించుటలో యున్నది. మనము కూడా క్రీస్తు యొక్క మనస్సును కలిగి యుండి ఆయన వలె ప్రవర్తించుటకు ఎట్లు సాధ్యమగును.?

మొదటిగా, ఆత్మతోనింపబడి నడిపించబడుటకు నిశ్చయించుకొనవలెను. అంటే దేవుని ఆజ్ఞను, చిత్తాన్ని ఒకడు కనుగొనినప్పుడు, తన యిష్టప్రకారముగాక, దేవుని యిష్టప్రకారమే ప్రవర్తింతునని నిశ్చయించుకొనవలెను. యేసు "నా చిత్తము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక" (లూకా 2:42)యని ప్రార్థించెను.

రెండవదిగా, మనము 1 కొరింథీ 10:13ను గమనించాలి. సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంత కంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేకాదు, సహింప గలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగజే యును". అయితే ఈ వాగ్దానమును ఒకడు అంగీకరించి తనదిగా ఎట్లు చేసికొనగలడు?

ఒకడు ఈ వాగ్దానమును గూర్చి ఎరిగినవాడై దానిని ఎల్లవేళలా జ్ఞప్తి యందుంచుకొనవలెను. దానిపై ఆధారపడి యుండవలెను. అతడు ఆత్మ పూర్ణుడై యుం డుట కూడ ప్రాముఖ్యము (ఎఫెసీ 5:8-19). దేవుని వాక్యము మనలో సమృద్ధిగా నివసిం పజేయుట ద్వారా ఆత్మ పూర్ణులై యుండ గలము. నీవు దేవుని వాక్యమును బాగుగా ఎరిగి యుండిన యెడల వాక్యమునకు తెలి యని శోధన యేదీలేదని గమనించగలవు.

1 కొరింథీ 10:13లో యున్న దేవుని వాక్యమును గూర్చి నీవు జ్ఞప్తి కలిగి యున్న యెడల నిన్ను జయించే శక్తి అపవాదికి ఉండదు.

"అపవాదిని ఎదిరించుడి. అతడు మీ యొద్ద నుండి పారిపోవును" అనునది ఒక ప్రత్యేక విధానము (యాకోబు 4:7). అపవాది యేసును శోధించినప్పుడాయన బైబిలునే వినియోగించెనని గమనించగలవు. "క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి యను మాటలను నీవు గమనిస్తే నీవును అదే విధమైన శక్తిని పొందగలవు. నీవు అంతరంగ పురుషుని యందు శక్తి కలిగి యుందువు. (ఎఫెసీ 3:16). గనుక నీవు పడకుందువు.


- టి. పియర్స్ బ్రౌన్

# మన బలులు ఎప్పుడు లక్ష్యపెట్టబడును?

## (When do our Sacrifices Actually Count ?)

Garell L. Forehand

మానవ జాతి నుండి దేవుడు త్యాగ పూరితమైన జీవితాన్నే ఎల్లప్పుడు కోరారు. హేబెలు కాలము నుండి బలులు అర్పించుట ద్వారా మన సృష్టికర్త సన్నిధానమునకు చేరుకోగలమనే సందేశం మన ముందుంచబడి యున్నది.



పాపులు అర్పించిన స్వల్ప బలిదానముల ద్వారా, ఒక గొప్ప బలి యొక్క ప్రయోజనము మనకు లభించును. బలిదానమును దేవుడు అంగీకరిస్తే అది దేవుని గొర్రెపిల్ల యొక్క బలి వలననే సాధ్యమని గమనించాలి. "ఏలయనగా ఎడ్ల యొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము. కాబట్టి ఆయన ఈ ఈలోకమందు ప్రవేశించునప్పుడు ఈలాగు చెప్పుచున్నాడు. బలియు అర్పణము నీవు కోరలేదు. గాని నాకొక శరీరమును అమర్చితివి. పూర్ణహోమములును పాప పరిహారార్ధ బలులును నీకిష్టమైనవి కావు.. దేవా నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చి యున్నాననంటిని. బలులు అర్పణములు పూర్ణహోమములు పాప పరిహారార్ధ బలులు నీవు కోరలేదనియు అవి నీ కిష్టమైనవి కావనియు పైన చెప్పిన తరువాత ఆయన నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాని చెప్పుచున్నాడు... ఆ రెండవ దానిని స్థిరపరుచుటకు మొదటి దానిని కొట్టివేయుచున్నాడు. యేసు క్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడి యున్నాము" (హెబ్రీ 10:4-10).

ఆయన చేసిన ప్రయోజనకరమగు గొప్ప బలి వలన, దేవుని అనుమతి పొందిన బలులను మానవుడు అర్పించాలని కోరబడి యున్నాడు. "నీతి యుక్తమైన బలులు అర్పించుచు యెహోవాను నమ్ముకొనుడి" (కీర్తన 4:5).

మానవుడు అర్పించే జంతుబలులకును వాటియందు నమ్మిక కలిగియుండుటకును యిది పూర్తిగా భిన్నముగా యున్నది!

క్రైస్తవులు "ఆత్మ సంబంధమైన

బలులు'' అర్పించవలెనని హెచ్చరించబడి యున్నారు. వాటిని యేసు ద్వారా దేవుడు అం గీకరించును (1 పేతురు 2:5). ఉపకార ధర్మము చేయమరచిపోకుడియని చెప్పబడి నది. అట్టి యాగములు దేవుని కిష్టమైనవి (హెబ్రీ 13:16). మన శరీరములను సజీవ యాగముగా దేవుని కర్పించాలని కూడా చెప్పబడినది (రోమా 12:1-2). అయితే మన యాగములు, బలులు దేవుని కిష్టమైనవో కావో మన కెట్లు తెలియును?

మనం నిజంగా మారుమనస్సు పొందినప్పుడు మన పాపమును బట్టి నిజమైన మారు మనస్సు పొందితే ఆయన వైపు నిజంగా మన స్పందన అది. దాని వెనుక మన పాపములను బట్టి విడిపోయిన బంధమును సమాధానపరచుకొనాలనే కోరిక యున్నది. మన బలులు దేవుని కిష్ట మైనవిగా యుండాలంటే అవి పవిత్ర భావ ములతో ఉత్పన్నమవ్వాలి. ఈ సూత్రాన్ని దావీదు గ్రహించుకొన్నాడు. అతడు దేవుని యెదుట తన పాపాన్ని ఒప్పుకున్నాడు. "నీవు బలిని కోరువాడవు కావు. కోరిన యెడల నేను అర్పించెదను. దహన బలి నీ కిష్టమైనది కాదు, విరిగిన మనస్సే దేవుని కిష్టమైన బలులు. దేవా విరిగి నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు... అప్పుడు నీతి యుక్తమైన బలులును దహన బలులును సర్వాంగ హోమములును నీకు అంగీకృతములగును'' (కీర్తన 51:16-19).

**మనం దేవునికి లోబడినప్పుడు** విధేయతకు బలి ఒక షరతైయున్నది. గాని విధేయతకు బదులుగా బలి ఎన్నడు లేదు. సౌలు రాజు దేవునికి లోబడలేదని చెప్పిన తరువాత ప్రవక్త ఇట్లు చెప్పాడు. "తాను సెలవిచ్చిన ఆజ్ఞను గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు ఒకడు దహన బలులను, బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుట కంటెమాట వినుటయు శ్రేష్టము. తిరుగుబాటు చేయుట సోదె చెప్పుటయును పాపముతో సమానము. మూర్ఖత్వము అగుపరచుట మాయా విగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము (1 సమూయేలు 15:22-23).

**మనకు మనమే దయగలిగినప్పుడు** దయ కొరకు బలి ఒక విన్నపము. బలులు అర్పించి దేవుని దయను కోరుచున్న ఒకడు యితరుల యెడల తానే దయచూపిం చకపోతే అంతకు మించిన వేషధారణ మరొ కటి యుండదు. యేసు పాపులతో భోజనం చేయుచున్నారని పరిసయ్యులు అభ్యం తరము చెప్పినప్పుడు యేసు వారికిట్లు చెప్పెను. "రోగులకే గాని ఆరోగ్యము గల వారికి వైద్యుడక్కరలేదు గదా. అయితే నేను పాపులను పిలువ వచ్చితిని గాని నీతి మంతులను పిలువరాలేదు. గనుక కనికరమునే కోరుచున్నాను. బలిని కోరను అను వాక్యభావమేమిటో మీరు వెళ్లి నేర్చుకొనుడి'' (మత్తయి 9:12-13).

**-గేరల్ ఫోర్‌హెండ్.**

# ప్రత్యేకతలు అవుసరం

## (Distinctions are Essential)

Hollis Miller

తన తల్లి మత చాందస్యురా లైపోయిందని ఒకాయన నాతో చెప్పాడు. అతని అభిప్రాయాన్ని శంకించకముందు క్రొత్త నిబంధనలో కనబడు పరిసయ్యుల నొకసారి గమనించాలి. వారు తమ పారంప ర్యాచారములను తు.చ. తప్పకుండా పాటించ డంలో నిమగ్నులైపోయి యేసు యొక్క బోధల విషయమై అంధులు గాను, మూర్ఖులుగానై పోయిరి. లేఖనాల్లో చెప్పబ డని, అనుమతి నొందని ఆచారాల్లో ఒకడు నిమగ్నుడై పోయి మత చాందస్యుడవుట సాధ్యమే.

అయితే నేటి ఆధునిక ప్రపంచములో అతి స్వల్ప మంది మాత్రమే మద చాందసులవుచున్నారు. సరిగదా వారు దానికి భిన్నముగా తయారగుచున్నారు. ఈ మధ్య నేనొక కార్టూన్ చూశాను. దానిలో ఒకడు రెండవవానిని ఇట్లు ప్రశ్నించాడు! "క్రైస్తవుడు క్రమంగా ఆరాధనకు వెళ్ళుట అవసరమా?" దానికి జవాబుగా మొదటి వాడు "క్రమం తప్పకుండా ఆరాధనకు వెళ్ళని క్రైస్తవునినేన్నడు ఎరుగను" అని రెండోవాడు జవాబిచ్చాడు. ఈ కార్టూను ద్వారా మరికొన్ని ప్రశ్నలు మనం అడుగవచ్చును. క్రైస్తవుడు ఆకలిగొన్న వారికి ఆహారము పెట్టుట అవుసరమా? క్షమించుట అవుసరమా? దయ చూపించాలా? యిట్టి ప్రశ్నలకు నిజానికి అంతముండదు గదా?

దేవుని సంతోషపరచకుండా క్రైస్తవుని ఆత్మయున్నట్లు బైబిలులో మనకు ఎక్కడా కనబడదు. సరిగదా అది ఎల్లవేళలా ఇష్టపూర్వకంగా విధేయత చూపు ఆత్మయై యున్నది; "నిశ్చయముగా నా ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను" (ఫిలిప్పీ 3:8).

ప్రభువును సేవించు విషయంలో, "తప్పకుండా చేయాలా?' "ఖచ్చితముగా వెళ్ళాలా?" అను ప్రశ్నలు వేసేవారు తమ విశ్వాసాన్ని ఒక మారు పరీక్షించుకోవాలి.

**-హోలిస్ మిల్లర్.**

# మీరు సర్వలోకమునకు వెళ్ళుడి

## (Go ye into all the world)

Grady Miller

"కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులుగా చేయుడి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని యేసు తన శిష్యులతో చెప్పెను" (మత్తయి 28:18-20). మొదటి శతాబ్దములో యేసు ప్రభువు యిచ్చిన గొప్ప ఆజ్ఞను ఇక్కడ మనం చూచుచున్నాము. అది నేడు కూడ మన బాధ్యత అయ్యున్నది.

సువార్త ప్రకటనయనునది సంఘమంతటికిని పనియైయున్నది.

మనందరకు వివిధ సామర్ధ్యములున్నవి (మత్తయి 25; 1కొరింధీ 12). గాని దేవుని వాక్యం విత్తడం, యేసు నామము ప్రకటించడం, నశించిన వారికి రక్షకుని చూపించడం, ఆయన నీతిని ప్రకటించడం మొదలగునవి సంఘములో యున్న ప్రతి సభ్యుని బాధ్యతయై యున్నవి.

ఈ లోకమంతా దేవుని పొలము అయ్యున్నది. నిజంగా దేవుడు లోకమునెంతో ప్రేమించారు (యోహాను 3:16). ఆయన ఉపదేశములు సమస్త జాతులకు, జనాంగములకు తీసుకొని వెళ్ళబడాలి. క్రీస్తు యిచ్చిన గొప్ప ఆజ్ఞలో సమస్త జనాంగములున్న యెడల అందులో ప్రతి పొరుగు వాడు ఇమిడి యున్నాడు. సముద్రములు దాటి వెళ్ళాలని అందులోయుంటే మన వీధిని కూడా దాటాలని అందులో యున్నది. భూదిగంతముల వరకు అన్నప్పుడు అందులో అన్ని వర్ణముల వారు యిమిడి యున్నారు (అపొ. కా. 1:8).

కాలాంతము వరకు మనం పనిచేయాలి. లోకమునకు తీర్పు తీర్చుటకు యేసు మరల వచ్చు వరకు మనం సువార్త పని చేయాలి. ప్రభువు కార్యాభివృద్ధియందు మనం నిత్యం ఆసక్తి కలిగి యుండాలి (1 కొరింధీ 15:58). మనం మేలు చేయుట యందు ప్రభువు పనిలో విసుగక యుండాలి (గలతీ 6:9).

"మీరు జీవ వాక్యమును చేత పట్టుకుని, లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు. అందువలన నేనువ్యర్థముగా పరుగెత్తలేదనియు నేను పడిన కష్టము నిష్ప్రయోజనము కాలేదనియు క్రీస్తు దినమున నాకు అతిశయకారణము కలుగును" (ఫిలిప్పీ 2:16).

-గ్రేడీ మిల్లర్.

# అతి బలహీనమైన లింకు
## (The weakest Link)

(Lewis G. Hale)

గొలుసులో యున్న బలహీనమైన లింకు కంటే గొలుసు బలమైనది కాదనే నానుడి ఒకటి యున్నది. దీనిని ఎవరు కాదనలేరు.

మన గుణాన్ని గూర్చి కూడా యిది యదార్థం. ఒక్కోసారి బలమైన వానిగా కనబడువాని స్వభావంలో ఏదో ఒక బలహీనత యుంటాది. మన బలాన్ని పెంచుకోవడానికి చాలా సమయం వెచ్చిస్తాం. కొన్నిసార్లు చాలా తీవ్రమైన బలహీనతను మరచిపోతాం. సంఘాలు కూడ ఈ సమస్యకు దూరంగా లేవు. సంఘములో అనేక సమస్యలుండ వచ్చును. గాని ఏదో ఒక సమస్య అన్నిటికీ మించినదై యుండును.

నాకైతే సువార్త వ్యాప్తిచేయక పోవడం గొప్ప బలహీనతగా కనబడుచున్నది. ఒకానొకప్పుడు జనులందరినీ దేవుని బిడ్డలుగా చేయాలనే ఆసక్తితో పనిచేసి యుంటిమి. ఆరాధన, దాతృత్వము, తీవ్ర ప్రార్థనలు, నిస్సహాయులకు సహాయము నందించుట, ఆత్మీయ జీవితం మొదలగు అనేక అంశములను గూర్చి బోధించుటలో ఉపేక్షించాము. అయితే గతంలో చేసిన పొరబాట్లను గమనించి పై అంశములపై మనం కేంద్రీకరించి ఇప్పుడు సువార్త వ్యాప్తినే మరచినట్లున్నామా?

కొన్ని సంవత్సరముల క్రితం ఒక పెద్దమత శాఖ వారు సువార్త బోధించుట మాని మానవ అత్యవసరములు తీర్చుటకు తమ సహాయం అంతా కేటాయించాలని నిర్ణయించుకున్నారు. గాని 5 సం॥ల క్రితం అట్లు చేసి, గొప్ప పొరబాటు చేశామన్నారు. వారికి అదొక మరణ శాసనమయ్యింది.

సువార్త చాటుట మానివేస్తే సంఘము మృతిజెందునని మన సహోదరులు తెలిసికొనడానికి ఇంకా ఎంత కాలము పట్టాలి? ఎస్సేన్స్ అనుమత శాఖవారు బ్రహ్మచర్యమును పాటించాలని బోధించేవారు. వారి సిద్ధాంతాన్ని అందరు నమ్మి ఆచరిస్తే మానవ జాతి అంటూ ఒకటి భూమిపై యుండకపోవును. సంఘమువలె మనం అట్టి దశకు రాకుందుము గాక! **-లూయిస్ హేల్.**

# నేను ఋణస్థుడను

(I am a Debtor)

Roy Dunavin

"గ్రీసు దేశస్థులకును గ్రీసు దేశస్థులు కాని వారికిని, జ్ఞానులకును మూఢులకును నేను ఋణస్తుడను. కాగా నా వలన నైనంత మట్టుకు... సువార్త ప్రకటించుటకు సిద్ధముగా యున్నాను" (రోమా 1:14-16).

"ఒకనికి ఒకడు ప్రేమించుటలో తప్ప మరేమియు ఎవనికిని అచ్చి యుండవద్దు" అని అతడు చెప్పాడు (రోమా 13:8). అతనిపైయున్న దేవుని నిత్యకృపను పౌలు గుర్తించాడు. దానికి ప్రతిగా యేమి యిచ్చినను ఆ ఋణము తీరదని అతడు గుర్తించాడు. అతడు నిరీక్షణ లేనివాడై నశించిన స్థితిలో యుండెనని గుర్తించాడు. "అయ్యో నేనెంత దౌర్భాగ్యు డను ? ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును?" (రోమా 7:24). "అయినను దేవుడు కరుణా సంపన్నుడై యుండి మనము అపరాధముల చేత చచ్చినవారమై యుండి నప్పుడు సయితము మన యెడల చూపిన తన మహా ప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడ బ్రతికించెను" (ఎఫెసీ 2:4-5).

దీనిని గ్రహించిన ప్రతివాడు అదే విధమైన బాధ్యతను గుర్తించును. పౌలుతో కలిసి ఇట్లనును : "నేను సువార్తను ప్రకటించుచున్నాను. నాకు అతిశయ కారణము లేదు. సువార్తను ప్రకటింపవలసిన భారము నా మీద మోపబడియున్నది. అయ్యో, నేను సువార్త ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ" (1 కొరింధీ 9:16).

రోమా 7వ అధ్యాయములో చెప్ప బడిన దుస్థితి నుండి దేవుడు పౌలును లేవనెత్తి రోమా 8వ అధ్యాయములో యున్న ఉన్నత స్థితిలో యుంచెను. దేవుడతనిని తన కుమా రునిగా దత్తత చేసికొనెను, నీతి మంతునిగా తీర్చెను. ఎన్నడు పాపము చేయనివానిగా పరిగణించెను, తన చిత్తము నతనికి బయలుపరచెను, స్వాస్థ్యమునను గ్రహించెను, పరలోకరాజ్యపౌరునిగా చేసెను, పరిశుద్ధాత్మతో అతనికి ముద్రవేసెను.

దేవుని బిడ్డయైన ప్రతివాడు ఈ యాశీర్వాదములను పొందును. మన పూర్వపు స్థితిని నేటి మన స్థితితో పోల్చి చూస్తే పౌలువలె "నేను ఋణస్థుడను", "నేను సిద్ధముగా యున్నాను" అని మనము కూడా చెప్పగలము.

-రోయ్ డునవిన్.


# మలాకీ గ్రంథము నుండి పాఠములు

Leon Cole

## మలాకీ గ్రంధము :

### గ్రంధకర్త :

మలాకీ గ్రంధము పాత నిబంధనలో ఆఖరి పుస్తకం. అందువలన ప్రత్యేకమైనది. దాని గ్రంథకర్తను గూర్చి మనం ఎరిగినవి స్వల్పమే. ఆ గ్రంథ కర్త అసలుపేరు మనకు తెలియదు. ఏలయనగా మలాకీ అనేది సరియైన పేరు కాదని కొందరు చెబుతారు. అయితే ఆ గ్రంథకర్త శాస్త్రియైన ఎజ్రాయని చాలమంది యూదులు భావించేవారు. అతడు నెహెమ్యా యొక్క పనితో సన్నిహిత సంబంధం కలిగి యుండెనని గ్రాహ్యమగు చున్నది (మలాకీ 1:8; నెహెమ్యా 5:15-18). మలాకీ అనగా యెహోవా యొక్క వర్తమానికుడని అర్థము. అతడా నామాన్ని సార్ధకం చేశాడు. అతడు లేవనెత్తిన అనేక గొప్ప సూత్రములను ఈనాడు కూడా పఠించాలి, పాటించాలి.




## దేవుని తిరస్కరించుట

దేవుడు తన ప్రజలకిచ్చిన గొప్ప ప్రేమను వారు తిరస్కరించారు. వారాయన నామమును నిర్లక్ష్యం చేశారని దేవుడు వారిని నిందించారు (మలాకీ 1:6). ఆయనకు అంగీకార యోగ్యము కాని అర్పణలు అర్పించి దేవుడు వారిని అంగీకరించాలని తలంచారు. అందువలన దేవుడు వారిపై నేరము మోపారు. క్రైస్తవుడను పేరు కలిగి దేవుని దీవెనలననుభవిస్తు, దేవుని కొరకు గాక తమ కొరకే జీవించువారు లేకపోలేదు. దేవుని ప్రేమను బట్టి మనం ఆయనను తిరిగి ప్రేమించాలని వారెరుగుట లేదు. "ఆయన మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించుచున్నాము. (1యోహాను 4:19).

## నమ్మకత్వమా ? తీరికలేకపోవుటా?

తమ యాజకులలో విశ్వాస లోపమును మలాకీ ఖండించాడు. నేడు

ప్రతి క్రైస్తవుడు దేవునికి యాజకుడని జ్ఞాపకం వుంచుకోవాలి (1 పేతురు 2:5). అందువలన ఈ పాఠం మరింత ప్రాముఖ్యం. మలాకీ కాలము నాటి యాజకులు తీరికలేక యుండేవారు గాని వారి పని అంతయు కేవలం సంస్కార సంబంధమైనదే, అలవాటుగా చేసేదే. అదే రీతిగా నేటి మన ఆరాధన అంతయు బాహ్యమేగాని అంతరంగికం కాదనడానికి అవకాశం వున్నది గదా. మన ఆరాధన హృదయపూర్వకమైనదై ధృఢమైన విశ్వాసం నుండి ఉద్భవించాలి. మనం సంఘపనిలో తీరిక లేక యుండి ఆత్మలను సంపాదించుటకు సమయం లేని స్త్రీ వలె యున్నాము.

## విడాకులు

మలాకీ రోజులలో విడాకులు పద్ధతి ఎంత సుళువైపోయినదో చెబుతున్నాడు. అది విచారకరం. గాని, నేటి సంఘములో కూడా విడాకులు ఆనవాయితీ అయిపోయింది. పలుమార్లు విడాకులిచ్చుకొని పలుమార్లు పెండ్లాడడం పరిపాటియైపోయింది. పెండ్లాడిన దానిని విడిచిపెట్టుటను దేవుడు నేటికిని అసహ్యించుకొనుచున్నారు. "భార్యను త్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చుచున్నారు" (మలాకీ 2:16).

నేటి మన కాలములో వలె మలాకీ కాలములో కూడా విలువలు తారుమారు చేయబడ్డాయి. దుర్మార్గులు మంచివారని, మంచివారు దుర్మార్గులని పిలవబడ్డారు (2:17). నేడు ఆత్మీయ సంగతులకు గాక భౌతిక సంగతులకు ప్రాముఖ్యత యిచ్చుచున్నారు. వినోదం విషయమై పిచ్చిగా పోరాడు సమాజం "మొదట ఆయన రాజ్యమును నీతిని వెదుకవలెనని తెలుసుకోవాలి" (మత్తయి 6:33).


మలాకీ కాలములో ప్రజలు చేసిన ఘోరమైన నేరము మలాకీ 3:8లో వ్రాయబడియున్నది. వారు దేవుని యొద్ద దొంగిలిరి! వారేమీ ఇయ్యలేదని కాదు. గాని నిజానికి దేవునికి చెందినది వారు దేవునికీయలేదు. ఒక ప్రత్యేక శాతం ఇయ్యండి అని చెప్పే ధర్మశాస్త్రం క్రింద మనములేము. గాని మనము వర్ధిల్లిన కొలది దేవునికి ఇయ్యాలి (1 కొరింధీ 16:2). మనం వర్ధిల్లిన కొలది ఇచ్చుచున్నామా? దేవుని పని కుంటుబడి కృషించే రీతిలో మనం యిచ్చుచున్నట్లగుపడుచున్నది. మనం దేవుని కృపను, ప్రేమను పొందినవారం. ఆయన కృపను, ప్రేమను ఈ లోకం కొరకు పోగొట్టుకొనవద్దు.

ఈ పురాతన ప్రవక్త నుండి మనం అనేక మంచి పాఠములు నేర్చుకోగలము :

**-లియోన్ కోల్.**

# బాప్తిస్మమును ఎట్లు గ్రహించుకొనుచున్నావు ?

David Marube




మనము బాప్తిస్మము పొందినప్పుడు మూడు సంగతులు జరుగునని రోమా 6వ అధ్యాయములో పౌలు చెప్పుచున్నాడు.

1. మనం క్రీస్తుతో కూడ మరణిస్తాము (3వ వచనం). మనుష్యులు బాప్తిస్మము పొందినపుడు దీనిని వారు సాధారణంగా మరతురు. క్రీస్తుతో కూడ వారు మొదట సిలువ వేయబడకుండా నీటిలో ఆయనతో కూడ సమాధి చేయుబడ్డారు. క్రీస్తుతో కూడా మరణించుట అంటేయేమిటి? మన

స్వార్థం విషయం మృతులవడమే. "విమోచింపబడిన ప్రతి హృదయంలోను ఒక సిలువ, ఒక సింహాసనము వున్నవి. నీ స్వార్థం సింహాసనం ఎక్కితే క్రీస్తు సిలువపై యుంటారు. నీ స్వార్థమే రాజైతే, నీ స్వార్థమే నీ సింహాసనమైతే యేసు సిలువపై యుంటారు. గాని యేసును సింహాసనముపైనను, నీ స్వార్థాన్ని సిలువపైనను ఉండనిమ్ము" అని ఒకయన చెప్పారు.

బాప్తిస్మపు నీటిలో నేను పాతిపెట్ట బడకముందు నా స్వార్థాన్ని నిజంగా సిలువ వేసానా? లేదా? యను ప్రశ్నను అందరు వేసుకోవాలి (కొలస్స 3:5-7). నీ స్వార్థం సింహాసనమెక్కితే అది నిన్ను క్రైస్తవునిగా ప్రవర్తింప నీయదు.

2. మనం క్రీస్తుతో కూడా పాతిపెట్ట బడితిమి (4వ వచనం).

బాప్తిస్మము ఒక సమాధియని, దాని కొరకు విస్తారమైన నీరు అవుసరమని యిది మనకు విపులీకరించుచున్నది. (అపొ. కా. 8:38; యోహాను 3:23).

3. నూతన జీవితము కలిగి నడుచు కొనునట్లు మనము క్రీస్తుతో లేస్తాము (4వ వచనం) : బాప్తిస్మము తరువాత మనం నూతన సృష్టియగుదుము (2 కొరింధీ 5:17). మన పాత జీవితాన్ని విసర్జించితిమి (ఎఫెసీ 4:22). మనం క్రైస్తవులము కాక ముందు కంటె ఇప్పుడు ఖచ్చితంగా క్రొత్తగా కనబడ్తాము.

నీవు బాప్తిస్మమును ఎట్లు గ్రహించుకొనుచున్నావు? నీవింకా బాప్తిస్మము పొందకపోతే నీవా నిర్ణయాన్ని ఇప్పుడే ఎందుకు తీసుకోకూడదు? అట్లు చేస్తే నీవు ఆయన శరీరంలో సభ్యుడవగుదువు, అది ఆయన సంఘము, అక్కడ శిక్షా విధియేదీలేదు (రోమా 8:1). ఆయనలోనే అన్ని ఆత్మీయాశీర్వా దములు ఉన్నాయి. మనకు విమోచనము అనగా పాపములకు క్షమాపణ లభిస్తాది (ఎఫెసీ 1:3-7). నీవు బాప్తిస్మము పొందియుంటే నీవు ఆయనతో కూడా పాతిపెట్టబడక ముందు సిలువ వేయబడితివా? నీవు నూతన జీవితం కలిగి జీవించు చున్నావా? అట్లయితే గొప్ప సంగతే !

**-డేవిడ్ మరుబె**

# "ఏ అధికారము వలన నీవు ఈ కార్యములు చేయుచున్నావు?"
## (By what authority Doest thou these Things?)

LEROY BRONWLOW

**మత్తయి 21:23**

**ఉపోద్ఘాతము** : యేసు ప్రభువు దేవాలయములో బోధించుచుండగా ప్రధాన యాజకులు, పెద్దలు ఆయనను ఈ ప్రశ్న అడిగిరి.

ఆయన దేవాలయ పనులలో మార్పులు తెచ్చుచున్నారు (మార్కు 21:12-13). మరియు బోధలో కూడా మార్పులు తెచ్చుచున్నారు (మత్తయి 5:38-45). ఒక యూదుని వలె ఆయనకు రాజకీయముగా గాని, మతపరంగా గాని యేమీ అధికారం లేదు. అందువలన వారి అనుమతి లేకుండా ఆ పనులు ఎందుకు ఆయన చేయుచున్నారో తెలిసినకొన గోరారు.

యేసు చేసింది, చెప్పింది మానవాతీతమైన స్థావరం నుండి వచ్చినది. అది దైవాధికారముబడసినది (మత్త 17:5, 28:18, హెబ్రి 1:12).

**అధికారము యొక్క ఆవశ్యకతను ఆ ప్రశ్న వక్కాణించుచున్నది**

అధికారమును మనం గుర్తించకపోతే మానవ జీవితంలో ఎక్కడా సమైఖ్యత వుండదు. సజావుగా సాగదు. ఆర్థిక స్థాయిని గుర్తించకపోతే వ్యాపారము, వర్తకము బంద్ అయిపోతాయి. ప్రతివాడు తనకిష్టమొచ్చినట్లుగా డబ్బుకు విలువ కడితే ఎట్లుంటాది? అలాగే తూనికలు, కొలమానముల విషయంలో మనకొక స్థాయి లేకపోతే గొప్ప గందరగోళం ఈ లోకంలో యుంటాది. ఒక అడుగుకు ఎన్ని అంగుళాలు? ఎన్ని అడుగులైతే ఒక గజము? ఒక పౌండులో ఎన్ని ఔన్సులు? ఒక టన్నులో ఎన్ని కేజీలు? అలాగే ప్రతివాడు తన వాచీలోని టైమే కరెక్టనుకొంటే ఇంకెంత గందరగోళం?

**సాంప్రదాయక పద్ధతులను అధికారముగా అంగీకరించెదమా?**

"అవును" అని రోమన్ కేథలిక్కులంటారు. పాత క్రొత్త నిబంధనలలోని దేవుని వాక్యముతో సమానముగా నోటి ద్వారా చెప్పబడిన సాంప్రదాయ సంగతులను అంగీకరించాలని వారంటారు. (Council of Trent)

రికార్డు చేయబడని సంగతులనేకములను క్రీస్తు బోధించారని వారు చెబుతారు. యోహాను 21:25ను బట్టి వారట్లు చెబుతారు. అయితే అది ఆయన చేసిన బోధనలనుగాక, చేసిన క్రియలను గూర్చి చెబుతుంది. రోమన్ కేథలిక్కులు చేయు అదనపు బోధ అంతా మానవ పారంపర్యాయముల వలన కలిగింది. ఆ పారంపర్యములు దైవికమయితే అవి బైబిలులో ఎందుకు చేర్చబడలేదు? బైబిలు పరిపూర్ణ మార్గదర్శి కాకపోతే దేవుడు దానిని ఎందుకిచ్చారు? మనలను పరిపూర్ణంగా ఏదైనా నడిపించకపోతే, దాన్ని ఆయన ఎందుకు యిచ్చినట్లు?

ఈ ఆరోపణలకు అనుగుణంగా కొందరు మత్తయి 28:20ని వాడుకొంటారు. క్రీస్తు మనతో యుంటారని అక్కడ ఆయన వాగ్దానం చేశారు. గాని మనం ఆయన మాటకు కలపాలని కాదు.

మనం చరిత్రలో వెనుకకు వెళ్ళు కొలదీ మానవ పారంపర్యాయములు పవిత్రంగా యుండాలి. అయితే కేథలిక్కుల పారంపర్యముల విషయంలో యిది సత్యం కాదు. ఉదాహరణకు సంవత్సరాల తరబడి మరియ ఆశ్చర్యంగా గర్భంలో పడడం, శరీరముతో పైకెత్తబడడం అనునవి కేథలిక్కులకు తెలియదు. అయితే యివి క్రొత్తగా ప్రవేశపెట్టబడిన సూత్రాలు. అట్టివి నమ్మదగిన పారంపర్యములు కావు. వాటికి దైవికబలం యేమీ లేదు.

### మన పితరుల మతాన్ని అధికారంగా అంగీకరించుదమా?

1. అనేకులు అట్టి దానిని అంగీకరించారు. తమ పూర్వీకులు కొన్ని శతాబ్దములు క్రితము పామరులైనను వారి మతాన్నే వెంబడించే వారున్నారు.

2. దీని వలన ఒక సమస్య ఉద్భవించును. ప్రతి వ్యక్తి తనతరములను వెనుకకు వెళ్ళిన అతడు 128 తరములను కలిగిన వాడగును. అయితే ఈ తరాలన్నిటిలో ఏకత్వము లేదు. మన పూర్వీకులను వెంబడిస్తే, ఈ 128 మందిలో ఎవరిని వెంబడించాలి?

3. పౌలు తన పితరులను కొంత మట్టుకు వెంబడించాడు (గలతీ 1:14). గాని దానిలో మార్పు అవుసరమని గుర్తించాడు (ఫిలి 3:4-8; అపో.కా. 9-1-18).

### కొందరు తమ భావాలను అధికారపూర్వకంగా అంగీకరిస్తారు.

1. మనిషికీ, మనిషికీ వ్యక్తిగత భావాలు వేరుగా ఉంటాయి. ఒకే సంగతిని ఇద్దరు అనుభవించినా, వారి భావాలు వేర్వేరుగా ఉంటాయి. ఉదా: ఇద్దరు

మనుష్యులు మద్యం మస్తుగా సేవించా రనుకొందాం. అందులో ఒకడు దుఃఖ వదనుడగును, రెండోవాడు సంతోషంగా యుండును.

2. మనం నమ్మేది సత్యమైనా అసత్యమైనా మన భావాలు దానిపైనే ఆధారపడియుంటాయి. యాకోబు తన కుమారుడైన యోసేపు మృతి చెందాడని నిజంగా నమ్మాడు (ఆది. కా. 37:26-36). యదార్థంగా దుఃఖించాడు.

**నీ మనస్సాక్షే మార్గదర్శిగా యుండనిమ్ము అనునది మరికొందరి వాదన :**

1. అయితే ఒక వ్యక్తి యొక్క మనస్సాక్షే అధికారస్థావరంగా యుండనిస్తే లోకంలో ఎంతమంది జనులున్నారో అన్ని అధికారస్థావరములుంటాయి. యిది ఫిలిప్పీ 3:16ను ఉల్లంఘించును.

2. నిజమే అనాగరికులు చాలామట్టుకు మనస్సాక్షిగలవారేగాని, వారు మనస్ఫూర్తిగా తప్పు, వారు భక్తిపరులే, గాని తప్పులో యున్న భక్తిపరులు.

3. పౌలు మనస్సాక్షిబట్టియే దూషకుడు, హింసకుడును (1తిమో 1:13; అపొ. కా. 26:9, 23:1), అయితే అతని మనస్సాక్షి తప్పును రైటుగాను, రైటును తప్పుగాను చిత్రీకరించలేదు.

మెజారిటీ ఎట్లుంటే అదే రైటనేవారుంటారు :

1. ఎక్కడ మెజారిటీ? ఆసియాలో బౌద్ధులు, ఆఫ్రికాలో ముస్లిములు, ఇండియాలో హిందువులు, ఇటలీలో కేథలిక్కులు.

2. ఒక గుంపును వెంబడించడాన్ని దేవుడు ఖండించారు (నిర్గ 23:2).

3. నోవహుకాలమందు మెజారిటీయే నశించారు (ఆది 6:5-13). తీర్పునాడు యిది కూడా వాస్తవం.

**బైబిలు ఒక్కటియే మనం ఆధార పడతగిన అధికారం**

1. అది మనలను ప్రతి సత్కార్యమునకు సంపూర్ణునిగా చేయును (2తిమోతి 3:16-17).

2. అది మన వెలుగు స్థావరం (కీర్త 119-105).

3. తీర్పునాడు దేవుని వాక్యం మనలను కొలుస్తాది (యోహాను 12:48, ప్రక 20:12).

4. మోషే ధర్మశాస్త్రముగాక, క్రీస్తు యొక్క నిబంధనయే మన అధికార స్థావరం (హెబ్రి 8:6-10; కొల 2:14). "ఈ దినముల అంతమందు దేవుడు కుమారుని ద్వారా మాటలాడెను.

**-లీరోయ్ బ్రౌన్లో.**

# మన సంకెళ్ళను సమాధిలో పాతిపెట్టుట

## (Burying our chains in a Grave)

Bobby Dockery

రోమా 6:3-7

**ఉపోద్ఘాతము :**

1938లో వెస్ట్ ఇండీస్‌లోని జమైకా ద్వీపమందున్న బానిసలకు స్వాతంత్ర్యము ఇయ్యబడెను. వారి స్వాతంత్ర్యదినమునకు ముందు రోజు సాయంత్రం వారు దేవదారు చెక్కతో చేయబడిన పెద్ద సమాధిపెట్టెను సిద్ధపరిచిరి. దాని కొరకు పెద్ద గొయ్యి త్రవ్విరి. స్వతంత్రము పొందిన బానిసలు ఆ పెట్టెలో వారి బానిసత్వపు జీవిత అవశేషములను, అనగా గొలుసులు, సంకెళ్ళు, బేడీలు, ఇనుప మెడగొలుసులు, కొరడాలు, ముద్రవేసే పరికరాలు, బానిసలుగా యున్నపుడు వారు వేసుకొనిన దుస్తులు వగయిరా ఆ పెట్టెలో పడవేసిరి. అప్పుడది మూతవేయబడెను. అర్ధరాత్రి రాగానే ఆ సమాధి పెట్టెను వారు గోతిలోనికి దింపి ఆ గోతిని మూసివేసిరి. అప్పుడు వారు దేవునికి స్తుతిగానము పాడిరి.

ఒక విధంగా చూస్తే బాప్తిస్మము పొందినప్పుడు మనకు సంభవించేది అదే.

ఎ. మనం క్రీస్తుతో కూడా సమాధి చేయబడ్డాము. మన గత పాపపు జీవితం పాతిపెట్టబడ్డాది. పాపము నుండి విముక్తులమవుతాము. నూతన జీవితం జీవించుటకు లేపబడ్డాము.

బి. పాపపు సంకెళ్ళు బాప్తిస్మములో పాతిపెట్టబడ్డాయి.

సి. రోమా 6వఅధ్యాయములో పౌలు ఉపదేశించే ముఖ్యాంశము. "పాపము నుండి విడుదల", పాపము నుండి విడుదల పొందడమంటే అర్థం యేమిటి?

**1. పాపపు అపరాధము నుండి విడుదల.**

ఎ. పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23)
అందరు పాపము చేసినవారే (రోమా 3:23).

బి. బాప్తిస్మములో క్రీస్తు ఎవరి కొరకు చనిపోయెనో ఆ ప్రజల మవుదుము. మన పాప అపరాధమూల్యమును ఆయన చెల్లించుటను మనం అంగీకరిస్తాము.

సి. గత పాపముల అపరాధము నుండి మనం విడిపింపబడ్డాము. మనం నూతనంగా చేయబడ్డాము. క్రొత్త జీవితం జీవింప మొదలుపెడ్తాము (అ.పొ.కా. 22:16).

2. **పాపపు శక్తి నుండి విడుదల.**

ఎ. "ఇక మీదట మనము పాపమునకు దాసులము కాము'' (రోమా 6:6).

బి. పావములో జీవించువారు సాతాను యొక్క బంధకములలో యున్నారు.

1. మృతతుల్యమైన శరీరంలో పాపము జీవిస్తాది (రోమా 6:12). వారిపై దానికి శక్తి యుంటాది. (6:14)

2. మనం పావములో జీవించునపుడు పాపమునకు నిజంగా దాసులం (రోమా 6:16).

సి. బాప్తిస్మములో సాతాను యొక్క శక్తి వీడిపోవును. బాప్తిస్మపు సమాధిలో దాని సామ్రాజ్యము అంతమవును (6:7).

3) **పాపపు అభ్యాసము నుండి విడుదల**

ఎ. పాపమునకు మృతి చెందిన వారు ఇక దానిలో కొనసాగరు (రోమా 6:12).


1. నీతికి దాసులగుటకు విడుదల నొందితిమి (6:17).

2. **పరిశుద్ధాత్మ వరమును పొందితిమి** (అపొ. కా. 2:38)

బి. బాప్తిస్మము పొందినవాడు ఎన్నడు పాపము చేయరని పౌలు చెప్పుట లేదు.

1. సరికదా మనం ఇక మీదట పావముకు దాసులు కామని చెబుతున్నాడు. పాపము చేయడానికి వుండే ఆసక్తి ప్రోత్సాహము విచ్ఛిన్నం చేయబడింది.

2. కృప నీతికే గాని పాపముకు ప్రోత్సాహమీయదు.



**ముగింపు :**

నీవు పాపభారము నుండి విడుదల పొందెదవా?

క్రీస్తు రక్తములో శక్తి యున్నది.


దుర్నీతిపై విజయం సాధించెదవా?

క్రీస్తు రక్తములో శక్తి యున్నది.

**-బాబీ డోక్రే**

# పరిశుద్ధాత్ముని వ్యక్తిత్వము

Roger Dickson




పరిశుద్ధాత్ముని గూర్చి తెలిసికొన గోరినపుడు పరిశుద్ధాత్ముని వ్యక్తిత్వాన్ని గూర్చి బైబిలు యేమి చెప్పుచున్నదో పూర్తిగా తెలిసికొనుట అత్యవసరం. 'వ్యక్తిత్వం' అంటే ఆయన లక్షణాలు, ఆయన తత్వం అని నా భావం. నిత్యదేవునిలో (Eternal Elohim) పరిశుద్ధాత్ముడు ఒక వ్యక్తియై యున్నారు. హెబ్రీభాషలో 'దేవుడు' అనుపదము బహుళత్వాన్ని సూచించును. అది ఆది కాండము 1:1లో వినియోగించ బడెను. ఈ దేవుడు భూమ్యాకాశములను సృజించెను. మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదమని దేవుడు అన్నపుడు, నేలమంటితో నరుని సృజించిన నిత్య 'మనం'లో పరిశుద్ధాత్ముడు కూడ ఒక వ్యక్తియై భాగమై యున్నారు.

దేవత్వము (Godhead) అనుపదము బైబిలులో మూడుసార్లు వినియోగించబడింది.

అపొ.కా 17:29లో వినియోగించబడిన దేవత్వము అను పదము దేవుని తత్వము, దేవుడు లైక దైవాన్ని వర్ణించుటకు గాను వినియోగింపబడింది. 'Theiotes' అను పదమును అనువదించుటలో 'దేవత్వము' అనుపదము రోమా 1:20 లోను, కొలస్స 2:9 లోను వాబడినది. ఈ మాట దేవుని యొక్క తత్వాన్ని, లక్షణాలను, గుణగణాలను వర్ణించుటకుపయోగపడినది. బహుళత్వమే దేవుని యొక్క తత్వము. దీనిని బట్టి విద్యావేత్తలు, పండితులు శతాబ్ధములు తరబడి గజిబిజి అయ్యారు. దాన్ని మనం కూడ పూర్తిగా గ్రహించు కొన్నామనడానికి వీలు లేదు. దేవుని తత్వాన్ని పూర్తిగా గ్రహించు కోవాలంటే ఒకడు దేవుడైతేనే గ్రహించుకో గలడు!

దేవత్వములో ముగ్గురు వ్యక్తులను బైబిలు మనకు బయలుపరుచుచున్నది. దేవునిలో మూడు వ్యక్తిత్వములు మనకు కనబడుచున్నవి. అంటే ఒకేవ్యక్తిలో యున్న మూడు తత్వములని మన ఉద్దేశం కాదు. దేవత్వము తత్వంలో, గుణంలో ఒక్కటే అయ్యున్నది. గాని దేవత్వము ముప్విధములైన మూర్తులవలె పని చేయును. "ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండునుగాక" యని అపొ, పౌలు వ్రాసాడు (2 కొరింథీ 13:14). దేవత్వములోని ఈ వ్యక్తిత్వాలు యేసు ప్రభువు బాప్తిసము దగ్గర మరి విశేషంగా కనబడును (మత్త 3:16-17). కుమారుడైన యేసు భూమి మీద బాప్తిస్మము పొందెను. పరిశుద్ధాత్ముడు పావురము వలె ఆయన మీాగ దిగెను. గాని తండ్రియైతే ఆకాశము నుండి మాట్లాడెను. దేవుడొక్కడేయని లేఖనములు బోధించుచున్నను, ఆ ఒక్కడే దేవుడు మూడు స్థానములలో యుండగలిగెను (ద్వితీ 4:35, 6:4-5; యెష 43:10, 11, 46 : 8-11). స్తెఫను పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై కుమారుడైన దేవుడు తండ్రియైన దేవుని కుడిపార్శ్యమున నిలిచి యుండుట చూచెను. (అపొ.కా 7:55-56). దేవత్వములో యున్న ఈ ప్రత్యేకతలను సూచించు అనేక లేఖన భాగములు కలవు. (మత్త 12:28-32; యోహాను 11:41, 15:26, 20:17: 1 తిమో 2:5 లను చూడుము). నిత్య దేవునిలో పరిశుద్ధాత్ముడు ప్రత్యేక మూర్తియై యున్నారు. ఆయన ప్రత్యేకతను దిగువ రీతులలో మనం గుర్తించగలము.

## లింగ గుర్తింపు
## (Indentity by Gender)

పరిశుద్ధాత్ముడు వ్యక్తిత్వము లేని శక్తి (అది యిది) కాదు. దేవత్వమునకు స్త్రీ లింగమని పుంలింగమనేది లేకపోయినను, తండ్రి కుమారులను వర్ణించుటకుపయో

గించిన పుంలింగమే పరిశుద్ధాత్మునికిని వాడబడెను. ఆయన సమస్తమును మీకు బోధించును, ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును. "అయితే ఆయన అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును" అని యేసు చెప్పెను (యోహాను 14:26; 15:26: 16:13). ఆత్మను గూర్చి చెబుతు పౌలు ఆయన ''హృదయములను పరిశోధించువాడని" "పరిశుద్ధుల కొరకు విజ్ఞాపన చేయు చున్నాడని" పలికెను (రోమా 8:27). అంతియొకయులో "పరిశుద్ధాత్మనేను బర్నబాను, సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని" వారితో చెప్పెను (అపొ.కా. 13:2).

అందువలన వ్యక్తిత్వములేని శక్తియని మనం పరిశుద్ధాత్మను గూర్చితలంచరాదు. ఆయన ఆకాశములో సంచరించు మర్మయుక్తయైన ఒకశక్తి యని గాని, వ్యక్తిత్వము లేని ఆత్మయనిగాని మనం తలంచరాదు.

## నిత్యలక్షణములను బట్టి గుర్తింపు (Identity by Eternal Attributes)

అపొ.కా 5:3లో అననీయ సప్పీరా అనుదంపతులు పరిశుద్ధాత్మునితో అబద్ధ మాడిరి. అయితే తరువాత వచనంలో దేవుని తోనే అబద్ధ మాడిరని చెప్పబడినది. పరిశుద్ధాత్ముడు దేవుడై యున్నారు (ఆది.కా 1:26). ఈ భౌతిక ప్రపంచము సృష్టింపబడక ముందు నుండే యున్న నిత్యదేవత్వమై యున్నారు (యోబు 16:13; హెబ్రీ 9:14). తండ్రి కుమారులకంటే ఆయన తక్కువై యున్న దేవుడు కారు. తండ్రియైన దేవునికి కుమారుడైన దేవునికి ఏయే లక్షణాలు మనం ఆపాదిస్తామో, అవన్నీ పరిశుద్ధాత్మ దేవునికి వర్తించును (మీకా 3:8; రోమా 8:26, 27: 1 కొరి 2: 10-13 చూడుము).

ఆత్మ అన్ని విషయములను శోధించును గనుక ఆయన సర్వజ్ఞానియై యున్నారు. (1 కొరింథీ 2:10). ఆయన సన్నిధి నుండి ఎక్కడికీ పోలేము గనుక ఆయన సర్వవ్యాపి, సర్వాంతర్యామియై యున్నారు (కీర్తన 139:7-10).

తండ్రి కుమారుల సహవాసముతో యున్నట్లు ఆత్మను గూర్చి చెప్పబడినది (మత్తయి 3:17; 28:19-20; 2 కొరింథీ 13:14). ఈ రీతిగా ఆత్మ తండ్రియైన దేవునితోను, కుమారుడైన దేవునితోను ఏకమై వారికున్న నిత్య లక్షణములనే కలిగి యున్నాడు.

## దైవిక వ్యక్తిత్వ గుర్తింపు (Indentity by divine Personality)

నిత్యదైవిక వ్యక్తి గనుక పరిశుద్ధాత్ముడు దుఃఖపరచబడును. "దేవుని పరిశుద్ధాత్మను

దుఃఖపరచకుడి" (ఎఫెసీ 4:30). ఇశ్రాయేలీయులు'' తిరుగుబాటు చేసి ఆయన పరిశుద్ధాత్మను దుఃఖింపజేయగా ఆయన వారికి విరోధి ఆయెను" (యెషయా 63:10). ఆయనతో అబద్ధమాడ వచ్చును (అపొ. 5.3), ఆయనను ఎదిరింపవచ్చును (అపొ.కా. 7:51, 1 థెస్స 5:19), ఆత్మను తిరస్కరించ వచ్చును (హెబ్రీ 9:29) పరిశుద్ధాత్మను దూషించ వచ్చును. వ్యతిరేకముగా పాపము చేయవచ్చును. ''సమస్త పాపములను మనుష్యులు చేయుదుషణలన్నియు వారికి క్షమింపబడవచ్చును గాని పరిశుద్ధాత్మ విషయము దూషణచేయు వాడెప్పుడును క్షమాపణ పొందక నిత్యము పాపము చేయువాడై యుండును".(మార్కు 3:28-29).

మనుష్యుని పాపమును ఎరిగిన వ్యక్తికి ఈ సంగతులన్నియు చేయబడును. పరిశుద్ధాత్ముడు వ్యక్తిత్వము లేనివాడైతే ఆయనకు వ్యతిరేకముగా మనుష్యులు చేయు సంగతులకు స్పందన యండకపోవును. పరిశుద్ధాత్ముడు భావపూరితమైన వ్యక్తి (A being with Emotions). అందువలన మానవుని పాపమును బట్టి దుఃఖించును.

## మానవునితో సంబంధము బట్టి గుర్తింపు

(Indentity by relationship to man)

ఆదిమ శిష్యులు ఆత్మవలన ఆదరణ పొంది నడుచుకొనిరి (అపొ.కా. 9:31). అది ఆత్మయొక్క తత్వాన్ని మనకు వర్ణించు చున్నది. ఆత్మయొక్క తత్వము మానవునికి సన్నిహితముగా యున్నది. మానవునిలో నివసించు ఆత్మయని లేఖనములలో అందుకే చెప్పబడినది.

క్రైస్తవులు ప్రార్థన చేయునప్పుడు ఆయన మనకు సహాయం చేయును. "అటువలె ఆత్మయు మన బలహీనతలను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదుగాని ఉచ్చరింపశక్యము కాని మూలుగులతో ఆ ఆత్మ తానే మనపక్షముగా విజ్ఞాపనము చేయు చున్నాడు" (రోమా 8:26). అపొస్తలులు దైవావేశము కలిగినవారై యుండుటలో పరిశుద్ధాత్ముడు వారితోయుండెను. (యోహాను 14:26; 16:13). ఆత్మ యొక్క వ్యక్తిగత తత్వము ఇందులో మనకు గోచరమగుచున్నది. మనము పరిశుద్ధాత్ముని కాలములో యున్నాము. ఈ యుగాంతము వరకు ఆయన సంఘములో పనిచేయుచు యుండును.

## వివేక లక్షణములను బట్టి గుర్తింపు

(Indentity by Intellectual Characteristics)

పరిశుద్ధాత్ముడు దేవుని సంగతుల

నెరుగును. "దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికి తెలియవు" (1 కొరింథీ 2:11). ఆయనకొకమనస్సున్నది. "హృదయములను పరిశోధించువాడు ఆత్మ యొక్క మనస్సు ఏదో ఎరుగును; ఏలయనగా దేవుని చిత్త ప్రకారము ఆయన పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు" (రోమా 8:27). ఆయనకు నిర్ణయించే స్వేచ్ఛ యున్నది. సంఘములో యున్నవారి మధ్య అద్భుతవరము లను ఆయన పంచి యిచ్చారు (1 కొరింథీ 12:11). ఆయనకు పరిశోధించే శక్తి (1కొరింథీ 2:11) ప్రేమించే శక్తి (రోమా 15:30) మరియు సాక్షమిచ్చే శక్తి యున్నది (యోహాను 15 : 26). ఈ లక్షణములన్నీ ఆత్మయొక్క వివేక లక్షణములను మనకు తెలియజేయుచున్నవి.

## ఆయ పని వలన గుర్తింపు
## (Indentity by Work)

పరిశుద్ధాత్మునికొక ప్రత్యేక పని యున్నది. ఆయన పని యొక్క ప్రత్యేకతను బట్టి దేవత్వములో ఆయన ప్రత్యేక మూర్తి యని తెలియబడుచున్నది. సృష్టింప బడిన లోకంలో క్రమాన్ని అమలుపర్చడం ఆత్మయొక్క ప్రత్యేక పనియై యున్నది (ఆది.కా. 1:2). మనుష్యులను ఆత్మావేశ పూర్ణులుగ జేసి వాక్యమును బోధించుటకును, లిఖింపజేయుటకును పరిశుద్ధాత్ముని యొక్క ప్రత్యేక పనియై యుండెను (1 కొరింథీ 2:10-13; 2తిమో 3:16-17; 2 పేతురు 1:20-21).

యేసు ప్రభువు యొక్క పరిచర్యలో పరిశుద్ధాత్ముడు ఆయన ద్వారా కూడపని చేసెను (మత్త 4:1; 12:18, లూకా 4:14,18,21; యోహాను 3:34). అపొస్తలులను సర్వసత్యము లోనికి నడిపించుట ఆత్మ యొక్క ప్రత్యేకపనియై యుండెను (యోహాను 14:21:16:13).

అద్భుత వరముల ద్వారా ఆదిమ సంఘములో పరిశుద్ధాత్ముడు మొదటి శతాబ్ధములో పనిచేసెను (అపొ.కా 8:18, 1 కొరింథీ 12 :14; హెబ్రీ 2:4). అట్టి పనివలన దైవత్వములో పరిశుద్ధాత్ముని యొక్క ప్రత్యేకత విశదమగుచున్నది. పరిశుద్ధాత్ముని పని యంతటిలోను యేసును మహిమ పర్చుటయే ముఖ్య ఉద్దేశ్యమై యుండెను. ఆయనను గూర్చి చెబుతు యేసే, " ఆయన నావాటిలోనివి తీసి కొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమ పరచును" అని చెప్పెను (యోహాను 16:14)

-రోజర్ డిక్సన్

# నీవు ఎంచుకొనవలసి వస్తే
## (If you should Have a Choice)

George Akpabli

### పరిచయం

1 మనందరం మరణించవలసినదే. మరణాన్ని ఆపగలవాడెవడును లేడు (ప్రసంగి 8:8, 1 కొరింధీ 5:22).

2. భౌతిక మరణం సమస్తానికి సమాప్తి పలుకుతాది (హెబ్రీ 9:27).

3. పై లేఖన భాగం ఆత్మీయ మరణాన్ని గూర్చి చెబుతున్నది. దానిపై మనకు కొంత మట్టుకు కంట్రోల్ వున్నది.

### చర్చ

A. **ఆత్మీయ మరణం అనగా యేమిటి?** (ఎఫెసీ 2:15)

1. శారీరక ఆశలతో కూడిన జీవన విధానం (రోమా 8:6, 13)

2. తండ్రియొక్క ప్రేమనుండి వేరుపడి పోవుట (లూకా 15:32).

3. పాప భోగములతో నిండిన జీవితం (1 తిమో 5:6)

B. **ఆత్మీయ మరణానికి కొన్ని కారణాలు:** నీకొక ఛాన్సు ఉంటే దిగువ కారణాల్లో దేన్ని ఎంచుకుంటావు?

1. **ఆకలి వలన మరణం**

a. కొందరు సత్యాగ్రహం చేసి తమ్మును తాము చంపుకుంటారు.

b. కొందరు కరువు కాటకముల వలన తినడానికి తిండిలేక ఆకలితో చస్తారు.

c. కొందరు క్రైస్తవులు ఆత్మీయాకలితో మరణిస్తారు.

d. దేవుని వాక్యవే క్రైస్తవుని ఆత్మీయాహారము (1 పేతురు 2:2, యోబు 23:12, యోషయా 55:2)

e. దేవుని వాక్యమును బట్టి పోషింపబడకపోవుట వలన ఆత్మీయ కరువు సంభవించును; బలహీనుడై మరణించును.

f. ఈ రీతిగా నీవు మరణించ గోర్తావా?

2. **కేన్సర్ వలన మరణం**

a. పాపము కేన్సర్‌వలె వ్యాపించును (యాకోబు 1:12-15; 5:20, 1 కోరింధీ 5:6-8).

b. పాపము నిన్నంతా ఆవరించుకొననిచ్చి తద్వారా కలుగు ఆత్మీయ కేన్సర్‌తో మరణించ నిశ్చయించుకొందువా? ఆ రీతిగా కేన్సరు రోగిగా నుండగోరుదువా? (2 పేతురు 2:20-22)

3. **గుండె ఆగిపోవుటవలన మరణం**

a. యిది ఆత్మీయ విషయాలను గూర్చిన అవగాహన, ఆసక్తిలేమి వలన

సంభవించును (రోమా 2:4-5, మత్తయ 13:14-15, అపో.కా. 28:27).

b. ఆత్మీయ హృద్రోగమునకు దారతీయు కొన్ని కారణాలు (రోమా 1:28-32)

4. **ఏక్సిడెంటువలన మరణం**

a. ఊహించని అడ్డు బండలు (రోమా 14:13)

b. ప్రేమలేమి (1 యోహాను 2:10)

c. అపార్థము చేసికొనబడిన స్వేచ్ఛ (1 కొరింథీ 8:9).

d. నీవీరీతిగ మరణించ నవుసరం లేదు (ఫిలిప్పీ 1:27; 4:1; 1 కొరింథీ 16:13; 15:18)

5. **ఆత్మహత్యవలన మరణం**

a. క్రీస్తును బుద్ధిపూర్వకముగా విసర్జించి, ఆత్మీయ జీవితాన్ని నాశనం చేసుకొనుట వలన సంభవించును (ప్రసంగి 7:17; రోమా 1:27; హెబ్రీ 10:27)

b. విశ్వాసభ్రష్టుడైనవాడు ఆత్మీయంగా తన్ను తాను హత్యగావించుకొనినవాడే.

ముగింపు


1. ఆత్మీయలోకంలో నీ మరణంపై నీకు అధికారమున్నది. పైన చెప్పబడిన రీతిగా నీవు మరణించనక్కరలేదు.

2. ఆత్మీయ మరణం యొక్క ఫలితం, 2థెస్స 1:7-9; ప్రకటన 2:11; 20:14-15).

**- జార్జ్ అక్కాబ్లి**

---

## Highway of Life



I touch your hand now and then
As we travel the road of life
Together in sad times and good
Through many troubles and strife.

I have not been easy to live with
Sick, moody, and sad,
Forgive me for words I have said,
Remember the sunny days, not the bad.


God in His wisdom knows
In my heart there is a love
That will weather the storms of life
Until we reach that home above.

Coleman Cabaniss

# ANSWERS TO PUZZLES

## *WHO AM I?*

(From page 52)



Saul of Tarsus

## *VERSE SEARCH -3* (from Page 56)

1. Because of the signs (miracles) He did
2. Kingdom.
3. Water, spirit.
4. Spiritual,
5. Heaven.
6. God; the world; His only begotten Son; Should not perish; everlasting life.
7. That he must be lifted up, as Moses lifted up the serpent in the wilderness.
8. He who does not believe in the Son of God.
9. There was much water there.
10. Immersion of the person in water.
11. No.
12. Increase; I must decrease.
13. Heaven.
14. Seen; heard
15. By receiving the testimony of Christ.
16. He; has sent; words; God.
17. All things
18. The Son; everlasting life; life.

**FOR FURTHER INFORMATION, PLEASE CONTACT**

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

**TELUGU** : Sunday, Monday, Wednesday & Thursday,
**2.00 p.m. - 2.15 p.m.**

**T.V.** : Every Saturday 6.30 a.m. on Teja Channel.
Every Tuesday 6.30 a.m. MAA TV
Speaker : **Jashua Gootam.**
P.O. Box - 80, Kakinada - 533 001.

**HINDI** : Sunday 6.45 p.m. - 7.00 p.m. and Thursday,
6.45 p.m. - 7.00 p.m.
Speaker, **Sunny David,**
P.O. Box 3815, New Delhi - 110 049.

**TAMIL** : Monday, Tuesday, Wednesday, Thursday,
Friday, 5.30 p.m. - 5.45 p.m.
Speaker, **P.R. Swamy,**
P.O. Box 8405, Bangalore - 560 084.

**MALAYALAM** : Friday, 3.45 p.m. - 4.00 p.m.
Speaker, **P.K. Varghese,**
P.O. Box 5540, Thrivendrum - 695043 (Kerala)

**PAITE** : Sunday 8.00 p.m. Speaker, **Kamlian Pao,**
P.O. Box 56, Churchandpur,
Manipur - 795 128.

Please write to these addresses for Bible correspondence courses, magazines and other Christian literature in your language.

---

*All of these programmes are sponsored by*

**CHURCHES OF CHRIST.**